# బ్రహ్మబాబా సమానంగా నష్టోమోహ స్మృతిస్వరూపంగా అయ్యేటందుకు మనస్సు యొక్క దినచర్యను తయారు చేసుకుని కర్మ చేస్తూ కర్మయోగి, అశరీరి అయ్యే అభ్యాసం చేయండి .....18-1-10

ఈరోజు నలువైపుల ఉన్న పిల్లలలో విశేషంగా స్నేహం నిండి ఉంది. ఈరోజుని స్మృతిదినోత్సవం అని అంటారు. బాప్‌దాదా అమృతవేళ నుండి నలువైపుల చూశారు దేశంలోనైనా, విదేశాలు లో అయినా పిల్లలందరి హృదయంలో బాబాపై స్నేహం యొక్క చిత్రం కనిపించింది. మరియు బాబా హృదయంలో కూడా ప్రతి ఒక్కరి స్నేహ చిత్రం నిండి ఉంది. ఈరోజుని విశేషంగా స్నేహ మరియు స్మృతి దినోత్సవం అని అంటారు. బాప్‌దాదా అమృతవేళ కంటే ముందుగానే పిల్లల తరపు నుండి అనేక స్నేహ ముత్యాల మాలలను చూశారు. నా బాబా, బ్రహ్మాబాబా, మధురమైన బాబా... ప్రతి ఒక్క బిడ్డ యొక్క హృదయంలో ఈ పాట మ్రోగుతుంది. ఈరోజు ప్రతి ఒక్కరిలో ఇతర శక్తులు కాకుండా స్నేహశక్తి ఎక్కువ నిండి ఉంది. ఈ పరమాత్మ స్నేహం, ఈశ్వరీయ స్నేహం కేవలం సంగమయుగంలోనే అనుభవం అవుతుంది. అనుభవీలకే పరమాత్మ స్నేహం తెలుసు. ఇదే ప్రతి ఒక్కరినీ సహజయోగిగా తయారుచేస్తుంది. బాప్‌దాదా చూశారు పిల్లలందరిలో స్నేహం యొక్క అనుభవం చాలా చాలా నిండి ఉంది. మీ అందరి జన్మకు ఆధారం స్నేహం. ఇతర శక్తులు తక్కువగా ఉన్నా కానీ బాబా యొక్క స్నేహం లేదా నిమిత్తమైన విశేషాత్మల స్నేహం యొక్క అనుభవం ఎక్కువమంది మనస్సులో మరియు ముఖంలో కనిపిస్తుంది. ఇప్పుడు మీ అందరినీ ఇక్కడి వరకు చేర్చింది ఏది? ఏ విమానంలో వచ్చారు? రైలులో వచ్చారా లేక విమానంలో వచ్చారా? అందరి ముఖంలో స్నేహమనే విమానంలో చేరుకున్నారు. ఏది చేయవలసి వచ్చినా కానీ స్నేహం అనే విమానంలో అందరు చేరుకున్నారు.

ఈరోజుని స్మృతి దినోత్సవం అని అంటారు కానీ స్మృతిరోజుతో పాటు సమర్థ రోజు అని కూడా అంటారు. ఈరోజుని పట్టాభిషేకం యొక్క రోజు అని కూడా అంటారు. ఎందుకంటే ఈరోజు బాప్‌దాదా విశేషంగా బ్రహ్మాబాబా నిమిత్తమైన మహావీర్ పిల్లలకు విశ్వ సేవాకిరీటాన్ని ధరింపచేశారు. బాబా మరియు బ్రహ్మాబాబా గుప్తం అయ్యారు పిల్లలకు విశ్వ సేవ యొక్క స్మృతి తిలకాన్ని పెట్టారు. పిల్లలను చేసేవారిగా చేశారు మరియు స్వయం చేయించేవారిగా అయ్యారు. తన సమానంగా ఫరిస్తా రూపం యొక్క వరదానాన్ని ఇచ్చి ప్రకాశ కిరీటాన్ని పెట్టారు మరియు తిలకాన్ని వరదానంగా ఇచ్చారు దాని అనుసారంగానే పిల్లల యొక్క కర్తవ్యాన్ని చూసి సంతోషిస్తున్నారు. పిల్లలు సేవా వరదానాన్ని కార్యంలోకి తీసుకువచ్చారు అది చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఇప్పటి వరకు అభినయించిన పాత్రకు మరియు ఇక ముందు కూడా అభినయించాలి దానికి విశేషంగా బ్రహ్మాబాబా కోటానుకోట్లరెట్లు శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఓహో పిల్లలూ! ఓహో!! విదేశాలలో కూడా తిరిగి చూశారు, అయితే ఏమి చూశారు? ప్రతి ఒక్క బిడ్డ స్నేహంలో లీనమై ఉన్నారు. ఈరోజు విశేషంగా స్నేహం ద్వారా సమర్థతలను ప్రాప్తింప చేసుకునే రోజు. కొంతమంది పిల్లలు చాలా మంచి సంలగ్నతలో, స్మృతిలో, సేవలో నిమగ్నమై ఉన్నారు. అమృతవేళ చాలా మంచిగా అనుభవం చేసుకుంటున్నారు. అశరీరి స్థితిని కూడా అనుభవం చేసుకుంటున్నారు కానీ కర్మయోగిగా అవ్వవలసిన సమయం వచ్చినప్పుడు యోగం

Created by Universal Document Converter

మరియు కర్మ రెండూ కలిపి చేయటంలో తేడా వస్తుంది. కర్మ మరియు యోగం సమానంగా ఉండాలని పురుషార్థం చేస్తున్నారు కానీ అమృతవేళ ఎలాగైతే శక్తిశాలి అనుభవం చేసుకుంటున్నారో ఆవిధంగా కర్మయోగంలో ఉండటంలో తేడా వచ్చేస్తుంది, శ్రమించవలసి వస్తుంది. బాప్‌దాదా పిల్లలందరికీ చెప్పేశారు - విశ్వ వినాశనం అకస్మాత్తుగా జరుగుతుంది, ఒకవేళ రోజంతటిలో ధ్యాస లేకుండా, ఏ ధారణ అయినా లోటుగా ఉంటే కర్మయోగి స్థితిలో తేడా వచ్చేస్తుంది. విశ్వ వినాశనం యొక్క తారీఖుని అయితే బాప్‌దాదా ప్రకటించరు కానీ అసలు మీ జీవితకాలం ఎప్పుడు సమాప్తి అయిపోతుందో మీకు తెలుసా? ఫలానా తారీఖున నా మృత్యువు సంభవిస్తుంది అని ఎవరికైనా తెలుసా? తెలిసినవారు చేతులెత్తండి. అకస్మాత్తుగా ఏదైనా జరగవచ్చు, ఏదో ఒక ప్రకృతి యొక్క కారణంగా ఎంతమంది కలిసి చనిపోతున్నారు! విశ్వ వినాశనం యొక్క తారీఖు గురించి ఆలోచిస్తూ సోమరితనంగా అవ్వకూడదు. మీ జగదాంబ యొక్క స్లోగన్ - ఎప్పుడూ కూడా ఎప్పుడో అనకండి, ఇప్పుడే అనండి. రేపు ఏమి జరిగినా కానీ నేను ఎవరెడీగా ఉండాలి. ఇంత తయారుగా ఉండాలి అని అందరికీ ధ్యాసలో ఉందా? మీ కర్మలఖాతాను సమాప్తి చేసుకున్నారా? జ్ఞానం, యోగం, ధారణ, సేవ నాలుగు సబ్జక్టులలో నలువైపులా నాల్గింటిలో తయారేనా? పూర్తి బేహద్ వైరాగ్యం యొక్క అనుభవాన్ని పరిశీలించుకున్నారా? ఎవరెడీయేనా, నష్టోమోహ స్మృతిస్వరూపమేనా అని మీ మనస్సులో మీరు పరిశీలించుకున్నారా? ఎందుకంటే బ్రహ్మాబాబా కూడా పురుషార్థం చేసి స్వయాన్ని ఎలా తయారు చేసుకున్నారో అనుభవీ పిల్లలు చూశారు, ఎటువైపు కూడా కర్మలఖాతా యొక్క వాతావరణం లేదు, అశరీరిగా అయ్యే అభ్యాసంతో అకస్మాత్తుగా అశరీరియై ఎగిరిపోయారు. బ్రహ్మాబాబా వెళ్ళిపోతున్నారు అని ఎవరైనా అర్థం చేసుకున్నారా. నష్టోమోహ అయిపోయారు. పిల్లల చేతిలో చేయి ఉన్నా కానీ ఆకర్షణ ఎక్కడ ఉంది? ఫరిస్తా అయిపోయారు. ఫరిస్తాగా చేసే తిలకాన్ని పిల్లలకు పెట్టి వెళ్ళిపోయారు. దీనికి గల కారణం ఏమిటంటే చాలాకాలం అశరీరిస్థితి యొక్క అభ్యాసం ఉండేది. బాబాతో పాటు ఉన్న అనుభవీ పిల్లలు దానిని అనుభవం చేసుకున్నారు. కర్మ చేస్తూ చేస్తూ అశరీరి అయిపోయే వారు. పిల్లలకు కర్మయోగంలో తేడా రావడానికి గల కారణం ఏమిటంటే కర్మ చేస్తూ ఆ స్మృతిలో లీనం అవ్వటం లేదు. నేను ఆత్మను ఇది అయితే అందరికీ తెలుసు కానీ నేను ఎటువంటి ఆత్మను? నేను చేయించే ఆత్మను, ఈ కర్మేంద్రియాలు చేసేవి; ఇలా చేయించే ఆత్మను అనే స్వమానం కర్మ చేస్తూ స్మృతి స్వరూపంలో ఉండాలి. కర్మేంద్రియాల ద్వారా కర్మ చేయించాలి కానీ నేను చేయించేవాడిని, యజమానిని అనే స్థితిలో స్థితులైతే ఏ కర్మేంద్రియం అయినా అదుపులో ఉంటుంది. స్థితిలో స్థితులవ్వకపోతే ఏదీ మీ మాట వినదు. నేను చేయించే ఆత్మను, ఈ కర్మేంద్రియాలు చేసేవి మాత్రమే చేయించేవి కావు. బ్రహ్మాబాబా అనుభవం విన్నారు కదా -బ్రహ్మాబాబా ఆదిలో ప్రతి రోజూ సమాప్తి సమయంలో కర్మేంద్రియాల యొక్క రాజ్యసభ పెట్టుకునే అభ్యాసం చేసేవారు, పాత పిల్లలు ఆ డైరీ చూసి ఉంటారు, రోజూ రాజ్యసభ పెట్టుకునేవారు. చేయించే యజమానియై కర్మేంద్రియాల యొక్క సమాచారం తీసుకునేవారు మరియు ఇచ్చేవారు. ఆదిలో బ్రహ్మాబాబా కూడా ఇంత ధ్యాస పెట్టుకునేవారు. స్వయాన్ని చేయించే యజమానిగా భావించేవారు ఎందుకంటే ఆత్మ రాజు, కర్మేంద్రియాలు సహచరులు. కనుక మీరు కూడా పరిశీలించుకోవాలి - ఈరోజు విశేషంగా మనస్సు, బుద్ధి, సంస్కారాలు, స్వభావం అనేది లేదా సంస్కారం అనేది ఏది

Created by Universal Document Converter

యొక్క పరిస్థితి ఏమిటి? వెంటనే పరిశీలించుకోవటం ద్వారా కర్మేంద్రియాలకు ధ్యాస ఉంటుంది, మా రాజు మా పరిస్థితిని పరిశీలిస్తారు అని. కనుక ఆత్మ రాజు, చేసే కర్మేంద్రియాల ద్వారా చేయించేవారిగా అయ్యి పరిశీలించుకోండి. లేకపోతే కొంతమంది పిల్లలు అంటున్నారు మేము కర్మేంద్రియాలను ఆజ్ఞాపిస్తున్నాము అయినా కానీ అలా జరిగిపోతుంది అంటే పురుషార్ధం చేస్తున్నారు కానీ కొన్ని కొన్ని సంస్కారాలు లేదా స్వభావాలు అదుపులో ఉండటం లేదు. దానికి కారణం ఏమిటంటే మీ స్వమానం యొక్క స్థితిలో స్థితులవ్వటం లేదు. స్థితిలో స్థితులు అవ్వకుండా ఎంత ఆజ్ఞాపించినా కానీ ఆజ్ఞ పాటించవలసిన వారు పాటించరు. అందువలన కర్మ చేస్తూ చేయించే యజమాని స్థితిలో స్థితులవ్వండి. కొంతమంది పిల్లలు ఇది కూడా ఆత్మిక సంభాషణ చేస్తున్నారు – బాబా నీవు మమ్మల్ని సర్వశక్తివంతులుగా చేశావు, శక్తివంతులుగా కాదు, సర్వశక్తివంతులు అనే వరదానాన్ని ప్రతి ఒక్క బిడ్డకు బ్రాహ్మణ జన్మ తీసుకుంటూనే ఇచ్చారు. మీ జన్మ వరదానం మీకు జ్ఞాపకం ఉందా? ప్రతి ఒక్క బిడ్డకు మాస్టర్ సర్వశక్తివాన్ అనే వరదానాన్ని బాబా ఇచ్చారు. వరదానం ఇచ్చింది ఎవరు? సర్వశక్తివంతుడు ఇచ్చారు. కానీ ఏ సమయంలో ఏ శక్తి కావాలంటే అది రావటం లేదు అని ఫిర్యాదు చేస్తున్నారు. ఆజ్ఞ పాటించటం లేదు అంటున్నారు. అలా ఎందుకు జరుగుతుంది? సర్వశక్తివంతుని వరదానం, ఆయన కంటే ఉన్నతులు మరెవ్వరూ లేరు. కనుక వరదానం యొక్క స్థితిలో స్థితులై ఆజ్ఞాపిస్తే మీ ఆజ్ఞను ఏ శక్తి అయినా పాటించకపోవటం అనేది ఉండదు. 1. ఆత్మ యజమాని 2. సర్వశక్తివంతుని నుండి వరదానం లభించింది కనుక ఆ స్వరూపంలో స్థితులై యజమానిని మరియు వరదానం రెండింటి స్వరూపం యొక్క స్థితిలో స్థితులై ఆజ్ఞాపించండి. అప్పుడు శక్తి మీ ఆజ్ఞను పాటించకపోవటం అనేది అసంభవం. ఎందుకంటే వరదానంగా మరియు బాబా ఆస్తిపై అధికారంగా సంగమయుగంలో మీ అందరికీ సర్వశక్తివాన్ అనే వరదానం లభించింది కానీ కేవలం ఆ స్థితిలో స్థితులవ్వటం లేదు అంతే. సదా స్థితులవ్వటం లేదు. అప్పుడప్పుడు అనే మాట వస్తుంది. అప్పుడప్పుడు అనే మాట మీ బ్రాహ్మణ జీవితం యొక్క నిఘంటువు నుండి తీసేయండి. ఇప్పుడిప్పుడే హాజరైపోవాలి. బాబా మిమ్మల్ని మేము జ్ఞాపకం చేసుకుంటే మీరు హాజరవుతున్నారు అని మీరంటారు కదా! ఇలాంటి అనుభవం ఉందా? చేతులెత్తండి. ఉందా అనుభవం? ఇప్పుడు చూడండి, చేతులెత్తుతున్నారు. బాబా హాజరవుతున్నారు. భగవంతుడే హాజరు అవుతున్నప్పుడు ఇక ఆ శక్తి ఎందుకు హాజరవ్వదు? ఈ శక్తులన్నీ కూడా మీకు బాబా ఆస్తిగా ప్రాప్తించాయి. కనుక యజమానియై ఆజ్ఞాపించండి. యజమాని కాకుంటే ఆజ్ఞను ఎందుకు పాటిస్తాయి? అయితే బాప్‌దాదా ఇప్పుడు ఏమి కోరుకుంటున్నారు? తెలుసు కదా! నా యొక్క ఒకొక్క బిడ్డ కర్మ చేస్తూ రాజా బిడ్డయై, స్వరాజ్యాధికారియై స్వరాజ్యం యొక్క ఆసనాన్ని వదలకూడదు అని కోరుకుంటున్నారు. రాజు రోజంతా కూడా రాజుగానే ఉంటాడు కదా! లేక అప్పుడప్పుడు రాజు, అప్పుడప్పుడు కాదా? సింహాసనంపై కూర్చోవటం, కూర్చోకపోవటం అనేది వేరే విషయం, ఇంట్లో ఉన్నా కానీ నేను రాజుని అని అయితే మర్చిపోరు కదా! అదేవిధంగా కర్మయోగి మరియు అమృతవేళ యదార్ధ యోగం యొక్క శక్తిశాలి స్థితిలో తేడా రాకూడదు. డబల్ పని ఉన్నా కానీ మీరెవరు? మీరు విశ్వ పరివర్తకులు, విశ్వ కళ్యాణకారులు. అందువలన బాబా కోరుకునేది ఇదే – నడుస్తూ నడుస్తూ రాజా స్థితిని మర్చిపోకూడదు, ఆసనాన్ని వదలకండి. ఆసనంపై ఆసీనులు కాకుండా ఎవరూ ఆజ్ఞను పాటించరు. ఆరోటుల్లో సీట్ కోసం ఎంత

Created by Universal Document Converter

ప్రాకులాడుతున్నారు? తమ హక్కు కోసం ఎంత ప్రయత్నిస్తున్నారు? తమ హక్కుని ఎవరూ వదులుకోవాలని అనుకోరు. మీ యొక్క పరమాత్మ హక్కు నేనెవరు? ప్రతి సమయం ప్రతి పని చేస్తూ కూడా మీ మనస్సు యొక్క దినచర్యను తయారుచేసుకుని ఉంచుకోండి. ఈ పని చేస్తున్నప్పుడు మనస్సుకి స్వమానం ఏమిటి? అని. ఈరోజు ఏ లక్ష్యం పెట్టుకోవాలి? ప్రతి పని చేసే సమయంలో ఈ స్వమానాల జాబితాను గుర్తు చేస్కోండి. రకరకాల పనులకు రకరకాల స్వమానాలు, ఎలాగైతే స్థూల కర్మ గురించి దినచర్యను తయారుచేసుకుంటారో అదేవిధంగా మనస్సు యొక్క దినచర్యను నిర్ణయించుకోండి. ఈ సమయంలో ఈ పని అని తెలుస్తుంది కదా దాంతో పాటు స్వమానం ఏమిటి? ఏ స్వమానంతో యజమానిస్థితి  యొక్క అధికారంలో ఉండాలి? ఇలా మనస్సు యొక్క దినచర్యను నిర్ణయించు కోండి. దినచర్య తయారుచేసుకోవటం వచ్చు కదా! మాతలకి వచ్చా? మాతలు మీకు మీరే కార్యక్రమాన్ని తయారు చేస్కోండి. వంట చేస్తున్నారనుకోండి ఆ సమయంలో ఏ స్వమానంలో ఉండాలో దానిని మీ బుద్ధిలోకి తెచ్చుకోండి. స్వమానాల మాల చాలా పెద్దది. ఎంత పెద్ద మాల అంటే స్వమానాలను లెక్కిస్తూ ఉంటే ఆ మాలలో మునిగిపోతారు. కొంతమంది పిల్లలు అంటున్నారు ఇప్పట్లో వినాశనం జరిగేటట్లు కనిపించటం లేదు, ఇప్పటి వరకు తారీఖు నిర్ణయం అవ్వలేదు కనుక చేస్తాం, అయిపోతుంది అంటున్నారు, ఇదే సోమరితనం. ఇప్పుడింకా సమయం ఉంది, తర్వాత సందేశం ఇద్దాం అని కొంతమంది పిల్లలు అనుకుంటున్నారు కానీ అలా కాదు. చివర్లో సందేశం ఇస్తే వాళ్ళు మిమ్మల్ని నిందిస్తారు, ఏమని నిందిస్తారు? మీరు మాకు ముందుగా ఎందుకు చెప్పలేదు, మేము కూడా కొంచెం చేసుకునేవవాళ్ళం కదా, ఇప్పుడు మీరు చివర్లో చెప్పారు అని అంటారు. ఇప్పుడు మేము గ్రహించినా కానీ ఓహో ప్రభు నీ లీల అపారం అని మాత్రమే అనగలం కానీ పదవి పొందలేం అంటారు. ఎందుకు? సమయం యొక్క సహయోగం కూడా కొంచెం అవసరం కదా! మీరందరు వారసులు కూర్చున్నారు కదా! మేము వారసులం అనేవారు చేతులెత్తండి. వారసులేనా? మంచిది, వారసులు అయితే పూర్తి వారసత్వం పొందాలా లేక కొంచెమా? పూర్తి వారసత్వం పొందాలి అని అందరూ అంటారు. పూర్తి వారసత్వం అంటే 21 జన్మలు పూర్తిగా ఆది నుండి అంతిమం వరకు రాయల్ ప్రజలుగా కాదు, రాయల్ కుటుంబంలోకి రావాలి. రాజకుటుంబంలోకి రావాలి. సింహాసనంపై అయితే ఒకరే కూర్చుంటారు కదా! దంపతులు కూర్చుంటారు. కానీ అక్కడ ఎప్పుడు సభ జరిగినా కానీ రాయల్ కుటుంబం యొక్క విశేష నిమిత్త ఆత్మలందరు కిరీటధారులై కూర్చుంటారు. కిరీటం లేకుండా కూర్చోరు. కేవలం రాజే రాజ్యం చేయరు, ప్రతి కార్యంలో వీరు కూడా సలహాలు ఇస్తారు, ఇలా కలిసి రాజ్యం చేస్తారు. అందువలన సంపూర్ణ వారసత్వం తీసుకోవాలంటే మొదటి జన్మ నుండి మొదలుకుని అంతిమం వరకు 21 జన్మలు పూర్తిగా, సగం కాదు పూర్తిగా తీస్కోవాలి. మధ్యలో వెళ్ళిపోరు, అకాలమృత్యువులు ఉండవు. పూర్తి వారసత్వం తీసుకోవాలా లేక కొంచెంలో సంతోషం అయిపోవాలా? మీ మాతేశ్వరి జగదాంబ సదా ఇదే లక్ష్యం ఉంచుకునేవారు బాప్‌దాదా మనసా, వాచా, కర్మణా కొరకు ఏదైతే శ్రీమతం ఇచ్చారో దానిని మనం చేయాల్సిందే అని. అదేవిధంగా పూర్తి వారసత్వం తీసుకోవాలనుకునేవారు ఇదే లక్ష్యాన్ని బుద్ధిలో ఉంచుకోండి – అకస్మాత్తు, ఎవరెడీ మరియు చాలాకాలం ఈ మూడు మాటలు వెనువెంట గుర్తు ఉంచుకోండి. అందువలన ఆశాదీపాలైన పిల్లలందరి పట్ల బాప్‌దాదా ఇచ్చే వరదానం ఏమిటంటే సదా ఈ మూడు మాటలను గుర్తు ఉంచుకుని అందరూ ఆశాదీపాలుగా

Created by Universal Document Converter

అయ్యే ప్రత్యక్ష ఉదాహరణ చూపించండి. బాప్‌దాదా చూశారు - పిల్లలు రకరకాలైన కోర్సులు తయారు చేశారు, మంచిది. బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. కానీ ఇప్పుడు సమయ ప్రమాణంగా కోర్స్‌కి బదులు ఫోర్స్ (శక్తి) యొక్క కోర్స్ చేయించండి. దాని ద్వారా ఆ ఆత్మలు బాబాకి కేవలం స్నేహి, సహయోగిగానే కాదు ప్రతి శ్రీమతాన్ని పాటించగలగాలి, సర్వశక్తులను నింపుకునే ఆత్మగా అవ్వాలి, సమీప రత్నంగా అవ్వాలి. ఇది జరుగుతుందా? ఇప్పుడు ఫోర్స్ యొక్క కోర్స్ చెప్పండి. ఎందుకంటే బాప్‌దాదా చూస్తున్నారు ఇప్పుడు ప్రకృతి అలజడిలోకి వచ్చేసింది అందువలన ఏదో కారణంగా ప్రకృతి యొక్క ఆపదలు తమ ప్రభావాన్ని చూపుతున్నాయి మరియు చూపిస్తూనే ఉంటాయి. అసలు ఊహించని విషయాలు ప్రత్యక్షంగా చూస్తారు. కనుక ప్రకృతిని కూడా సతోప్రదానంగా తయారు చేయాలి. ఇప్పుడు తమ తమ ప్రభావాన్ని చూపిస్తున్నాయి అందువలన సమయానుసారం కొత్త కొత్త విషయాలు జరుగు తున్నాయి. కానీ మీరందరు వారసులు కదా కేవలం స్నేహి, సహయోగులు కాదు, వారసులు. డబల్ విదేశీయులు కూడా వారసులు కదా! వారసులేనా? పూర్తి వారసత్వం తీసుకునేవారు, సగం కాదు. పాండవులు పూర్తి వారసత్వం తీసుకునేవారేనా?

బాప్‌దాదా యొక్క ఆశాదీపాన్ని - ఇదే స్మృతి ఉంచుకోండి. స్మృతి దినోత్సవం సందర్భంగా వచ్చిన పిల్లలు మరియు రానటువంటి పిల్లలు కూడా, దూరంగా ఉన్నా కానీ మనస్సులో ఉన్న పిల్లలకు, ప్రతీ ఒక్కరికీ బాబా ఇచ్చే ఆజ్ఞ ఏమిటంటే నేను ఎప్పుడు అనే మాట అనను అని ఒప్పుకోవాలి మరియు అలా తయారవ్వాలి కూడా. ఇప్పుడిప్పుడే, రేపు అనేది కూడా ఎవరు చూశారు, ఈరోజే ఏది చేయాలనుకుంటే అది చేయాలి, ఆలోచించకూడదు. ఆలోచిస్తాం, చేస్తాం, అయిపోతుంది ఇలా బాబాకి కూడా నమ్మకం కలిగిస్తున్నారు. బాబా మీరు చింతించకండి మేము సమయానికి సరైపోతాం అంటున్నారు కానీ బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే ఇప్పుడిప్పుడే ఏ పరీక్ష అయినా వస్తే ప్రతి ఒక్క బిడ్డ పూర్తిగా పాస్ అవ్వాలి. అవ్వగలరా? అవ్వగలరా? పూర్తిగా పాస్ అవుతారా? మంచిది. ఈరోజు మొదటిసారిగా వచ్చినవారు నిల్చోండి. మొదటిసారి వచ్చిన వారికి బాప్‌దాదా చాలా చాలా శుభాకాంక్షలు ఇస్తున్నారు మరియు వరదానం ఇస్తున్నారు - మీరు కావాలనుకుంటే తీవ్ర పురుషార్థులై మున్ముందుకు రాగలరు. ఈ వరదానాన్ని ప్రత్యక్షంలోకి తీసుకురావాలనుకుంటే బాప్‌దాదా వరదానం ఇచ్చారు. ఇలా మొదటగా వచ్చేవారికి బాప్‌దాదా శుభవార్త వినిపిస్తున్నారు లాస్ట్ సో ఫాస్ట్, ఫాస్ట్ సో ఫస్ట్ వచ్చి దిల్‌ఖుష్ మిఠాయి తినండి.

ఇప్పుడు వచ్చినా కానీ బాగా ఆలస్యం (టూ లేట్) అనే బోర్డు పెట్టకముందే వచ్చారు. ఇది సంతోషకరమైన విషయం. మీరందరు ముందుకి వెళ్తే అందరు సంతోషిస్తారు మీరే ఎందుకు, మేము ఎందుకు కాదు అని అనరు. మొదట మీరు. మంచిది. కూర్చోండి. దిల్‌ఖుష్ మిఠాయి తిన్నారు.

**నలువైపుల ఉన్న తీవ్ర పురుషార్థిలు, సదా ఉత్సాహ ఉల్లాసాలతో అడుగు ముందుకి వేసేవారు,సత్యమైన మనస్సుతో చేసేవారు అటువంటి వారి మస్తకంలో విజయీ తిలకాన్ని బాప్‌దాదా** పెడుతున్నారు. నలువైపుల స్నేహిలు కూడా ఉన్నారు, ఈరోజు అమృతవేళ నుండి చాలా చాలా స్నేహ మాలలు బాప్‌దాదా దగ్గరకు చేరుకున్నాయి. వాటికి జవాబుగా బాప్‌దాదా పిల్లలైన మీ అందరికీ విజయీగా అయ్యే మాలను వేస్తున్నారు. నలువైపుల పిల్లలు చూస్తూ ఉన్నారు కూడా

Created by Universal Document Converter

ఎందుకంటే విజ్ఞానం ఈ సాధనాలన్నింటినీ మీ కోసమే తయారు చేసింది, వాటి ద్వారా ఎవరు ఎక్కడి నుండి అయినా చూడగలరు, వినగలరు. ప్రతి చోట ఎలా చూస్తున్నారో అది కూడా బాప్‌దాదా చూస్తున్నారు ఇలా నలువైపుల ఉన్న పిల్లలందరికీ బాప్‌దాదా స్మృతిదినోత్సవం యొక్క ప్రియస్మృతులు ఇస్తున్నారు. బాప్‌దాదా యొక్క హృదయంలో ప్రతి బిడ్డ ఇమిడి ఉన్నారు మరియు ప్రతి బిడ్డ యొక్క హృదయంలో బాప్‌దాదా ఇమిడి ఉన్నారు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు మరియు శుభాకాంక్షలతో పాటు నమస్తే.

## నాలుగు సబ్జెక్టులలో స్వమానం యొక్క అనుభవీ స్వరూపమై అనుభవం యొక్క అధికారాన్ని కార్యంలో ఉపయోగించండి .....30-1-10

ఈరోజు బ్రాహ్మణ ప్రపంచ రచయిత అయిన బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క బ్రాహ్మణ ప్రపంచాన్ని చూస్తున్నారు. ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ ప్రపంచమంతటిలో విశేష ఆత్మ. కోట్లలో కొందరు ఎందుకంటే సాధారణ తనువులోకి వచ్చిన బాబాని గ్రహించారు. బాప్‌దాదా కూడా తన హృదయంలో ఇమిడి ఉన్న పిల్లలకు మనస్సుతో మనస్ఫూర్వక ప్రేమను ఇస్తున్నారు. ప్రతి ఒక్కరు స్వయాన్ని ఈవిధంగా బాబాకి ప్రియంగా మరియు మనస్సులో బాబాని ఇముడ్చుకున్నట్లుగా అనుభవం చేసుకుంటున్నారు. బాబాకి ప్రతి ఒక్కరు అతిప్రియం మరియు సర్వులకు ప్రియం. మేము యోగిజీవితం గలవారం అని పిల్లలైన మీరు సర్వాత్మలతో శపథం చేస్తున్నారు. కేవలం యోగం జోడించేవారు కాదు, యోగిజీవితం గలవారు. జీవితం అనేది రెండు లేదా నాలుగు గంటలు ఉండదు, జీవితం సదాకాలికంగా ఉంటుంది. నడుస్తూ, తిరుగుతూ, కర్మ చేస్తూ యోగి జీవితం గల నిరంతర యోగులు. యోగంలో కూర్చున్నా, ఏ కర్మ చేస్తున్నా కర్మయోగులు. జీవిత లక్ష్యమే సదాయోగి. ఈవిధంగా మీ యోగి జీవితాన్ని సహజ జీవితాన్ని అనుభవం చేసుకుంటు న్నారా? బాప్‌దాదా ప్రతి ఒక్కరి మస్తకంలో మెరుస్తున్న భాగ్యాన్ని చూస్తున్నారు. ఏమి చూస్తున్నారు? నా యొక్క ప్రతి బిడ్డ స్వమానధారి, స్వరాజ్యాధికారి. ఎందుకు? ఎక్కడ స్వమానం ఉంటుందో అక్కడ దేహాభిమానం రాలేదు. ఆది నుండి అంతిమం వరకు అంటే ఇప్పటి వరకు బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డకు రకరకాల స్వమానాలను ఇచ్చారు. ఇప్పుడు కూడా స్వమానాలను స్మృతి చేయండి లేదా ఒకొక్క స్వమానం యొక్క మాలను త్రిప్పుతూ ఉంటే అనేక స్వమానాల స్వరూపంగా అయ్యి స్వమానంలో లవలీనం అయిపోతారు. కానీ బాప్‌దాదాకి ఇప్పటి వరకు కూడా పిల్లలలో ఉన్న ఒక విషయం మంచిగా అనిపించటం లేదు. అది ఏమిటో తెలుసా? స్వమానంలో స్థితులవ్వటంలో అప్పుడప్పుడు మాకు శ్రమ అనిపిస్తుంది, చేయాలనుకుంటున్నాం కానీ అప్పుడప్పుడు శ్రమ అనిపిస్తుంది అని ఎవరైనా అంటే సర్వశక్తివంతుడైన బాబా ఆ శ్రమను చూడలేరు. ఎందుకంటే ఎక్కడ ప్రేమ ఉంటుందో అక్కడ శ్రమ అనిపించదు. ఎక్కడ శ్రమ ఉందో అక్కడ ప్రేమలో లోపం ఉన్నట్లు.

ఈరోజు అమృతవేళ బాప్‌దాదా దేశ విదేశాలలో నలువైపుల ఉన్న బ్రాహ్మణాత్మల దగ్గరకి వెళ్ళారు, ఏమి చూశారు? కొంతమంది పిల్లలు స్వమానంలో కూర్చున్నారు - నేను బాప్‌దాదా

Created by Universal Document Converter

యొక్క హృదయ సింహాసనాధికారి ఆత్మను అని అనుకుంటున్నారు మరియు ఆ స్వమానంలో స్థితులయ్యే పురుషార్థం కూడా చేస్తున్నారు కానీ ఏమి లోపం చూశారు? స్వమానం గుర్తు ఉంది, ఆలోచిస్తున్నారు కానీ స్వమాన స్వరూపమై, అనుభవీ మూర్తిగా అయ్యి అనుభవం యొక్క అధికార స్వరూపంగా అవ్వటంలో లోపం కనిపిస్తుంది. ఎందుకంటే అధికారాలు చాలా ఉంటాయి కానీ అన్నింటికంటే పెద్ద అధికారం అనుభవం యొక్క అధికారం. సర్వశక్తివంతుడు ఈ స్వమానం యొక్క అనుభూతిని ఇచ్చారు. శ్రమ చేస్తున్నారు కానీ అనుభవీ స్వరూపంగా అవ్వలేదు. బాప్‌దాదా చూశారు, కూర్చుంటున్నారు మరియు ఆలోచిస్తున్నారు, కొందరే అనుభవీ స్వరూపంగా అవుతున్నారు. అనుభవంలో ఏ రకమైన దేహాభిమానం కొంచెం కూడా తన వైపుకి ఆకర్షించు కోలేదు కనుక అనుభవీ స్వరూపంగా అవ్వాలి. కర్మ చేస్తూ కూడా కర్మయోగం యొక్క అనుభవీ స్వరూపంలో లీనమైపోవాలి. ఇప్పుడు ఇది మరింత అవసరం. స్వరూపంగా అయిపోవాలి. ప్రతీ విషయంలో, ప్రతీ సబ్జక్టులో అనుభవీ స్వరూపంగా అవ్వాలి. జ్ఞానం, యోగం, ధారణ మరియు సేవ నాలుగు సబ్జక్టులలో అనుభవీ స్వరూపంగా అవ్వాలి. అనుభవీలను మాయ కూడా కదపలేదు. అందువలన బాప్‌దాదా ఈరోజు పిల్లలందరినీ అనుభవీ స్వరూపంలో చూడాలనుకుంటున్నారు. వినటం మరియు ఆలోచించటంలో తేడా ఉంది కానీ అనుభవీ స్వరూపంగా అవ్వాలి. ఏది ఆలోచించారో ఏ స్వమానంలో స్థితులు అవ్వాలనుకుంటే దాని యొక్క అనుభవీ స్వరూపంలో స్థితులు అయిపోవాలి. అనుభవాన్ని ఎవరూ కదపలేరు. ఎందుకంటే ఎక్కడ స్వమాన స్వరూపం, స్వమానం యొక్క అనుభవంలో స్థితులు అవుతారో అక్కడికి దేహాభిమానం రాలేదు. చీకటిగా ఉంది, వెలుగునిచ్చే బల్బ్ యొక్క స్విచ్ వేస్తే అప్పుడు స్వతహాగానే అంధకారం మాయం అయిపోతుంది. అంధకారాన్ని పోగొట్టడానికి శ్రమించనక్కర్లేదు. అదేవిధంగా స్వమానం అనే ఆసనంపై అనుభవం అనే స్విచ్ వేసి కూర్చుంటే ఏ రకమైన దేహాభిమానం రాదు. దేహాభిమానం రకరకాలు మరియు బాబా కూడా రకరకాలైన స్వమానాలను ఇచ్చారు. స్వమానాలు తెలుసు, పురుషార్థం కూడా చేస్తున్నారు కానీ అనుభవం గురించి పురుషార్థం చేయాలి, అనుభవీ స్వరూపంగా అవ్వాలి. దీనిలో తేడా ఉంది. అందువలన శ్రమించవలసి వస్తుంది. సమయప్రమాణంగా బాబా సమానంగా అయ్యే లక్ష్యాన్ని సంపన్నం చేసుకోవలసిన ఈ సమయంలో శ్రమించటం బాప్‌దాదాకి ఇష్టమనిపించటం లేదు. నేను కర్మయోగి జీవితం కలిగి ఉన్నానా అని ప్రతి ఒక్కరు పరిశీలించుకోండి. జీవితం అనేది సహజంగా మరియు సదాకాలికంగా ఉంటుంది. అప్పుడప్పుడు ఉండదు. యోగి జీవితం యొక్క మరియు అనుభవీ మూర్తి అయ్యే లక్ష్యం ఏదైతే ఉందో ఆ లక్ష్యం సంపన్నంగా అటువంటి అనుభవీ స్వరూపాన్ని తయారు చేస్కోండి. సదా మస్తకంలో మెరిసే ప్రకాశం స్వయానికి కూడా అనుభవ మవ్వాలి. స్వయంలో కూడా ఆ స్వమానంలో స్థితులవ్వాలి. స్మృతి స్వరూపంగా ఉండాలి. స్మృతి చేసేవారిగా కాదు, స్మృతి స్వరూపంగా ఉండాలి. స్మృతి స్వరూపంగా ఉన్నారో, లేదో దానికి రుజువు ఏమిటంటే ఎక్కడ స్మృతి యొక్క అనుభవీ స్వరూపం ఉంటుందో అక్కడ ప్రతి పని చేస్తూ స్వయంలో సమర్థత అనుభవం అవుతుంది. పనులు రకరకాలుగా ఉంటాయి కానీ అనుభవీ స్వరూపం యొక్క స్థితి రకరకాలుగా లేదు.

శ్రమ ఎందుకు వస్తుంది అని బాప్‌దాదా ఈరోజు చూశారు. అనుభవీ స్వరూపంగా అయ్యే నెంబరువారీ పురుషార్థీలను చూశారు. బాప్‌దాదాకి ప్రతి ఒక్కరి పై ప్రత్యేకమైన ప్రేమ

Created by Universal Document Converter

ఉంది కనుక ప్రియమైనవారు శ్రమించటం చూడలేకపోతున్నారు. ఏ సబ్జెక్టులోనైనా శ్రమించవలసి వస్తుంది లేదా అప్పుడప్పుడు అనే మాట వాడవలసి వస్తుందంటే దానికి కారణం అనుభవీ స్వరూపంగా అవ్వటంలో లోపం. పురుషార్ధులే కానీ అనుభవీ స్వరూపంగా అవ్వలేదు. ఒక్క సెకండులో నాలుగు సబ్జెక్టులలో మీ స్వమానం యొక్క అనుభవీ స్వరూపం యొక్క అనుభూతి అవ్వాలి. దేహాభిమానం అనేది దగ్గరకి రాకూడదు. వెలుగు ముందు చీకటి నిలవలేదు కదా! తొలగించవలసిన పని లేదు. ఎక్కడ అంధకారం ఉంటుందో అక్కడ వెలుగు తక్కువ ఉన్నట్లు. అన్నింటికంటే గొప్ప అధికారం అనుభవం అని అంటారు. వేలమంది కలిసి అనుభవాన్ని మార్చాలన్నా కానీ మార్చగలరా? జ్ఞానం, యోగం, ధారణ, సేవ నాల్గింటిలో ఏ ఒక్కదానిలోనైనా శ్రమ చేయవలసి వస్తుందంటే సేవలో సఫలత విషయంలో కానీ, ధారణలో స్వభావ పరివర్తన కానీ, యోగంలో అచంచలంగా ఉండటంలో కానీ, యోగి జీవితాన్ని అనుభవం చేసుకోవటంలో కానీ దేనిలోనైనా శ్రమిస్తున్నారు లేదా అప్పుడప్పుడు అంటున్నారంటే ఆ సబ్జెక్టులో మీరు అనుభవీ మూర్తిగా అవ్వలేదు అని అర్ధం. అనుభవం అనేది అప్పుడప్పుడు ఉండదు. సహజ స్వభావంగా ఉంటుంది. శ్రమించడానికి కారణం ఏమిటో విన్నారా? ఎప్పుడైతే అనుభవం యొక్క ఆసనంపై ఆసీనులు అవుతారో లేదా ఏదైనా వరదానం యొక్క స్వరూపంలో అనుభవీ అయ్యి అనుభవం చేసుకుంటారో ఆ సమయంలో శ్రమించవలసి వస్తుందా? సహజ అనుభూతి ఉంటుంది. ఇప్పుడు సమయ ప్రమాణంగా అన్నీ జరగనున్నాయి, చెప్పి జరగవు. ప్రకృతి యొక్క అకస్మాత్తు విషయాల యొక్క ఆట ఇప్పుడు జరుగుతూ ఉంది. ఇప్పుడు ఇది ప్రారంభమైంది. కొత్త కొత్త విషయాలు జరుగుతాయి. అకస్మాత్తుగా భూకంపం వచ్చింది, కొద్ది సమయంలో లక్షల ఆత్మలు వెళ్ళిపోయాయి, రేపు ఉంటామో లేదో అనేది వారికి తెలుస్తుందా? అలాగే వేర్వేరు స్థానాలలో అకస్మాత్తుగా యాక్సిడెంట్‌లు అవ్వటం కూడా ప్రారంభమైపోయింది. గుంపులు గుంపులుగా ఒకే సమయంలో అనేకులకు టికెట్ కట్ అవుతూ ఉంది. అటువంటి సమయంలో మీరు ఎవరెడీయేనా? పురుషార్ధం చేస్తున్నాను అని అనరు కదా! ఎవరెడీ అంటే ఏదైనా వరదానం లేదా స్వమానం యొక్క సంకల్పం చేయగానే స్వరూపంగా అయిపోవాలి. అందువలన బాప్‌దాదా ఈరోజు ఈ విషయంపై ధ్యాస ఇప్పిస్తున్నారు. ఏ వరదానాన్ని అయినా ఫలీభూతం చేసుకుని ఆ వరదానం లేదా స్వమానం యొక్క స్వరూపం యొక్క అనుభవీ కాగలుగుతున్నారా? తయారయ్యి తీరవలసిందే. ప్రయత్నిస్తున్నాను నని అంటున్నారు. ఒకవేళ ప్రయత్నించాలనుకుంటే అది కూడా ఇప్పటి నుండే, ఎందుకంటే సర్వశక్తివంతుడు అనుభవం యొక్క అధికారాన్ని మీ అందరికీ ఇచ్చారు. దేహాభిమానం యొక్క అనుభవీలు కదా! నేను ఫలానా అని, దేహాభిమానాన్ని గుర్తు చేసుకోవలసి వస్తుందా? మీ పేరు దేహానికి పెట్టారు అంటే అది దేహాభిమానమే కదా! నేను ఫలానా అని అంటారు, వేలమంది కలిసి మీరు ఫలానా కాదు, మీరు ఇది అని మీ పేరు మార్చి చెప్తే మీరు ఒప్పుకుంటారా? మీ పేరుని మర్చిపోతారా? జన్మ తీసుకుంటూనే పెట్టిన పేరు యొక్క దేహాభిమానం ఎంత పక్కాగా మరియు సహజంగా ఉంటుందో కదా! మీ పేరుతోనే మిమ్మల్ని కాకుండా మరెవరినో పిలుస్తుంటే చెవులకు ఆ పేరు వినబడగానే నన్ను ఎవరో పిలుస్తున్నారు అని మీ ధ్యాస అటు వెళ్ళిపోతుంది. అంటే దేహాభిమానం అంత పక్కా అయిపోయింది. అదేవిధంగా దేహీ అభిమానాన్ని, స్వమానధారి, స్వరాజ్యాధికారిగా అంత పక్కాగా అయ్యారా? నా జీవితం పరివర్తన అయ్యిందా

Created by Universal Document Converter

అని మీరు అంటారు కదా! ఏమి పరివర్తన చేసుకున్నారు? దేహాభిమానం నుండి స్వమానంలోకి వచ్చారు, స్వరాజ్యాధికారిగా అయ్యారు. జ్ఞాన స్వరూపంగా అయ్యానా లేక జ్ఞానం వినే మరియు వినిపించే వారిగా అయ్యారా? అని పరిశీలించుకోండి. జ్ఞానం అంటే ప్రకాశం, జ్ఞానం అంటే శక్తి అని అంటారు. జ్ఞాన స్వరూపంగా అవ్వటం అంటే ఏ కర్మ చేసినా కానీ ఆ ప్రకాశం మరియు శక్తి ఉంటుంది. యదార్ధంగా ఉంటుంది. దీనినే జ్ఞాన స్వరూపంగా అవ్వటం అని అంటారు. జ్ఞానం చెప్పేవారిగా కాదు, జ్ఞాన స్వరూపులుగా అవ్వాలి. యోగ స్వరూపంగా అవ్వటం అంటే అర్ధం కర్మేంద్రియాజీత్‌గా అవ్వటం. ప్రతి కర్మేంద్రియంపై స్వరాజ్యాధికారి; దీనినే యోగం అంటే యుక్తీయుక్త జీవితం అని అంటారు. ఈవిధంగా జ్ఞాన యోగాల స్వరూపంగా అయితే ప్రతీ గుణం స్వతహాగానే ధారణ అవుతుంది. ఎక్కడ జ్ఞానం, యోగం ఉంటాయో, యోగయుక్తంగా ఉంటారో అక్కడ గుణాల ధారణ స్వతహాగానే ఉంటుంది. ప్రతి సమయం సేవ కూడా స్వతహాగానే జరుగుతుంది. సమయానుసారంగా మనసా సేవ, వాచా సేవ, కర్మణా సేవ అయినా, స్నేహ సంబంధం ద్వారానైనా ప్రతి సమయం సేవ కూడా అఖండంగా జరుగుతూ ఉంటుంది. సంబంధ సంప్రదింపుల ద్వారా కూడా సేవ జరుగుతుంది. మీ బ్రాహ్మణ పరివారంలో ఎవరైనా అన్నయ్య లేదా అక్కయ్య కొద్దిగా అమాయకంగా ఉన్నారు, పురుషార్ధంలో బలహీనంగా ఉన్నారనుకోండి లేదా ఏదైనా సంస్కారానికి వశమై ఉన్నారు మీరు అటువంటి ఆత్మకి ఉత్సాహ ఉల్లాసాలు ఇచ్చారు, సహయోగం ఇచ్చారు, స్నేహం ఇచ్చారనుకోండి ఆ సేవ యొక్క పుణ్యం మీకు జమ అవుతుంది. పడిపోయినవారిని లేవనెత్తటం పుణ్యం అని అంటారు. సంబంధ సంప్రదింపుల్లో కూడా సేవ చేయటం సత్యమైన సేవాధారి యొక్క కర్తవ్యం. సేవ లభిస్తే లేదా సేవ ఇస్తే సేవ చేయటం కాదు, స్వయం మనసా, వాచా, కర్మణా, సంబంధ సంప్రదింపుల ద్వారా సేవ స్వతహాగా జరుగుతూ ఉండాలి. కొన్నిసార్లు బాప్‌దాదా చూశారు, కొంతమంది పిల్లల స్వభావ సంస్కారం ఎలా ఉండాలో అలా ఉండదు కానీ వీరు ఇలాగే ఉంటారు, వీరు మారరు, వీరికి సేవ చేయటం వలన సమయం వ్యర్ధం... ఇలాంటి సంకల్పాలు చేయటం యదార్ధమా? మేము ప్రకృతిని కూడా సతోప్రదానంగా చేసేవాళ్ళం అని మీరు అనుకుంటారు కానీ వీరు మనుష్యాత్మ, బ్రాహ్మణులుగా పిలవబడుతున్నారు కానీ సంస్కారానికి వశమై ఉన్నారు. ప్రకృతిని మార్చేస్తాం అని శపధం చేస్తున్నారు మీరు. అది ప్రకృతి అయితే, వీరు పురుషులు అంటే ఆత్మ, మీ సంబంధంలో ఉన్నారు. సత్యమైన సేవాధారులు తమ సేవ యొక్క పుణ్యఖాతాను జమ చేసుకునే శుభ భావన తప్పక పెట్టుకుంటారు. వీరు ఇలాగే ఉంటారు, వీరు మారలేరు ఇది శుభభావన కాదు, సూక్ష్మ అసహ్య భావన. వారు ఎలా ఉన్నా కానీ మీ సోదరుడు లేదా సోదరి కదా! నా బాబా అని అంటున్నారు కదా! సత్యమైన సేవాధారులు శుభ భావన ద్వారా కూడా సేవలో పుణ్యాన్ని సంపాదించుకుంటారు. పడిపోయినవారిని పడిపోనివ్వ కూడదు, లేవదీయాలి, సహయోగం ఇవ్వాలి, ఇటువంటి వారినే సత్యమైన సేవాధారి, పుణ్యాత్మ అని అంటారు. ఇంతగా సేవ యొక్క ఉత్సాహ ఉల్లాసాలు ఉన్నాయా అని మీరు పరిశీలించుకోండి. అటువంటి వారినే అనుభవం యొక్క అధికారులు అని అంటారు. కనుక అనుభవీమూర్తులుగా అవ్వండి, అనుభవం యొక్క అధికారాన్ని కార్యంలో ఉపయోగించండి. బాప్‌దాదా ఇప్పుడు ఇదే కోరుకుంటున్నారు. ఎవరైతే నాలుగు సబ్జక్టులలో స్వయం అనుభవీమూర్తిగా అయ్యి, అనుభవం యొక్క అధికారాన్ని కార్యంలో ఉపయోగిస్తారో, ఏదైతే లోపల ఉందో దానిని సంపన్నం

Created by Universal Document Converter

చేసుకుంటారో, స్వయంపై ఇంత ధ్యాస పెట్టుకుంటారో అటువంటి వారు చేతులెత్తండి. మనస్సు యొక్క చేతిని ఎత్తుతున్నారు కదా! శరీరం యొక్క చేతిని కాదు, మనస్సు యొక్క చేయి ఎత్తండి. ఎందుకంటే బాప్‌దాదా శివరాత్రికి రిజల్ట్ అడుగుతారు. ఎవరి ఏ లోపం యొక్క సంస్కారం కూడా మీ శుభ భావనను తగ్గించకూడదు. వారి సంస్కారం బలహీనమైనదే కానీ వారు ఎంత శక్తిశాలి అంటే మీ శుభ భావనను కూడా తగ్గించేస్తున్నారు. బ్రహ్మాబాబాకి బాధ్యత ఉన్నా కానీ అంతిమంలో శుభ భావన, శుభ కామన యొక్క మూడు మాటలను అందరికీ శిక్షణనిచ్చి వెళ్ళిపోయారు. గుర్తు ఉన్నాయి కదా! మూడు మాటలు గుర్తు ఉన్నాయి కదా! స్వయం కూడా నిరాకారి, నిర్వికారి, నిరహంకారి స్థితిలో అవ్యక్తమై పోయారు. ఎవరికీ కూడా కర్మభోగం యొక్క అనుభూతిని కలిగించలేదు. కర్మభోగం సమాప్తి అవుతూ ఉంది అని ఎవరైనా అర్థం చేసుకున్నారా? ఏమి అయిపోయారు? అవ్యక్తం అయిపోయారు. ఈవిధంగా బ్రహ్మాబాబా సమానంగా ఫరిస్తా భవ! యొక్క వరదానాన్ని బాబా ఏదైతే చేసి చూపించారో ఆవిధంగా తండ్రిని అనుసరించండి. బ్రహ్మాబాబాపై ప్రేమ ఉంది, సాకారంలో చూడలేదు కానీ అవ్యక్త తండ్రి రూపంలో అందరికీ స్నేహం ఉంది. బాప్‌దాదాలు ఇద్దరిపై స్నేహం అనే సబ్జెక్టులో అందరూ పాస్ అయిపోయారు. స్నేహమే మిమ్మల్ని నడిపిస్తుంది. మీరందరు ఎందుకు వచ్చారు? ఏ విమానంలో వచ్చారు? స్నేహం అనే విమానంలో వచ్చారు. కనుక బాప్‌దాదాకి కూడా చివరి బిడ్డపై కూడా ప్రేమ ఉంది. ఎలా ఉన్నా కానీ ప్రేమలో పాస్ అయిపోయారు. ఎందుకంటే బాబాకి ప్రతి ఒక్క బిడ్డపై మనస్పూర్వక ప్రేమ ఉంటుంది. వారు ఎలా ఉన్నా కానీ నా వారు. నా బాబా అని మీరు ఎలా అంటారో బాబా కూడా ఏమంటారు? నా పిల్లలు. ఇలా పరివారంలో పరస్పరంలో శుభ భావన పెట్టుకోవటం అవసరం. స్వభావాన్ని చూడకండి. భావ స్వబావాలు ఉన్నాయి అని బాప్‌దాదాకి తెలుసు కానీ భావ స్వభావాలు ప్రేమను తగ్గించకూడదు, సంబంధాన్ని సమాప్తి చేయకూడదు, కార్యంలో సఫలతను తగ్గించకూడదు. ఇది సరైనది కాదు. అందరూ పరివారం, ఎటువంటి పరివారం! ప్రభు పరివారం, పరమాత్మ పరివారం ఈ పరివారంలో ఏ కారణంగానైనా ప్రేమ తగ్గకూడదు. ఇలా ఉందా? ప్రేమ లోటుగా ఉందా? ప్రేమ అంటే శుభ భావన తప్పకుండా ఉండాలి. ఎలా ఉన్నా కానీ పరమాత్మ పరివారం. నేను ప్రభు పరివారంలో ఉన్నాను అని భావిస్తున్నారు. పరివారం అంటే ప్రేమ, పరివారంలో ప్రేమ లేకపోతే అది పరివారం కాదు. కనుక ఈరోజు ఏ పాఠం చదువుకున్నారు? ఏమి పక్కా చేసుకున్నారు? ప్రతి ఆత్మ పట్ల శుభ భావన, శుభ భావం. పరమాత్మ పరివారం ఒకే ఒక్క సమయంలో ఉంటుంది. పరమాత్మకి తప్ప ఇంత పెద్ద పరివారం ఎవరికీ ఉండరు కనుక పరిశీలించుకోండి, ఎందుకంటే ఇది కూడా పురుషార్థంలో విఘ్నం వేస్తుంది. విఘ్నముక్తులుగా అయినప్పుడు అనుభవీయై అనుభవం యొక్క అధికారంతో అందరినీ అనుభవీగా చేస్తారు.

ఈరోజు మొదటిసారిగా వచ్చిన వారు లేచి నిల్చున్నారు. చేతులూపండి. మొదటిసారిగా వచ్చిన వారికి బాప్‌దాదా విశేషంగా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎందుకంటే బాగా ఆలస్యంగా కాకుండా, ఆలస్యంగానైనా వచ్చేశారు. ఆలస్యంగా వచ్చినా కానీ తీవ్రపురుషార్థం అనగా ఎగిరే కళ యొక్క పురుషార్థం చేసి ముందుకి వెళ్ళాలనుకుంటే వెళ్ళగలరు. మొదటిసారిగా వచ్చినవారికి బాప్‌దాదా ఇదే శుభవార్త చెప్తున్నారు. కానీ తీవ్ర పురుషార్థం చేయాలి. సాధారణ పురుషార్థం

Created by Universal Document Converter

కాదు. ప్రతిసారి కొత్తగా వచ్చిన వారిని చూసి సంతోషిస్తారు. వచ్చిన మీ అందరినీ చూసి పరివారమంతా సంతోషిస్తున్నారు. వచ్చేశారు కనుక ఎంతోకొంత వారసత్వానికి అధికారులుగా అవుతారు. కనుక తప్పిపోయిన పిల్లలూ! రండి, రండి అని బాప్‌దాదా అంటారు. మంచిది, కూర్చోండి.

నలువైపుల ఉన్న పిల్లలను చూసి బాప్‌దాదా ఓహో పిల్లలూ! ఓహో!! అనే పాట పాడుతున్నారు. ప్రతి ఒక్క బిడ్డ యొక్క మనస్సులో తండ్రి మరియు తండ్రి యొక్క మనస్సులో ప్రతి బిడ్డ ఉన్నారు. అందరి స్థానం మధువనమే అందువలన మధువనానికి పరుగు పరుగున వచ్చేస్తారు. బాబాకి ఏదైతే ఆశ ఉందో అది ఇప్పుడు త్వరత్వరగా పూర్తి చేయాలి. నాలుగు సబ్జక్టులలో అనుభవీ స్వరూపంగా అవ్వవలసిందే, దేశ విదేశాలలోని నలువైపుల పిల్లలందరు ఇక్కడ కూర్చోవటం బాప్‌దాదా చూస్తున్నారు. అందరు బాబాని చూస్తూ హర్షిస్తున్నారు. ఈ సాధనాలు, ఈ విజ్ఞానం ఇప్పుడే ఉన్నతిలోకి వెళ్తూ ఉన్నాయి. ప్రాపంచిక కొత్త కొత్త అవిష్కరణలు చేస్తున్నారు. కానీ మీకు ఉపయోగపడే ఈ సాధనాలను చాలా బాగా కనిపెడుతున్నారు. దూరంగా ఉన్నా కానీ తోడుగా ఉన్నారు. ఈ సాధనాలు తయారుచేశారు కనుక వైజ్ఞానికులకు కూడా శుభాకాంక్షలు, మంచిది. పిల్లలందరికీ చాలా చాలా మనస్పూర్వక ప్రియస్మృతులు స్వీకరించండి మరియు విశేషంగా అటువంటి విశేష పిల్లలకు నమస్తే.

## శివుని జన్మదినోత్సవమున క్రోధమనే జిల్లేడు పువ్వుని బాప్‌దాదాకి అర్పణ చేసి దర్పణంగా అవ్వండి, పవిత్ర ప్రవృత్తి యొక్క ప్రత్యక్ష రుజువు ద్వారా ప్రత్యక్షతను సమీపంగా తీసుకురండి .....11-02-10

ఈరోజు పిల్లలందరు ఎదురుగా కూర్చున్నారు మరియు దేశ విదేశాలలో ఉన్న నలువైపుల పిల్లలు చాలా సంతోషంతో బాబా యొక్క మరియు మీ యొక్క జన్మదినోత్సవాన్ని జరుకునేటందుకు శుభాకాంక్షలు ఇస్తున్నారు. మీరు ఎదురుగా కూర్చున్నారు కానీ దూరదూరాల నుండి విజ్ఞాన సాధనాల ద్వారా పిల్లలందరు చాలా సంతోషంతో హృదయపూర్వక శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఇక్కడికి వచ్చిన మీరందరు బాబా యొక్క జన్మదినోత్సవాన్ని జరుపుకునేటందుకు వచ్చారా లేక మీది కూడా జరుపుకునేటందుకు వచ్చారా? ఎందుకంటే ఈ జయంతి విచిత్ర జయంతి. ఎందుకు విచిత్రం? తండ్రి మరియు పిల్లలది ఒకటే. కల్పమంతటిలో ఇటువంటి జయంతి ఉండనే ఉండదు. కల్పమంతా తిరిగి రండి. ఇది విచిత్ర జయంతి. కనుక బాప్‌దాదా పిల్లలందరినీ అడుగుతున్నారు – మీరందరు బాబాకి శుభాకాంక్షలు ఇచ్చేటందుకు వచ్చారా లేదా బాబా నుండి శుభాకాంక్షలు తీసుకునేటందుకు వచ్చారా? బాప్‌దాదా ఒంటరిగా ఏమీ చేయరు ఎందుకంటే జన్మతోనే యజ్ఞాన్ని రచించారు. మరయితే యజ్ఞానికి బ్రాహ్మణులు కావాలి కదా అందువలన బాబాతో పాటు మీరు కూడా జన్మించారు. దీనికి స్మృతిచిహ్నంగా భక్తిలో శివరాత్రి జరుపుకుంటారు. దాంతో పాటు సాలిగ్రామాలను కూడా పూజిస్తారు. కనుక ఈ జయంతి విచిత్ర జయంతి, అందుకే ఈ జయంతిని వజ్రతుల్య జయంతి అని అంటారు. బాప్‌దాదా పిల్లలందరికీ కోటానుకోట్ల చేతుల హారం

Created by Universal Document Converter

మధ్యలో కోటానుకోట్ల రెట్లు శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఇది కూడా తండ్రి మరియు పిల్లల యొక్క హృదయపూర్వక ప్రేమకి గుర్తు. బాప్‌దాదా పిల్లలతో ప్రతిజ్ఞ చేశారు, వెంటే ఉంటాను, వెంటే వెళ్తాను అని. భోళా పిల్లలు కూడా బాబాతో ప్రతిజ్ఞ చేశారు కదా - సంగమయుగంలో వెంటే ఉంటాం, వెంటే ఉండాలి కూడా, విశ్వ సేవ కూడా కలిసే చేయాలి. ఉండటం కూడా కలిసే మరియు ఎగరటం కూడా కలిసే. వెంటే ఉంటాం, వెంటే వెళ్తాం మరియు బ్రహ్మాబాబాతో పాటే విశ్వరాజ్యం చేస్తాం. ఇది మీ ప్రతిజ్ఞ కదా? పక్కా ప్రతిజ్ఞయేనా? ఈ శివజయంతి యొక్క విశేషత ఇదే.

బాప్‌దాదా అమృతవేళ నుండి చూశారు, భిన్న భిన్న స్థానాల యొక్క పిల్లలు చాలా సంతోషంతో శుభాకాంక్షలు, అభినందనలు పంపిస్తున్నారు, మీరయితే ఇప్పుడు సన్ముఖంగా శుభాకాంక్షలు ఇస్తున్నారు మరియు తీసుకుంటున్నారు కూడా. ఇవ్వటం మరియు తీసుకోవటం రెండూ కలిసే. భగవంతుని పిల్లలు ఎంత భాగ్యవంతులు! సన్ముఖంగా జన్మదినోత్సవం జరుపుకుంటున్నారు. అందరి ముఖం సంతోషంతో ఎగిరిపోతున్నట్లు కనిపిస్తుంది. ఒకవైపు బాప్‌దాదా పిల్లల యొక్క భాగ్యాన్ని చూస్తున్నారు మరియు రెండవ వైపు భక్తులను కూడా చూస్తున్నారు. వారు ఇప్పటి వరకు కూడా పిలుస్తూనే ఉన్నారు కానీ మీరు భగవంతునితో జరుపుకుంటున్నారు. బాప్‌దాదా చూశారు భక్తుల యొక్క అనుభూతి కూడా తక్కువేమీ కాదు. మీరు ప్రత్యక్షంగా చేస్తున్నది వారు స్మృతిచిహ్న రూపంలో ఎంతో మంచి విధితో జరుపుకుంటున్నారు. మీరు వ్రతం తీసుకున్నారు దానికి వారు కూడా వ్రతం పెట్టుకునే స్మృతిచిహ్నాన్ని తయారుచేశారు. వారు ఒకరోజు లేదా కొంచెం సమయానికి వ్రతం పెట్టుకుంటారు కానీ మీరు ఏ వ్రతం పెట్టుకున్నారు? అందరూ బాబా ముందు వ్రతం తీసుకుంటాం అని మాట ఇచ్చారు కదా! మీరు బాబా ముందు సంతోషంతో వ్రతం తీసుకున్నారు - బాబా మేము ఈ జన్మంతా, బ్రాహ్మణ జన్మ గురించి వ్రతాన్ని ధారణ చేస్తాం అని వ్రతం తీసుకున్నారు కదా! ఏ వ్రతం తీసుకున్నారు? పవిత్రత యొక్క వ్రతం. ఒక జన్మకి వ్రతం తీసుకున్నారు కానీ ఈ ఒక్క జన్మ యొక్క పవిత్రత 21 జన్మలకు వస్తుంది. వారు కొంచెం సమయానికి ఆహార పానీయాల వ్రతం, జాగరణ చేస్తారు. కానీ మీ యొక్క ఈ జన్మ యొక్క జాగరణతో అంధకారం నుండి వెలుగులోకి వచ్చేశారు మరియు ఈ జాగరణ కూడా 21జన్మలు వెంట వస్తుంది. మీ జాగరణతో విశ్వం జాగృతి జ్యోతిగా ఉంటుంది, ఇటువంటి జాగరణ విశ్వంలో ఎవరైనా చేశారా? ఏ దు:ఖం, అశాంతి యొక్క అంధకారం ఉండదు. అయితే చెప్పండి, మీరు విశ్వం అంతటినీ అంధకారం నుండి వెలుగులోకి తీసుకువచ్చారు. ఈ బేహద్ వ్రతం ఇష్టమనిపిస్తుందా? కష్టమని పించటం లేదు కదా? సహజమా లేక కష్టమా? సహజంగా అనిపిస్తుంది. సహజంగా అనిపించేవారు చేతులెత్తండి. అప్పుడప్పుడు కష్టమనిపించటం లేదా? ఎప్పుడైనా అనిపిస్తుందా? లేదు. ఎందుకంటే మీకు తెలుసు, పవిత్రత మా జన్మసిద్ధ అధికారం అందువలన పవిత్రత అంటే కేవలం బ్రహ్మాచర్యమే కాదు, మనసా, వాచా, కర్మణా, సంబంధ సంప్రదింపులలో కూడా పవిత్రత ఉండాలి. పవిత్రతా సంస్కారాన్ని సహజంగా ధారణ చేసేవారు. పవిత్రత గురించి సంకల్పం చేశారు కానీ ఇప్పుడు సమయానుసారం బాప్‌దాదా సమయం గురించి హెచ్చరిస్తున్నారు. ధైర్యం పెట్టుకుని, మీ స్వధర్మం అనుకుని పవిత్రతా వ్రతాన్ని ఎలాగైతే ధారణ చేశారో అదేవిధంగా రెండవ భూతం క్రోధం, దీని గురించి కూడా [illegible]. ఈరోజు

Created by Universal Document Converter

బాప్‌దాదా అడుగుతున్నారు – ఒక మహాభూతం గురించి వ్రతం తీసుకుని వృత్తిని మార్చుకున్నారు కానీ రెండవ భూతం క్రోధంపై కూడా విజయం పొందాలని సంకల్పం చేశారా లేక రెండవ వికారం కదా అని వదిలేశారా? క్రోధం అనేది అందరి సంబంధంలో వస్తుంది. జన్మదినోత్సవం జరుపుకునేటప్పుడు బహుమతి ఇస్తారు కదా కనుక బాప్‌దాదా ఈరోజు మీ నుండి కోరుకునేది ఏమిటంటే ధైర్యం మరియు బాబా యొక్క సహాయంతో మొదటి వికారంపై ఎక్కువమంది విజయాన్ని పొంది నడుస్తున్నారు అదేవిధంగా క్రోధంపై కూడా విజయం సాధించగలరా? ఎందుకంటే ఏ భూతం అయినా అలజడి చేస్తుంది, క్రోధమనే భూతం ఇతరుల సంబంధంలో వస్తుంది. సంప్రదింపుల్లో వస్తుంది. మీ మనస్సులో కూడా క్రోధం వచ్చినప్పుడు ఆ క్రోధంతో స్వయం కూడా నిస్సహాయంగా అయిపోతారు. తండ్రి యొక్క జన్మదినోత్సవాన్ని జరుపుకునే టందుకు వచ్చారు కనుక ఈరోజు బాప్‌దాదా దేశీయులు, విదేశీయులు మొత్తం పిల్లలందరిచే క్రోధాన్ని బహుమతిగా తీసుకోవాలను కుంటున్నారు. ఇది జరుగుతుందా? జరుగుతుందా? ఈరోజు బాబాకి మేము ఈ బహుమతిని ఇవ్వగలం అని అంటారా, మనస్సులో, స్వప్నంలో కూడా రాకూడదు, ఇలా సంకల్పం చేసుకుని ధైర్యంతో ముందుకి వెళ్ళే శక్తి ఉందా? ఉందా? చేస్తాం మరియు బాబా నుండి బహుమతి తీసుకుంటాం అని బాబాతో ధైర్యంగా సంకల్పం చేయగలరా? బహుమతి ఇవ్వండి మరియు బహుమతి తీస్కోండి. క్రోధంపై విజయం పొందితే ఇతర వాటిని కూడా జయించగల ధైర్యం వస్తుంది. మేము ఈ బహుమతిని బాబాకి ఇచ్చి, బాబా నుండి బహుమతి తీసుకుంటాం అనేవారు చేతులెత్తండి. మంచిది, జెండాలు ఊపుతున్నారు. కుమారీలు కూడా ఊపుతున్నారు, చూడండి. పిల్లల ధైర్యం చూసి బాప్‌దాదాకి చాలా మంచిగా అనిపిస్తుంది. మీరు దృశ్యాన్ని చూస్తున్నారు కదా! మరలా చేతులెత్తండి, ఫోటో తీయండి. అందరికీ ఫోటో తీయండి. ఈ ధైర్యానికి బాప్‌దాదా మీకు రోజూ అమృతవేళ బాబాని కలుసుకున్నప్పుడు విశేషంగా అనుభవీ ఆత్మగా సహజంగా అవ్వాలని శుభాకాంక్షలు ఇస్తారు. ఎందుకంటే ప్రజలు కూడా చూస్తారు – ఇంతమంది తమ తమ స్థానాలలో ఉంటూ, ఇంతమంది ఉంటూ కూడా, కలిసి ఉంటూ, ప్రవృత్తిని సంభాళిస్తూ, ఇల్లు వాకిలి వదిలి వెళ్ళలేదు కానీ పవిత్ర ప్రవృత్తిని తయారుచేసుకున్నారు అని అనుకుంటారు, అప్పుడు ఏమవుతుంది? ఆత్మలందరు క్యూలో ఉండాలని మీ అందరిలో శుభ భావన ఉంది కదా, ఆ క్యూ కనిపిస్తుంది. ఎందుకంటే క్రోధం అనేది ప్రత్యక్షంగా కనబడిపోతుంది. మీరు కేవలం పవిత్రత గురించి చెప్పటమే కాదు పవిత్రంగా ఉండి చూపిస్తున్నారు అని ప్రత్యక్ష రుజువు చూసి అందరు ఆకర్షితం అయ్యి స్వతహాగానే వస్తారు. కానీ ఒక విషయం చెప్పనా? ఇంకా చెప్పనా? క్రోధం రావడానికి ఎక్కువగా కారణం ఏమిటంటే ఈర్ష్య, దాంతో పాటు ఏదైనా చూసి వ్యర్ధ సంకల్పాల బీజం కూడా క్రోధాన్ని తీసుకువస్తుంది. ఎందుకంటే వ్యర్ధ సంకల్పాలు అనేవి బీజం, ఈ బీజం ద్వారా క్రోధం కూడా ఉత్పన్నమ వుతుంది. దీనికి ఒక మాట నిమిత్తమవుతుంది, ఆ ఒక్క మాట యొక్క బీజాన్ని సమాప్తి చేశారంటే ఇది సహజం అయిపోతుంది. ఆ ఒక్క మాట ఏమిటంటే ఎందుకు? ఇది ఎందుకు? అది ఎందుకు అయ్యింది? ఇలా ఎందుకు చేశారు? మీరు ఎందుకు చేస్తున్నారు? ఇలా ఎందుకు అనే మాటకి చాలా వరుస ఉంటుంది. క్యూ అనే అక్షరాన్ని ఇంగ్లీషులో వ్రాస్తే అది ఎంత కష్టంగా వ్రాయవలసి ఉంటుంది! ఎ అనే అక్షరం ఎంత సులువుగా ఉంటుంది! కనుక ఈరోజు బాప్‌దాదా కోరుకునేది ఇదే – ఎందుకు అనే

Created by Universal Document Converter

మాటను సమాప్తి చేయండి. అప్పుడు త్వర త్వరగా బాబా ప్రత్యక్షం అయిపోవాలి, ప్రతి ఒక్కరి హృదయంలో బాబాపై స్నేహం అనే జెండా ఎగరాలి, ప్రతి ఒక్కరి మనస్సు మా బాబా వచ్చారు, మధురమైన బాబా వచ్చారు అని పాట పాడాలి అని మీ అందరి ఆశ ఏదైతే ఉందో అది పూర్తవుతుంది. త్వరత్వరగా అందరి హృదయంలో ప్రత్యక్షతా జెండా ఎగరాలి, ఇదే కోరుకుంటున్నారు కదా! అయితే ఎందుకు? ఏమిటి? ఏవిధంగా అవుతుంది? ఇలా ఏ, ఏ అనే భాషను సమాప్తి చేయండి, (హిందీలో ఎందుకు, ఏమిటి, ఏవిధంగా అనే మాటలు క్యై అనే అక్షరంతో మొదలవుతాయి, అందువలన క్యై, క్యై అనే భాషను సమాప్తి చేయండి ఒకవేళ అదే మాట్లాడాలనుకుంటే కమాల్ (అద్భుతం) అని అనండి) ఆదిలో పాకిస్థాన్‌లో ఉన్నప్పుడు బాప్‌దాదా పిల్లల కోసం స్కూల్ పెట్టారు, అప్పుడు జగదాంబ ఎందుకు, ఏమిటి ఇలాంటి భాష మాట్లాడకండి అని పిల్లలకు చెప్పేవారు. ఇలా ప్రతి దానికి ఎందుకు, ఏమిటి అని ఎవరు అంటారు? అలా అనటం ఇష్టమనిపిస్తుందా? ఇప్పుడు ఎందుకు, ఎందుకు అనే క్యూ పెట్టకండి. అలాగే, చాలా మంచిది, మనం కలిసి చేద్దాం, ఎగురుదాం ఇలాంటి భాష మాట్లాడండి. బాష పరివర్తన అవుతుందా? ఎందుకు, ఎందుకు అనే క్యూను వదిలేస్తే ఆ క్యూ వస్తుంది.

శివునిపై జిల్లేడు పూలు వేస్తారు, ఈరోజు శివరాత్రి జరుపుకుంటున్నారు, శివుని జన్మదినోత్సవం జరుపుకుంటున్నారు కనుక ఈరోజు క్రోధం అనే జిల్లేడు పూవుని బాప్‌దాదాకి అర్పించండి, అప్పుడు మీరు దర్పణంగా అయిపోతారు. ఇష్టమే కదా! మంచిది. మరలా హోలీకి బాప్‌దాదా వస్తారు, అప్పుడు ఫలితం అడుగుతాను. అలసిపోవద్దు. చేయాల్సిందే అని నిశ్చయబుద్ధియై చేయండి. చేతులెత్తారు అంటే బాబాకి ఇచ్చేశారు అని అర్థం. ఇచ్చేశారు కదా! మరలా చేతులెత్తండి. దాదీలు చూస్తున్నారు, చూస్తున్నారా? చప్పట్లు కొట్టండి. ధైర్యాన్ని ఎప్పుడూ కోల్పోకూడదు. కొద్దిగా తక్కువైనా కానీ ఇక ముందు కొరకు ధైర్యం పెట్టుకుని ముందుకి వెళ్తూ ఉండాలి. బాప్‌దాదా కంబైండ్‌గా ఉన్నారు. బాబా మేము కంబైండ్‌గా ఉన్నాం అని అంటారు కదా! కనుక అటువంటి సమయంలో ఏది జరిగినా కానీ కంబైండ్‌గా ఉన్న బాబాని ఎదురుగా తెచ్చుకుని మరలా అర్పణ చేసేయండి. అందరూ నెంబర్‌వన్ అవ్వాలని బాప్‌దాదా అనుకుంటారు. ఇచ్చేసిన వస్తువు ఇక మీది కాదు, పరాయిది. చేతులెత్తారంటే ఇచ్చేశారు, ఇక మీది కాదు. ఒకవేళ సంకల్పంలోనైనా వచ్చిందంటే పరాయి వస్తువుని మీదిగా చేసుకున్నట్లు, ఇది తప్పుగా లెక్కించబడుతుంది. ఇచ్చేసిన వస్తువుని ఎప్పుడూ తిరిగి తీసుకోరు ఎందుకంటే అది మీది కాదు.

నలువైపుల తెర ద్వారా చూస్తున్నారు, అక్కడే కూర్చుని సంతోషంగా చూస్తున్నారు మరియు సంకల్పం కూడా చేస్తున్నారు, అప్పుడు మధువనం లేదా సెంటర్స్ అన్నీ ఏవిధంగా అయిపోతాయి? ఏవిధంగా అయిపోతాయి? సెంటర్స్ అన్నీ నిర్విఘ్న భవ! వరదానిగా అయిపోతాయి. ఇష్టమే కదా! ఇష్టమేనా? ఎందుకంటే ఇప్పుడు అకస్మాత్తుగా ఎటువంటి పరిస్థితులు రానున్నవంటే దు:ఖం అశాంతి కారణంగా మీ అందరికీ ఆత్మలపై దయ వస్తుంది, ఎందుకంటే మీరు పూర్వీకులు, పూజ్యులు కూడా. పూర్వీకులు ఏ ఆత్మ యొక్క దు:ఖాన్ని లేదా భంగపాటుని చూడలేరు. ఎవరితో ప్రేమ ఉంటుందో, ఎవరి పట్ల దయ ఉంటుందో వారి దు:ఖాన్ని చూడలేరు. సమయం మిమ్మల్ని పరివర్తన చేసే కంటే ముందుగా మీరు మీ పురుషార్థం యొక్క ప్రాప్తిని, ప్రాలబ్ధాన్ని ఇప్పటి నుండి అనుభవం చేస్కోండి. ఎందుకంటే మీకు నేర్పించేది సమయం కాదు, సమయం మీ టీచర్ కాదు.

Created by Universal Document Converter

అయితే హోలీకి ప్రతి ఒక్కరు మీ ఫలితాన్ని వ్రాయాలి కానీ విస్తారంగా వ్రాయకూడదు, చదవడానికి కూడా తీరిక ఉండదు, అందువలన ఓ.కె. అని వ్రాయండి చాలు. ఒకవేళ మీరు పురుషార్థం చేస్తున్నప్పుడు ఏదైనా జరిగితే ఓ.కె కి మధ్యలో గీత పెట్టండి (ఓ-కె), ఇది సులువు కదా! అన్ని కాగితాలను వ్యర్థం చేయకండి. ఎక్కువ సార్లు అంటే రెండు లేదా మూడు గీతలు పెట్టండి. ఇలా ఫలితాన్ని వ్రాసి హోలీకి ముందే మధువనం పంపండి. అందరూ కలిసి పంపినా పర్వాలేదు, టీచర్ పంపిస్తారు. ఆ తర్వాత బాప్‌దాదా దగ్గరకి ఫలితం చేరుతుంది. దీనిలో నెంబర్‌వన్ ఎవరు? ఆ తర్వాత బాప్‌దాదా మీకు కోటానుకోట్ల రెట్లు హృదయపూర్వక స్నేహాన్ని బహుమతిగా ఇస్తారు. మంచిది. బాప్‌దాదా అందరినీ అభ్యర్థులుగా చూడటంలేదు, బాబా యొక్క ఆశలను పూర్తి చేసే ఆశాదీపాల రూపంలో చూడాలనుకుంటున్నారు.

మధువనం వారు ఏమి చేస్తారు? మధువనం వారు చేతులెత్తండి. క్రింద పైన అంతా మధువనమే. పైన ఉండేవారు కూడా చేతులు పైకి ఎత్తండి, చేతులూపండి. మంచిది. మధువనం నెంబరు తీస్కోవాలి కదా! తీస్కోవాలి కదా! తీస్కోవాలా? ఎందుకంటే అందరూ మధువనాన్ని త్వరగా కాపీ చేస్తారు. మంచిది. ఈసారి మొదటిసారిగా వచ్చినవారు లేచి నిల్చోండి.

చాలామంది ఉన్నారు. మొదటిసారిగా వచ్చినవారికి బాప్‌దాదా అవకాశమిస్తున్నారు వేగంగా వెళ్ళండి మరియు మొదటకి రండి. మంచివారు, ధైర్యవంతులు మరియు బాబా కంబైండ్‌గా ఉన్నారు, కంబైండ్ శక్తి ద్వారా ఏది కావాలంటే అది చేయగలరు. ఏది వచ్చినా కానీ బాబాకి ఇచ్చేయండి. మీరు ఉపయోగించుకోకండి. చిన్న పిల్లలు ఉంటారు కదా, చిన్నపిల్లల్ని చూసి ఉంటారు, వారికి ఏ వస్తువైనా ఇష్టం కాకపోతే ఏమి చేస్తారు! నాకు వద్దు, మీరే తీస్కోండి అని అమ్మానాన్నలకు ఇచ్చేస్తారు, అలా మీరు ఇచ్చేయండి. బాబా సహాయకారి మరియు సదా సహాయకారిగా ఉంటారు. మొదటిసారిగా వచ్చిన వారికి మొదటిసారి వచ్చినందుకు కోటాను కోట్లరెట్లు శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. మీ చప్పట్లు దేశ విదేశాలలో అందరు చూస్తున్నారు. విజ్ఞానవారిది కూడా అద్భుతం కదా! దీనికి నిమిత్తమైన వారికి కూడా బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఈ సమయంలో మీకు ఈ సాధనాలు అవసరం అందుకే ఈ సమయంలో కొత్త కొత్త సాధనాలు కనిపెడుతున్నారు. భక్తులపై కూడా బాబాకి చాలా దయ కలుగుతుంది. చాలా శ్రమిస్తున్నారు. మీరు ప్రేమలో ఉంటున్నారు మరియు వారు శ్రమలో ఉంటున్నారు, మీరు శ్రమించనవసరం లేదు, ప్రేమలోనే ఉండండి. మంచిది. కూర్చోండి.

ఓంశాంతి మంత్రాన్ని శస్త్రంగా ఉపయోగించండి. ఎవరి దగ్గర శస్త్రాలు ఉంటాయో వారిని ధైర్యవంతులుగా భావిస్తారు. మిలట్రీ వారు ధైర్యంగా ఉంటారు కదా! మంచిది.

**కంబైండ్‌గా ఉండే నలువైపుల పిల్లలు చూస్తున్నారు, వింటున్నారు కూడా, విననివారు కూడా మురళి ద్వారా తర్వాత వింటారు కదా! కనుక నలువైపుల ఉన్న బాబా యొక్క స్నేహి, సహయోగి, మధురాతి మధురమైన, ప్రియాతి ప్రియమైన పిల్లలకు బాప్ దాదా కోటానుకోట్ల రెట్లు శుభాకాంక్షలు ఇస్తున్నారు, అభినందనలు ఇస్తున్నారు మరియు వెనువెంట త్వరత్వరగా ప్రత్యక్షతా జెండా ఎగరవేయాలనే సంకల్పాన్ని కూడా ఇస్తున్నారు. సమయం కోసం చూడకండి, సమయాన్ని టీచరుగా చేసుకోకూడదు, బాబా మీకు తండ్రి, టీచరు, సద్గురువు ఇలా మీ జగదాంబ చేశారు, రెండు మాటలతో నెంబరు తీసుకున్నారు. బాబా చెప్పటం మరియు జగదాంబ చేయటం ఇటువంటి**

Created by Universal Document Converter

తీవ్ర పురుషార్థం చేశారు మరియు నెంబరు తీసుకున్నారు. మీరందరు కూడా అంగీకరిస్తారు కదా, అయితే మీరు కూడా జగదాంబ మాతను అనుసరించండి. మంచిది. అందరికీ ప్రియస్మృతులు మరియు చాలా చాలా హృదయపూర్వక ఆశీర్వాదాలు స్వీకరించండి. తండ్రి తన పిల్లలను యజమాని రూపంలో చూస్తూ నమస్కరిస్తున్నారు.

## దేహాభిమానపు నేను – నేను అనే భావాన్ని కాల్చేసి పరమాత్మ సాంగత్యం యొక్క రంగుతో హోలీ జరుపుకోండి .....28-2-10

ఈరోజు పవిత్ర తండ్రి తన పవిత్ర పిల్లలతో హోలీ జరుపుకునేటందుకు వచ్చారు. నలువైపుల ఉన్న పిల్లలందరు దూరదూరాల నుండి స్నేహంలో, హృదయంలో ఇముడుతూ ఉన్నారు. బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లల మస్తకంలో భాగ్యసితార మెరుస్తున్నట్లుగా చూస్తున్నారు. ఇంత గొప్ప భాగ్యం కల్పమంతటిలో మరెవరికీ ఉండదు. ఈ సంగమయుగం యొక్క ప్రాప్తి ఆధారంగా పిల్లలైన మీరే ఎంత శ్రేష్ఠ పవిత్రంగా అవుతున్నారంటే భవిష్యత్తులో కూడా మీరు డబల్ పవిత్రం అవుతున్నారు. అంటే ఆత్మ కూడా పవిత్రం మరియు శరీరం కూడా పవిత్రం. కల్పమంతా తిరిగి చూడండి, ఏ ధర్మాత్మ కూడా డబల్ పవిత్రం కాలేదు. పిల్లలైన మీరు డబల్ పవిత్రంగా అవుతున్నారు మరియు డబల్ పవిత్రతకు గుర్తుగా డబల్ కిరీటధారులుగా అవుతున్నారు.

ఈరోజు అందరు హోలీ జరుపుకుంటారు కానీ మీరు ఈ సమయంలో డబల్ హోలీగా అవుతున్నారు. దానికి గుర్తుగా వారు హోలీ జరుపుకుంటున్నారు. మీ జీవితంలో అడుగడుగుకి ఉన్న మహత్యాన్నే ఉత్సవ రూపంలో జరుపుకుంటు న్నారు. మీరు ఈ సంగమయుగంలో ప్రతిరోజు, ప్రతి అడుగు ఉత్సాహ ఉల్లాసాలలో ఉంటున్నారు మీ యొక్క ఉత్సాహ ఉల్లాసాలకు గుర్తుగా ఉత్సవాన్ని జరుపు కుంటున్నారు. మీకు ఉత్సాహ ఉల్లాసాలు ఎందుకు ఉంటున్నాయి? ఎందుకంటే మీరు పరమాత్మ సాంగత్యం యొక్క రంగుతో హోలీ జరుపుకుం టున్నారు. మీ యొక్క ప్రతి అడుగుని ఇలా ఉత్సవ రూపంలో జరుపుకుంటున్నారు. హోలీకి మొదట కాలుస్తారు తర్వాత జరుపుకుంటారు. మీరు కూడా సంగమ యుగంలో మీ పాత స్వభావ సంస్కారాలను యోగాగ్నిలో కాలుస్తున్నారు ఎందుకంటే మీ పాత స్వభావ సంస్కారాలను కాల్చకుండా పరమాత్మ సాంగత్యమనే రంగు అంటుకోదు, పరమాత్మను కలుసుకోలేరు. మీరు యోగాగ్నిలో సంస్కారాలను కాల్చారు ఆ తర్వాత పరమాత్మ సాంగత్యమనే రంగుని రంగరించుకున్నారు. అందువలనే ఈరోజు కాలుస్తారు మరియు రంగులు కూడా చల్లుకుంటారు, మీ ఆధ్యాత్మిక రూపానికి స్థూల రూపాన్ని ఇచ్చేశారు. స్థూలంగా కాలుస్తారు, స్థూలంగా రంగులు జల్లుకుంటారు ఎందుకంటే ఇప్పుడు ఉన్నది దేహాభిమానం యొక్క వృత్తి. మీరు హోలీ (పవిత్రం)గా అవుతున్నారు వారు హోలీ జరుపుకుంటున్నారు. కల్పమంతటిలో ఎవరూ ఆధ్యాత్మిక హోలీని జరుపుకుని డబల్ పవిత్రంగా కాలేదు. మీరందరు ఎవరు ఎక్కడి నుండి వచ్చినా కానీ పరమాత్మ సాంగత్యమనే హోలీకి వచ్చారు. పరమాత్మ సాంగత్యంలో హోలీ జరుపుకునేటందుకు వచ్చారు. హోలీ అంటే జరిగిపోయిందేదో జరిగిపోయింది. డ్రామానుసారం గడిచిపోయిన దానిని (హో లీ) జరిగిపోయిందేదో జరిగిపోయింది అని అంటారు.

Created by Universal Document Converter

ఏ వ్యర్థ విషయాన్ని మనస్సులోకి తెచ్చుకోరు. అయిపోయింది కదా అనుకుంటారు, ఇలా హోలీ జరుపుకుంటూ ఉంటారు కదా! మీరందరు హోలీ అంటే పవిత్రంగా అయ్యే పురుషార్థం చేసి పవిత్రతను ధారణ చేశారు అందువలనే భవిష్యత్తులో మీయొక్క డబల్ పవిత్రతకు గుర్తుగా డబల్ కిరీటాన్ని చూపించారు.

ఈరోజు ప్రతి ఒక్క బిడ్డ ఏమి కాల్చి వెళ్తారు? బాప్‌దాదా జన్మదినోత్సవానికి క్రోధాన్ని బహుమతిగా ఇచ్చేయమని ఏదైతే హోమ్‌వర్క్ ఇచ్చారో దాని గురించి కొంతమంది పిల్లల యొక్క ఫలితం ఈరోజు బాప్‌దాదా దగ్గరకు చేరుకుంది. బాప్‌దాదా చూశారు – అక్కడక్కడ పిల్లలు దీనిపై ధ్యాస పెట్టారు. మీరందరు కూడా మీ ఫలితం మీరు చూసుకుని ఉంటారు. ఈరోజు ఇక్కడ కూర్చున్న వారందరు మీ మీ ఫలితాలను మీరు చూసుకున్నారా? ఎవరైతే క్రోధాన్ని అదుపు చేసుకున్నారో, సఫలత పొందారో వారు చేతులెత్తండి! సఫలతను ప్రాప్తింప చేసుకున్నారా! చేతులు పెద్దగా ఎత్తండి. టీచర్స్ చేతులెత్తండి, విదేశీయులు చేతులెత్తండి (అందరు ఎత్తారు) మంచిది, శుభాకాంక్షలు. అంటే మీరందరు మీపై మీరు ధైర్యం పెట్టుకున్నారు, ధైర్యానికి ఫలం ప్రాప్తిస్తుంది అని అనుభవం చేసుకున్నారు. ఇదే అనుభవాన్ని ఇక ముందు కూడా లక్ష్యంగా పెట్టుకుని మాటిమాటికి పరిశీలించుకుంటూ మరింత ముందుకి వెళ్ళాలను కుంటే అది సంభవమేనా? సంభవమేనా? ఇక ముందు కూడా అలా ఉండగలరా? అలాంటి వారు చేతులెత్తండి. మంచిది, మీ వల్ల అవుతుందా? టీచర్స్ అవుతుందా? పాండవులూ అవుతుందా? మంచిది. సంభవమౌతుంది కాదు, సంభవం అవ్వాల్సిందే. చప్పట్లు కొట్టండి. మంచిది. సంభవమే అని కాదు, సంభవం అవ్వవలసిందే, దీనికి చప్పట్లు కొట్టండి. మంచిది. ఇప్పుడు ఇంకా ఎక్కువ రోజులు అవ్వలేదు, ఈరోజు నుండి మూడు నెలలు అటెంక్షన్ పెట్టుకుని క్రోధం అనే టెంక్షన్‌ని సమాప్తి చేసుకోగలరా? చేసుకోగలరా? అలాంటి వారు చేతులెత్తండి. మంచిది. ఇది చాలామంచి శుభవార్త, ఎందుకు? క్రోధానికి కారణం ఏమిటి? క్రోధానికి బీజం ఏమిటి? మీరు సదా మీ భవిష్య స్వరూపాన్ని ఎదురుగా ఉంచుకోండి. మీ భవిష్య రూపం ఎంతగా అలంకరించబడి, హర్షితముఖంతో ఉంటుందో కదా! అలాగే బాప్‌దాదాను చూడండి, అందులోను బ్రహ్మాబాబాను ఎదురుగా తెచ్చుకోండి, ఎందుకు? శివతండ్రి అయితే నిరాకారుడు కానీ బ్రహ్మాబాబా మీవలె సాకార రూపధారి, మీ వలె భాద్యతా కిరీటధారి అయినా కానీ సదా నవ్వుతూ ఉండే ముఖంతో ఉన్నారు, సంతోషవంతమైన ముఖంతో ఉండేవారు ఎందుకంటే శరీరంతో ఉంటూ ఈ వికారాలపై విజయాన్ని పొంది మీ ముందు ఉదాహరణగా అయ్యారు. మీకు బ్రహ్మాబాబాకంటే ఎక్కువ భాద్యత ఉందా? బ్రహ్మాబాబా బాధ్యత ముందు మీ బాధ్యత పెద్దది కాదు. అంతిమం వరకు కర్మాతీతం యొక్క తరంగాలలో ఉంటూ అవ్యక్త ఫరిస్తాగా అయిపోయారు. ఇప్పుడు బాప్‌దాదాకి ఇచ్చేసిన బహుమతిని తిరిగి తీసుకోరు కదా! బాప్‌దాదా అనుకుంటున్నారు – కార్యవ్యవహారంలోకి వచ్చినప్పుడు అక్కడక్కడ అటువంటి పరిస్థితులు ఉంటాయి, కొంతమంది పిల్లలు ఫలితంలో వ్రాశారు మాట ఆవేశంగా వచ్చేస్తుంది, మానసికంగా ఆవేశం వచ్చేస్తుంది అని. కానీ అటువంటి విషయాలు ఎదురుగా వచ్చినప్పుడు కదా విజయీ అయ్యే అవకాశం లభిస్తుంది. విషయాల పని రావటం కానీ ఆ విషయాలకు అతీతమై విజయీ అవ్వటం మీ జ్ఞానం. ఇష్టమేనా? క్రోధానికి వీడ్కోలు ఇచ్చేస్తారా? సదాకాలికంగా ఇచ్చేస్తారా లేక మూడు నెలలకి ఇచ్చేస్తారా? ఎంత సమయం కొరకు ధైర్యం ఉంది? సదాకాలికంగా క్రోధజీతులుగా

Created by Universal Document Converter

అవ్వటం కష్టమేమీ కాదు, అవ్వవలసిందే అనేవారు చేతులెత్తండి. అవ్వవలసిందే. మంచిది. బాప్‌దాదా సంతోషిస్తున్నారు ఎందుకు? అంతిమ జన్మలో కూడా మీ మహిమ ఏమని పాడుతున్నారు? మీ దేవతా రూపం ముందు సర్వ గుణ సంపన్నులు, సంపూర్ణ నిర్వికారి అని పాడతారు కదా! మీరు ఇప్పుడు సంగమయుగంలో ఆవిధంగా తయారైన దాని యొక్క మహిమయే అది. బాప్‌దాదా హృదయంలో ఒక విశేష ఆశ ఉంది, చెప్ప మంటారా? చెప్పమంటారా, చేతులూపండి. బాప్‌దాదా ఇప్పటి నుండి, ఇప్పటి నుండే తన పిల్లలు ప్రతి ఒక్కరినీ సదా వికసించి ఉన్న గులాబీ పుష్పంగా చూడాలనుకుంటున్నారు. అదృష్టవంతులుగా మరియు సంతోషవంతమైన ముఖంతో చూడాలను కుంటున్నారు. విషయాల పని రావటం, ఇది కూడా అర్థం చేస్కోండి. విషయాలు వస్తాయి కానీ మీ లక్ష్యాన్ని లక్షణాలలోకి తీసుకురావాలి, భయపడకూడదు. ఇప్పుడు అంటున్నారు కదా–బ్రహ్మాకుమారీలు పవిత్రతా పాఠాన్ని బాగా చదివిస్తారు అని, అలాగే బ్రహ్మాకుమారీలు క్రోధ ముక్తులుగా కూడా చేస్తారు అని ప్రసిద్ధమవ్వాలి. ఎందుకంటే క్రోధం నుండి ముక్తులవ్వాలని అందరు కోరుకుంటున్నారు. క్రోధంలో పెనుగులాట ఉంటుంది కదా, పెనుగులాట వస్తుంది అందుకే అందరు ముక్తులవ్వాలనుకుంటారు కానీ వారికి విధి రావటం లేదు. ఎలాగైతే పవిత్రంగా అవ్వటం అసంభవం అనుకునేవారు కానీ ఇప్పుడు మీరందరు అనుభవం ఆధారంగా ఉండగలం అని అనుకుంటున్నారు. అదేవిధంగా ఇప్పుడు ఈ సంవత్సరం క్రోధజీత్‌లుగా కూడా అవ్వవచ్చు, కష్టమేమీ కాదు అనే అలను వ్యాపింపచేయండి. ఇటువంటి ఉదాహరణ యొక్క అనుభవాన్ని ప్రత్యక్షంలోకి వేదికపైకి తీసుకురండి. బాప్‌దాదా చూశారు, చాలామంది పిల్లలు కర్మ చేస్తూ కూడా క్రోదజీత్‌లుగా అయ్యారు. ఇలా ఉదాహరణగా మీ బ్రాహ్మణ పరివారంలోనే అయ్యారు. అయితే ఈ సంవత్సరం ఏమి చేస్తారు? హోలీ జరుపుకునేటందుకు వచ్చారు కదా! అయితే హోలీకి ఏమి చేస్తారు? కాలుస్తారు కదా! అయితే ఈరోజు మీరు ఏమి కాలుస్తారు? క్రోధం గురించి అయితే చేసేశారు, దీనిని పక్కా చేసుకుంటారు కానీ బాప్‌దాదా చూశారు, పెనుగులాటలోకి రావడానికి కారణం దేహాభిమానపు నేను అనే మాట. నేను ఆత్మను ఇది కూడా నేను అనే మాటయే కానీ దేహాభిమానం యొక్క నేను అనే మాట అభిమానంతో కూడినదై ఉంటుంది. అవమానం యొక్క నేను, బలహీనత యొక్క నేను ఇవి క్రిందకి పడేస్తాయి. ఈరోజు క్రోధజీత్‌గా అవ్వటంలో ముందుకి వెళ్ళేటందుకు దేహాభిమానపు నేను అనే దానిని యోగాగ్నిలో కాల్చేయండి. నేను నేను అనే అనేక రకాల భావాలను కాల్చేయండి మరియు నేను ఒక ఆత్మను అనే ఒక్క దానిని పక్కా చేస్కోండి. మిగిలిన నేను అనే వాటన్నింటినీ ఈరోజు యోగాగ్నిలో కాల్చేసి వెళ్ళండి. నేను అనే భావాలు అనేకం. అయితే ఈరోజు కాల్చే హోలీని జరుపుకుంటారు. ఎందుకంటే క్రోధానికి కారణం పెనుగులాట చాలా ఉంటుంది. కనుక నేను అనే దానిని కాల్చేయాలి అని ఈరోజు మీలో సంకల్పం చేసుకోండి. కాల్చేయాలి ఎందుకంటే ఇది కూడా భారమే కదా! కనుక రైల్లో వెళ్ళండి లేదా విమానంలో వెళ్ళండి కానీ దీనిని కాల్చేసి వెళ్ళండి. కాల్చగలరా? ధైర్యవంతులైన పిల్లలకు సహాయం చేసే తండ్రి మీ వెంట ఉన్నారు కనుక విజయం కూడా మీ వెంటే. నేను విజయీగా అవ్వవలసిందే అని అనుకునేవారు చేతులెత్తండి. తయారవ్వ వలసిందే, మంచిది. ఈరోజు వచ్చిన వి.ఐ.పిలు కూడా చేతులెత్తు తున్నారు. వి.ఐ.పిలు అందరూ లేవండి, లేచి నిల్చోండి. చేతులు ఎత్తుతున్నారు. చప్పట్లు కొట్టండి. విజయీగా అవుతారా? చూడండి. ఎవరైతే విజయీగా అవుతారో

Created by Universal Document Converter

అటువంటి వారికి ఒకొక్కరికీ మాలను వేస్తున్నారు. శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. మంచిది. వచ్చిన ఈ వి.ఐ.పిలు ధైర్యవంతులు అందువలనే బాప్‌దాదా వరదానం ఇస్తున్నారు. ఈ సమయంలో మీరు ఏ కార్యంలో వి.ఐ.పి అయినా కానీ మిమ్మల్ని పిల్లలు అనే అంటారు. బాప్‌దాదా ఈ వరదానం ఇస్తున్నారు, గ్యారంటీ ఇస్తున్నారు - మీరు 21 జన్మలు వి.ఐ.పిగా అవుతారు. ఎలక్షన్, సెలక్షన్ అక్కడ ఉండవు. ఇప్పుడు అందరూ ఒక విషయాన్ని విస్మరించకూడదు, ఎలాగైతే ఇప్పుడు సంబంధ సంప్రదింపుల్లోకి వచ్చారో అలాగే ఈ బ్రాహ్మణ పరివారం యొక్క సంబంధాన్ని వదలకూడదు. ఎంత సంబంధం పెట్టుకుంటారో అంతగా బంధం గట్టిపడుతుంది మరియు బాబా యొక్క వరదానం పొందే తీరుతారు. సంబంధం పెట్టుకోవటానికి అంగీకారమేనా? చేతులెత్తండి. మంచిది.(బాప్‌దాదా పూలమాలను ఎగురవేశారు) ఈ మాలను మీరందరు ధరించండి.

మీరందరు కొత్తపిల్లలు, సత్యమైన బంగారంలాంటి పిల్లలు, సదా బాబా యొక్క ఆజ్ఞాకారులు కదా! కనుక ఈరోజు నేను అనే దానిని కాల్చే వెళ్ళాలి. మొదటిసారిగా వచ్చిన వారు నిల్చోండి. మంచిది. మొదటిసారి వచ్చిన పిల్లలకు మొదటిసారిగా వచ్చినందుకు బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎలాగైతే ఇప్పుడు మొదటిసారిగా వచ్చారో అలాగే మొదటి నెంబరులోకి, మొదటి తరగతిలోకి రావాలి. మొదటి నెంబరు అయితే నిర్ణయం అయిపోయింది కనుక మొదటి తరగతిలోకి వస్తారు. ఈ ధైర్యం ఉందా? ధైర్యం ఉన్నవారు చేతులెత్తండి. ఆలోచించుకుని ఎత్తండి. మంచిది, మేము చివర్లో వచ్చాం కానీ వేగంగా వెళ్తాం అనే లక్ష్యం పెట్టుకోండి. ఎందుకంటే సమయంపై నమ్మకం లేదు. కనుక తీవ్ర పురుషార్థియై ఏది చేయాలో అది చేయండి. చాలాకాలం యొక్క పురుషార్థాన్ని మీరు తక్కువ సమయంలో పూర్తి చేయాలి. అయితే ధైర్యం ఉందా? చేతులెత్తండి. మీకు ఫోటో తీస్తున్నారు, చూడండి. ఇటువంటి ధైర్యవంతులకు బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు - ధైర్యం మీది సహాయం బాబాది, ధైర్యాన్ని కోల్పోకూడదు. మీ భాగ్యసితారను సదా మెరిసేలా చేసుకుంటూ ఉండాలి ఎందుకంటే ఈ జన్మ యొక్క తీవ్ర పురుషార్థం అనేక జన్మలకు భాగ్యాన్ని తయారు చేసేది అందువలన ధైర్యాన్ని ఎప్పుడూ కోల్పో కూడదు. విషయాలు వస్తాయి కానీ విషయం మహావీర్ కాదు, మీరు సర్వశక్తివంతుని పిల్లలు, మీ ఎదురుగా ఆ విషయం ఎంతటిది! విషయం వస్తుంది మరియు వెళ్ళిపోతుంది, వెళ్ళిపోయే విషయం వెనుక పడి మీ అదృష్టాన్ని పోగొట్టుకోకూడదు. మంచిది, కూర్చోండి.

అందరికీ బాప్‌దాదా స్నేహంతో శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఏ విషయం గురించి? ధైర్యం పెట్టుకున్నారు, ప్రతి ఒక్కరు ధైర్యంతో సంకల్పం చేశారు, బాప్‌దాదాకి సంతోషంగా ఉంది. హోలీ జరుపుకున్నారా? పరమాత్మ సాంగత్యమనే రంగుతో హోలీ జరుపుకున్నారు. కాల్చారు కూడా మరియు జరుపుకున్నారు కూడా. ఇప్పుడు బాప్‌దాదా పిల్లలందరిచే ఒక వ్యాయామం చేయించాలను కుంటున్నారు. నలువైపుల పరిస్థితులు ఉన్నాయి, ఒకొక్క చోట ఒకొక్క పరిస్థితి, ఇలా నలువైపుల ఉన్న పరిస్థితుల మధ్య మీరు ఒక్క సెకండులో ఏకాగ్రం కాగలరా? ఇటువంటి అభ్యాసాన్ని స్వయంలో అనుభవం చేసుకుంటు న్నారా? ఒకవేళ ఏదో సమయంలో కారణంగా లేదా అకారణంగా ఏదో విషయం గురించి మీకు వ్యర్థ సంకల్పాల తుఫాను వచ్చిందనుకోండి, అటువంటి సమయంలో మీరు మీ మనస్సు, బుద్ధిని ఏకాగ్రం చేయగలుగు తున్నారా? ఈ

Created by Universal Document Converter

ఏకాగ్రతాశక్తి యొక్క వ్యాయామాన్ని సమయానికి చేసి చూశారా? ఒకవేళ అటువంటి సమయంలో ఒక్క సెకండులో ఏకాగ్రతాశక్తి కార్యంలోకి రాలేదంటే ఇక ముస్ముందు అటువంటి పరిస్థితులు మాటిమాటికి వస్తుంటాయి. అందువలన ఈరోజు బాప్‌దాదా ఒక్క సెకండులో బిందువు అంటే ఏకాగ్ర స్థితి యొక్క అభ్యాసంపై ధ్యాస ఇప్పించాలని అనుకుంటున్నారు. ఎందుకంటే ప్రకృతి తన యొక్క భిన్న భిన్న రంగులు చూపించటం మొదలుపెట్టింది. నలువైపుల ఏమేమి జరుగుతున్నాయో మీ అందరికీ బాగా తెలుసు. ఇలా మనస్సు, బుద్ధిని భ్రమింప చేసే విషయాలు రావలసిందే, అందువలన ఇప్పుడు మనస్సు, బుద్ధిని ఒక్క సెకండులో పరంధామంలో నిలపగలిగే అభ్యాసం చేయండి. ఇప్పుడు మిమ్మల్ని మీరు ఫరిస్తా రూపంలో స్థితులు చేస్కోండి.... ఇప్పుడు నేను బ్రాహ్మణాత్మను, మాస్టర్ సర్వశక్తివాన్ స్థితిలో ఉన్నాను అని మాస్టర్ సర్వశక్తివాన్ స్థితిలో స్థితులవ్వండి. (బాప్‌దాదా వ్యాయామం చేయించారు) ఇటువంటి అభ్యాసాన్ని రోజంతటిలో ఎప్పుడు సమయం లభించినా కానీ మాటిమాటికీ మనస్సుని ఏకాగ్రం చేసి చూడండి. ఎక్కడికి వెళ్ళినా కానీ మనస్సు ఎలా కావాలంటే అలా ఏకాగ్రమవ్వాలి. ఒక్క సెకండులో బిందువు పెట్టాలి ఎందుకంటే అటువంటి సమయం అలజడిగా ఉంటుంది, ఇప్పుడు తయారీ చేస్తున్నారు. అందువలన అదుపులోనున్న మనస్సు నాది అనాలి, నా మనస్సు అని కాదు, నా మనస్సు అని అంటున్నారు అంటే నాది అనే దానిపై మీ కంట్రోల్ ఉందా? ఈ వ్యాయామం చాలా అవసరం.

ఎవరు వచ్చినా కానీ అందరూ, ఒకొక్కరు బాప్‌దాదాకి ప్రియం. ఎందుకు? ఎలాంటి వారైనా కానీ బాప్‌దాదా ప్రతి ఒక్కరినీ కోట్లలో కొద్ది మందిలో ఒక ఆత్మగా చూస్తారు. పురుషార్థంలో బలహీనులు అయినా కానీ బాబాకి ప్రియంగా అయ్యారు. నా బాబా అని మనస్సుతో అంటున్నారు అందువలన బాబాకి కూడా అతి ప్రియం. బాప్‌దాదా ఒక విషయం గురించి మరలా గుర్తు చేస్తున్నారు - మీ ముఖం సదా సంతోషంతో మెరుస్తూ ఉండాలి. విషయాలు పోవాలి కానీ సంతోషం పోకూడదు. సంగమయుగంలో సంతోషం అనేది పరమాత్మని కానుక. కనుక హోలీ అంటే ఏదైనా అటువంటి విషయం వచ్చినప్పుడు గుర్తు ఉంచుకోవాలి - మేము హోలీ జరుపుకుని వచ్చాం, జరిగిపోయిన విషయం జరిగిపోయింది, సంతోషం పోకూడదు. పరమాత్మ కానుక లేదా ఖజానా - సంతోషం. సంతోషంగా ఉండండి మరియు సంతోషాన్ని పంచండి ఈ స్లోగన్ గుర్తు ఉంచుకోమని బాప్‌దాదా సదా చెప్తుంటారు. సంతోషం ఎంత పంచుతూ ఉంటారో అంత పెరుగుతుంది. నడుస్తూ, తిరుగుతూ కూడా సంతోషవంతమైన ముఖం ద్వారా సేవ స్వతహాగానే జరుగుతుంది. ఎవరు చూసినా కానీ వీరికి ఏమి లభించిందో అని అనుకుంటారు. ఈరోజు హోలీకి మిఠాయి ఏమిటంటే సంతోషం. అందరు తిన్నారా? దీని ద్వారా ఏ రోగం రాదు. మంచిది.

**నలువైపుల ఉన్న బాప్‌దాదా యొక్క స్నేహంతో లీనమై స్మృతి మరియు సేవలో ముస్ముందుకి వెళ్ళే మరియు తీసుకువెళ్ళే వారికి, అమృతవేళ మంచిగా, శక్తిశాలిగా తయారుచేసుకునేవారికి, మనసా సేవ ద్వారా దయాహృదయులు, దయాళువు, కృపాళువు అయ్యి ఆత్మలకు సహాయం చేసేవారు అదే విధితో ముందుకి వెళ్తూ ఉండండి. బాప్‌దాదా చూస్తున్నారు ప్రతి ఒక్కరు ఉత్సాహ ఉల్లాసాలతో ఉంటున్నారు కానీ ఇప్పుడు వాటికి ఏమి జత చేయాలి? సదా అనే మాటను జోడించండి, అప్పుడప్పుడు అనే మాటను నిఘంటువు నుండి తీసేయండి. నలువైపుల ఉన్న పిల్లలందరు హోలీ జరుపుకున్నారు, కాల్చారు మరియు సాంగత్యమనే రంగు అంటించుకున్నారు, జరిగిపోయిన**

Created by Universal Document Converter

విషయాలను జరిగిపోయినవిగా భావించే హోలీ జరుపుకున్నారు అందువలన బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలను తన హృదయంలో సమ్ముఖంగా ఉన్నట్లు చూస్తున్నారు. బాప్‌దాదా యొక్క కోటానుకోట్ల ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పరమాత్మ ప్రేమకు పాత్రులైన ఆత్మలూ! దుఃఖీలకు సుఖాన్ని ఇవ్వండి, వ్యర్ధాన్ని సమాప్తి చేసుకుని సమర్ధంగా అవ్వండి మరియు సమయాన్ని సమీపంగా తీసుకురండి .....15-3-10

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పరమాత్మకు ప్రియమైన పిల్లలను చూస్తున్నారు. పరమాత్మ ప్రియమైన పిల్లలు కోట్లలో కొద్దిమందే ఉంటారు ఎందుకంటే ఈ సమయంలోనే పరమాత్మ ప్రేమను అనుభవం చేసుకోగలరు. కల్పమంతటిలో ఆత్మల యొక్క ప్రేమ, మహాత్మల ప్రేమ, ధర్మాత్మల ప్రేమను అనుభవం చేసుకున్నారు కానీ పరమాత్మ ప్రేమ కేవలం ఇప్పుడే, సంగమ యుగంలోనే దొరుకుతుంది. దానినే పిల్లలైన మీరందరు అనుభవం చేసుకుంటున్నారు. ఎవరైనా మిమ్మల్ని పరమాత్మ ఎక్కడ ఉన్నారు? అని అడిగితే మీరు ఏమి జవాబు చెప్తారు? నాతోనే ఉన్నారు. నాతోనే ఉంటారు, నా హృదయంలోనే ఉంటారు. ఇలా అనుభవం చేసుకుంటు న్నారు కదా! మీకే తెలుసు, మీకు మాత్రమే ఈ ప్రేమ యొక్క అనుభవం ఉంది, మా హృదయంలో బాబా ఉంటారు మరియు బాబా హృదయంలో మేము ఉంటాం అని అంటారు. పరమాత్మ ప్రేమ యొక్క ఈ నషాను అనుభవం చేసుకునే భాగ్యం మాకే లభించింది అని మీకు తెలుసా! ఎవరితోనైనా ప్రేమ ఉన్నదానికి గుర్తు ఏమిటి? ప్రేమకు గుర్తు - వారికి బలిహారం అయిపోవటం. అయితే పరమపిత పరమాత్మ పిల్లలైన మీ నుండి ఏమి కోరుకుంటున్నారో మీ అందరికీ తెలుసు. ప్రతి ఒక్కరి నుండి బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే నా యొక్క ఒకొక్క బిడ్డ తండ్రి సమానంగా అవ్వాలి. తండ్రి ఎటువంటి వారో పిల్లల యొక్క స్థితి కూడా అంత శ్రేష్టంగా అవ్వాలి. ఆ శ్రేష్ట స్థితి ఏమిటి? సంపూర్ణ పవిత్రత స్థితి. ఎటువంటి పవిత్రత అంటే స్వప్నంలో కూడా అపవిత్రత రాకూడదు. ఇటువంటి సంపూర్ణ పవిత్ర స్థితిని తయారు చేసుకుంటున్నారా? ఆ సంపూర్ణ పవిత్రతలో అపవిత్రత యొక్క నామరూపాలు ఉండవు.

వర్తమానంలో సమయం సమీపంగా వస్తున్న కారణంగా బాప్‌దాదా సూచన ఇస్తున్నారు - సమయం యొక్క సమీపతను అనుసరించి వ్యర్ధ సంకల్పం కూడా అపవిత్రతకు గుర్తు. రోజంతటిలో అభిమానం యొక్క లేదా అవమానం యొక్క ఏ వ్యర్ధ సంకల్పం అయినా తన వైపుకి లాగటం లేదు కదా? ఎందుకంటే నడుస్తూ నడుస్తూ బాప్‌దాదా మీకు ఇచ్చిన విశేషతలను మీ విశేషతలుగా భావించి అభిమానంలోకి వచ్చేస్తున్నారు, ఇది కూడా వ్యర్ధ సంకల్పమే కదా! అదేవిధంగా నాది అనే భావం యొక్క అశుభ సంకల్పాలు అంటే నేనేమీ తక్కువ కాదు, నాకు కూడా అన్నీ తెలుసు, నా యొక్క ఈ సంకల్పమే యదార్ధమైనది, ఉన్నతమైనది... ఇలా నాది అనే భావంతో కూడిన అభిమాన సంకల్పాలు కూడా సూక్ష్మ అపవిత్రత యొక్క అంశం. అందువలన ఏ రకమైన అపవిత్రత యొక్క వ్యర్ధ సంకల్పం యొక్క అంశం ఏమీ మిగిలిపోలేదు కదా? అని మిమ్మల్ని మీరు

Created by Universal Document Converter

పరిశీలించుకోండి. ఎందుకంటే ఇప్పుడు పవిత్ర ప్రపంచం యొక్క స్థాపనా సమయాన్ని సమీపంగా తీసుకువచ్చేవారు, పరమాత్మకు ప్రియమైన పిల్లలైన మీరే నిమిత్తులు. నిమిత్త ఆత్మల యొక్క తరంగాలు నలువైపుల వెదజల్లబడతాయి. అందువలన ఏ రకమైన వ్యర్థ సంకల్పం తనవైపుకి లాగటం లేదు కదా అని పరిశీలించుకోండి. ఎందుకంటే ఇప్పుడు పవిత్ర ప్రపంచం, పవిత్ర రాజ్యం సమీపంగా వస్తున్నాయి. నలువైపుల రకరకాల రూపాలలో దు:ఖం మరియు అశాంతి పెరిగిపోతున్నవి. అందువలన పవిత్రతత యొక్క తరంగాలు అవసరం. దు:ఖం మరియు అశాంతికి కారణం అపవిత్రత. కనుక అపవిత్ర ఆత్మలకు మరియు భక్తాత్మలకు డబల్ సేవ ఇప్పుడు అవసరం. వాచా ద్వారా సేవ అయితే నలువైపుల ఆర్భాటంగా జరుగటం బాప్‌దాదా చూశారు, మీపై నిందను తొలగించుకుంటున్నారు. కానీ ఇప్పుడు ఆత్మలకు అదనపు శక్తి అవసరం. కనుక మనసా సేవ ద్వారా శక్తినివ్వాలి, ధైర్యాన్ని ఇవ్వాలి, ఉత్సాహ ఉల్లాసాలను ఇవ్వాలి. కనుక ఈ సమయంలో డబల్ సేవ అవసరం. దీని కొరకు బాప్‌దాదా చెప్పారు - ప్రతి ఒక్కరు స్వయాన్ని పూర్వీకులుగా భావించండి. మీరు కల్పవృక్షానికి పునాది, పూర్వీకులు మరియు పూజ్య ఆత్మలు. బాప్‌దాదా అయితే దు:ఖీ ఆత్మల యొక్క పిలుపు వింటూ ఉంటారు. పిల్లలైన మీ దగ్గరకి వారి పిలుపు యొక్క ధ్వని చేరుకోవాలి. ఇప్పుడు సంపూర్ణ పవిత్ర ఆత్మలుగా తయారవుతున్నారు కానీ ఇప్పుడు వెనువెంట మనసా సేవను పెంచాలి.

ఈరోజుల్లో ఆత్మలలో సుఖం, శాంతి, సంతోషం తక్కువ అయిపో తున్నాయి. పరమాత్మ ప్రేమకు పాత్రులైన ఆత్మలైన మీరు ఇప్పుడు ప్రేమ యొక్క, సంతుష్టత యొక్క, సంతోషం యొక్క దోసిలిని వారికి ఇవ్వాల్సిన అవసరం ఉంది. దు:ఖీలకు సుఖం యొక్క దోసిలిని ఇవ్వాలి. 1.మనసా సేవ ద్వారా శక్తినివ్వండి 2. మీ ముఖం మరియు నడవడిక ద్వారా బాబాని ప్రత్యక్షం చేయండి. ఇప్పుడు ఏదైతే సేవ చేస్తున్నారో మరియు చేశారో దానికి బాప్‌దాదా సంతోషిస్తున్నారు, నలువైపుల సేవలో ఉత్సాహ ఉల్లాసాలతో ఉన్నారు కానీ ఇప్పుడు ఒక సేవ మిగిలిపోయింది. ఇప్పటి వరకు బ్రహ్మాకుమారీలు మనుష్యాత్మలను మంచిగా తయారుచేస్తారు, అశుద్ధ వ్యవహారం నుండి ముక్తుల్ని చేస్తారు అనే మాట వచ్చింది, యువకుల కోసం ప్రభుత్వం ఏదైతే కోరుకుంటుందో ఆ సేవ చాలా బాగా చేస్తారు అని అనుకుంటున్నారు కానీ ఇప్పుడు తండ్రి వచ్చారు, పరమాత్మ వచ్చారు, పరమాత్మ జ్ఞానం ఇస్తూ ఉన్నారు, వారసత్వం ఇవ్వడానికి నా తండ్రి వచ్చారు ఇలా బాబావైపుకి దృష్టి వెళ్ళటం ద్వారా వారికి కూడా పరమాత్మ యొక్క ప్రేమ, పరమాత్మ యొక్క ఆకర్షణ ఆకర్షిస్తుంది. మంచిది, మంచిది అనటం అయిపోయింది, కానీ పరమాత్మ తండ్రి యొక్క ప్రత్యక్షత ఆకర్షించి వారిని మంచిగా తయారుచేస్తుంది, కనుక ఇప్పుడు పరమాత్మ తండ్రి వైపు గుర్తింపునివ్వండి, మీరు ఎవరిని జ్ఞాపకం చేస్తున్నారో ఆయన జ్ఞానం ఇస్తున్నారు, వారసత్వం ఇస్తున్నారు... ఇలా మనసా సేవ ద్వారా బాబాకి సమీపంగా తీసుకురండి. మీ ముఖం మరియు నడవడిక ద్వారా మీ నయనాలలో బాబా ప్రత్యక్షమవ్వాలి. ఇప్పుడు పరస్పరంలో ఈ ప్లాన్ తయారుచేయండి.

బాప్‌దాదా చూశారు - సమయానుసారం బాప్‌దాదా ఇచ్చిన ప్లాన్‌లను పిల్లలు చాలా విధిపూర్వకంగా, ఉత్సాహ ఉల్లాసాలతో చేశారు, చేస్తున్నారు; దీనికి బాప్‌దాదా పిల్లలందరికీ కోటానుకోట్ల కోటానుకోట్ల రెట్లు శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఇప్పుడు భగవంతుడు వారసత్వం ఇస్తున్నారు అనేది కలపండి. మరి ఇప్పుడు వారసత్వం తీసుకోకపోతే మరెప్పుడు తీసుకుంటారు!

Created by Universal Document Converter

పిల్లల యొక్క దు:ఖం, అశాంతి యొక్క వాయుమండలాన్ని చూసి బాబాకి దయ వస్తుంది. కానీ అతి కాకుండా అంతం అవ్వదు. ఇటువంటి సమయంలో ఆత్మలకు అనుభవం చేయించండి, కేవలం చెప్పటం కాదు, భగవంతుడు వారసత్వం ఇస్తున్నారు అని అనుభవం చేయించండి. మీరందరు అడుగు తున్నారు కదా–బాబా యొక్క ప్రత్యక్షత ఎప్పుడు మరియు ఏవిధంగా అవుతుంది అని. ఇప్పుడు బ్రహ్మాకుమారీల వరకు చేరుకున్నారు కానీ బ్రహ్మాకుమారీలకు నేర్పించేవారు ఎవరు? బ్రహ్మా కుమారీలకు, బ్రహ్మాకుమారులకు దాత ఎవరు? ఇప్పుడు సమయాన్ని సమీపంగా తీసుకురావాలి, సమాప్తి చేయాలి. కానీ సమాప్తిని సమీపంగా తీసుకువచ్చేవారు ఎవరు? నేనే నిమిత్తం అని ప్రతి ఒక్కరు అనుకుంటున్నారా? బాప్‌దాదా ఈ భాధ్యతను తనతో పాటు పిల్లలందరికీ కూడా ఇచ్చారు. పిల్లలు తండ్రిని ప్రత్యక్షం చేస్తారు. మీరందరు తండ్రిని తెలుసుకున్నారు, తెలుసుకుని ఏమి చేశారు? గుర్తించారు, తెలుసుకున్నారు మరియు పిల్లలై వారసత్వానికి అధికారులు అయిపోయారు. ఇప్పుడు వారసత్వం తీసుకునేవారి క్యూ ఉండాలి. కానీ ఈ క్యూ (వరుస) ఇంకా ఎందుకు లేదు? ఎందుకంటే ఇప్పటికీ కొంతమంది పిల్లలు వ్యర్ధ సంకల్పాల యొక్క క్యూలో ఉన్నారు. ఎందుకు, ఏమిటి, ఏవిధంగా వీటిని సమాప్తి చేసుకోవడానికి సమయం వినియోగిస్తున్నారు కానీ వ్యర్ధం సమాప్తి కాలేదు. వ్యర్ధం అనేది సమర్ధంగా అవ్వటంలో విఘ్నం వేస్తుంది.

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలందరికీ వ్యర్ధాన్ని సమాప్తి చేసుకునే ధైర్యాన్నిస్తున్నారు. ఇప్పటి నుండి వ్యర్ధాన్ని సమాప్తి చేసుకుని సదా సమర్ధంగా అయ్యి సమర్ధంగా తయారుచేయండి. కేవలం సందేశాన్ని ఇవ్వటమే కాదు, సమర్ధంగా అవ్వండి, సమర్ధంగా చేయండి. వ్యర్ధం యొక్క సమాప్తి రోజుని జరుపుకోండి. అవుతుందా? వ్యర్ధ సంకల్పాలు స్వయానికి కూడా నష్టాన్ని కలిగిస్తాయి, సమయం వ్యర్ధం అయిపోతుంది, ముఖం సదా సంతోషవంతంగా, అదృష్టవంతంగా ఉండే అనుభవం తక్కువ అవుతుంది. అందువలన ఇప్పుడు సమాప్తి సమయాన్ని సమీపంగా తీసుకురావాలి. ఎవరికి? మీకే కదా! ఇప్పుడు సమాప్తి యొక్క సమయాన్ని సమీపంగా తీసుకురావాలి, దాని కొరకు వ్యర్ధాన్ని సమాప్తి చేయవలసిందే, చేయాలి కాదు, చేయవలసిందే, సంకల్పం విషయం వదిలేయండి, స్వప్నంలో కూడా రాకూడదు. ఇంత ధైర్యవంతులైన పిల్లలం మేము అని భావించేవారు చేతులెత్తండి. మనస్సు యొక్క చేతినే ఎత్తుతున్నారు కదా! స్థూల చేయి ఎత్తటం చాలా సహజం కానీ మనస్సు యొక్క చేతిని ఎత్తుతున్నారా? మనస్సు యొక్క చేతిని ఎత్తుతున్నాం అనేవారు చేతులెత్తండి. మనస్సు యొక్క చేయి. మంచిది. ఈరోజు వచ్చిన వి.ఐ.పిలు నిల్చోండి. ఈరోజు వచ్చిన విశేష వి.ఐ.పిలు నిల్చోండి. ఇక్కడ కూర్చున్నారు కదా! మంచిది. వి.ఐ.పి అంటే అర్ధం స్నేహి, సహయోగి మరియు ఇక్కడ జరుగుతున్న కర్తవ్యం పట్ల ప్రేమ ఉన్న వారు. అక్కయ్యలతో ప్రేమ ఉన్న వారు, అన్నయ్యలతో ప్రేమ ఉన్నవారు; అటువంటి వారినే వి.ఐ.పిలు అంటారు. వి.ఐ.పి అంటే స్నేహి సహయోగి. కానీ ఇప్పుడు ఏవిధంగా అవ్వాలి? వి.ఐ.పిలే, బాప్‌దాదాకి కూడా సంతోషం కానీ ఇప్పుడు ఏవిధంగా అవుతారు? ఒక చిన్న విషయం, చెప్పనా? చెప్పమంటారా? బాప్‌దాదా అంటున్నారు – స్నేహం చాలా బాగా ఉంది, బాబాని స్మృతి కూడా చేస్తున్నారు, బాబా అనే మాటను మనస్సుతో అంటున్నారు కూడా కానీ వీటితో పాటు ఒకటి కలపాలి, అది ఏమిటి? సహజ యోగి జాబితాలోకి కూడా రండి. ఒక్క అడుగు అయితే వేశారు కానీ ఇంకా ముందుకి వెళ్ళాలంటే ఏమి చేయాలి? ఒక అడుగు వేస్తే ముందుకి వెళ్తారు

Created by Universal Document Converter

ఆ తర్వాత రెండవ అడుగు కూడా వేయవలసి ఉంటుంది కదా! కనుక స్నేహి, సహయోగి పిల్లల గురించి బాప్‌దాదాకి ఉన్న ఆశ ఇదే. స్నేహి సహయోగితో పాటు సహజయోగిగా కూడా అవ్వండి. సహజయోగిగా కాగలరా? అవ్వగలరు, కష్టమేమీ ఉండదు. ఏమీ వదలవలసిన పని లేదు. యోగశక్తి మరింత సహాయం చేస్తుంది. మీ కార్యంలో వృద్ధి కనిపిస్తుంది. బాప్‌దాదాకి స్నేహి సహయోగి పిల్లలు గుర్తు వస్తుంటారు. ఎందుకు గుర్తు వస్తారు? ఎందుకంటే మీరు ఒక ఉదాహరణ. ఎందుకంటే ఒక విషయం గురించి ప్రజలు భయపడతారు, బహుశా ఇల్లు వాకిళ్ళు వదిలేయాలేమో అని, కానీ మీరందరు ఇంట్లో ఉంటూ స్నేహి మరియు సహయోగిగా అవుతున్నారు, ఇలా మిమ్మల్ని చూసి వారిలో కూడా ఉత్సాహ ఉల్లాసాలు వస్తాయి. మీ ద్వారా సేవ అయిపోతుంది. వారి అదృష్ట తాళాన్ని తెరవగలరు. ఇష్టమేనా? ఇష్టమైతే చేతులెత్తండి. మంచిది. ఇప్పుడు బాప్‌దాదా ఒక వరదానం ఇస్తున్నారు. మీరు ధైర్యం పెట్టుకున్నారు, ధైర్యం యొక్క ఫలం మధురంగా ఉంటుంది. అందువలన బాప్‌దాదా వరదానం ఇస్తున్నారు – మీరందరు రాబోయే కొత్త ప్రపంచంలో 21 జన్మలు సదా సంతోషంగా ఉంటారు. శ్రమించరు, ప్రాపంచిక అలజడులు ఉండవు, ఏదైతే జీవితం కావాలనుకుంటారో అంటే తనువు, మనస్సు, ధనం అన్నీ లభిస్తాయి. తనువు ఆరోగ్యంగా, మనస్సు సంతోషంగా, ధనం తరగనంతగా 21 జన్మలు లభించటం గ్యారంటీ. బాప్‌దాదాకి అయితే అంగీకారం, కానీ మీరు కేవలం ఒక విషయం చేయండి. రోజూ ఆశ్రమానికి రాకలేకపోతే ఫోన్ చేయండి. చెవితో వినే ఫోన్ ఉంది కదా, ఆ ఫోన్ చేయండి. మీ సంబంధంలో ఉండే టీచరు ఎవరైనా కానీ వారితో మీ సమయాన్ని నిర్ణయం చేసోండి, ఈ సమయానికి మేము ఫోన్ చేస్తాం అని చెప్పండి. ఆ సమయంలో రోజూ మహావాక్యాలు దానినే మురళీ అని అంటారు ఆ వరదానం మరియు మొదట్లో ఉండే వాక్యాలు వినండి. ఎందుకు? బాప్‌దాదా ఇలా ఎందుకు చెప్తున్నారు? చేస్తాం అనేవారు చేతులెత్తండి, మంచిది. మున్ముందు ప్రాపంచికంగా విషయాలు చాలా మారనున్నాయి, ప్రభుత్వం యొక్క నియమాలు కూడా మారనున్నాయి, మనుష్యాత్మల యొక్క వృత్తి కూడా మారనున్నది, అందువలన ప్రతి ఒక్కరి జీవితంలో విషయాలు రావలసిందే, విషయాలు అంటే వ్యర్థ విషయాలు, అప్పుడు వ్యర్థాన్ని సమాప్తి చేసేటందుకు సమర్థ సంకల్పాలు కావాలి. అందువలన రోజూ వరదానం వినండి. వరదానం అంటే శ్రేష్ఠ సంకల్పం. వ్యర్థం వచ్చినప్పుడు మనస్సుకి శ్రేష్ఠ సంకల్పం కావాలి. మనస్సు ఖాళీగా ఉండలేదు, మనస్సుకి ఏదొక సంకల్పం కావాలి. అందువలన వ్యర్థాన్ని సమర్థంగా చేసుకునేటందుకు, మీ మనస్సుని మార్పు చేసుకునేటందుకు వరదానం, స్లోగన్, మురళీ మొదట్లో మాటలు ఇవన్నీ కావాలి. అయితే ఇలా చేయగలరా? చేయగలరా? కొందరు చేస్తున్నారు కూడా. మీరు అనుభవీగా అయ్యి ఇతరులను అనుభవీగా చేసే చేయుటంలో బాబాకి చాలా సేవ చేయగలరు. ఇప్పుడు సమయం వేగంగా వెళ్తూ ఉంది, వేగవంతమైన సమయంలో మీ సేవ కూడా వేగంగా జరుగుతుంది. మీరందరు వచ్చారు, బాప్‌దాదాకి సంతోషం, పిల్లలను చూశారు, అప్పుడప్పుడు వచ్చేవారు అయినా కానీ పిల్లలే కదా! పిల్లలను తండ్రి చూస్తారు కదా! అందువలన మీరు కొంచెం సమయం అమృతవేళ లేచినప్పుడు మంచంపై పడుకుని ఉన్నా కానీ, కళ్ళు తెరుస్తూనే మొట్టమొదట శివబాబాకి గుడ్‌మార్నింగ్ చెప్పండి. చెప్పగలరా? లేవగానే మంచివాళ్ళని చూస్తే రోజంతా మంచిగా ఉంటుంది అని చెప్తారు కదా, ఎవరైనా చెడ్డవాళ్ళని చూస్తే ఏమంటారు? ఈరోజంతా [illegible] ప్రొద్దునే లేచి ఎవరి ముఖం

Created by Universal Document Converter

చూశానో అని అంటారు. అయితే అందరికంటే మంచివారు ఎవరు? శివబాబా. శివబాబా అంటే ప్రేమ ఉంది కదా! అందువలన కళ్ళు తెరుస్తూనే శివబాబా గుడ్‌మార్నింగ్ అని చెప్పండి. తిరిగి రాత్రి కళ్ళు మూస్తూనే, మంచంపై పడుకునే ముందు శివబాబా గుడ్‌నైట్ అని చెప్పండి. ఇది సహజమే కదా! అప్పుడు రోజంతా మీకు బావుంటుంది. ఎందుకంటే శుభ సంకల్పమనే వరదానం తీసుకున్నారు కదా! కనుక ఆవిధంగా చేయండి. మీరంటే బాప్‌దాదాకి ప్రేమ ఉంది కదా! ఇలా చేయటం ద్వారా మీరు ముందుకి వెళ్తూ ఉంటారు. మీ ఈ జీవితంలో సంతోషాన్ని అనుభవం చేసుకుంటారు. ఎప్పుడూ దు:ఖం యొక్క అల రాదు. అయితే అంగీకారమేనా, సహజయోగిగా అవ్వండి చాలు. నేను ఆత్మను, శివబాబా సంతానాన్ని అంతే, సహజయోగి అయిపోయారు. నడుస్తూ, తిరుగుతూ నేను ఆత్మను, శివబాబా సంతానాన్ని అని గుర్తు చేస్కోండి. ఇలా గుర్తు చేసుకోగలరు కదా. చాలా మంచిది. ఇదీ ఈ పిల్లలతో చేసిన ఆత్మిక సంభాషణ.

ఇప్పుడు మీరందరు వారసులు మరియు వారసులుగా అయ్యేవారు కూడా. బాప్‌దాదాకి మేము పక్కా వారసులం అని భావించేవారు చేతులెత్తండి. వారసులేనా? వి.ఐ.పిలు కూడా అందరు చేతులెత్తుతున్నారు. చప్పట్లు కొట్టండి. మంచిది. ఇప్పుడు వారస క్వాలిటీ వారు ఈరోజు ఒక సంకల్పం ధృడంగా చేస్కోవాలి – మేము ఇప్పటి నుండి, ఎప్పటి నుండో కాదు, ఇప్పటి నుండి వ్యర్ధ సంకల్పాలను సమాప్తి చేసుకునే తీరుతాం. సరేనా. అంగీకారమేనా? అంగీకారమైతే చేతులెత్తండి. మంచిది. ఇది మనస్సు యొక్క పక్కా సంకల్పం, కేవలం చేయి ఎత్తటం కాదు, మనస్సు యొక్క చేతిని ఎత్తాం అనేవారు చేతులెత్తండి. మంచిది. అందరూ, వెనుక ఉన్నవారు కూడా ఎత్తుతున్నారు. పక్కా అయిన వారు రెండు చేతులెత్తండి. అయితే ఈరోజు ఏ రోజు? వ్యర్థాన్ని సమాప్తి చేయటం అంటే సమర్థంగా అవ్వటం. సదా సమర్థం మరియు మరో పని ఏమిటి? దు:ఖం మరియు అశాంతి యొక్క సమాప్తి రోజుని సమీపంగా తీసుకురావాలి. రెండు పనులు. 1. సదా సమర్థంగా అవ్వాలి 2. సమర్థ సమయాన్ని సమీపంగా తీసుకురావాలి. సరే. రెండు పనులు సరేనా? చేతులూపండి. ఎందుకంటే బాప్‌దాదాకి  పిలుపులు మరియు దు:ఖం యొక్క హా హా కారాలు చాలా వినిపిస్తున్నాయి. మీకు ఎందుకు వినిపించటం లేదో తెలియదు. స్వయాన్ని వారసులుగా భావించే పిల్లలైన మీకు, వారసత్వం తీసుకునే మీరు ఇతరులకు వారసత్వం ఇప్పించాలనే దయ రావాలి. కానీ దయ ఎందుకు రావటం లేదు? వైరాగ్యం, బేహద్ వైరాగ్యం, దయ రావాలి. చిన్న చిన్న విషయాలలో ఎందుకు, ఏమిటి అనే క్యూకి సమయాన్ని ఇవ్వకూడదు. బాప్‌దాదాకి గారాభమైన పదమా పద వరదానాలకు వరదాని అయిన పిల్లలూ! ఇప్పుడు సంకల్పాన్ని ధృడం చేస్కోండి. ధృడత యొక్క తాళంచెవిని ఉపయోగించండి. కర్మయోగి అవ్వండి. కర్మయోగి జీవితం గలవారు. జీవితం అనేది సదాకాలికంగా ఉంటుంది, అప్పుడప్పుడు కాదు. అందువలన ఇప్పుడు మీ యొక్క కృపాళువు, దయాళువు, దు:ఖహర్త, సుఖదాత యొక్క స్వరూపాన్ని ప్రత్యక్షం చేయండి. బాప్‌దాదా చాలాకాలం నుండి అకస్మాత్తు సమయం గురించి చెప్తున్నారు. కనుక అకస్మాత్తుకి ముందుగా భక్తుల యొక్క పిలుపుని పూర్తి చేయండి. దు:ఖిల దు:ఖం యొక్క పిలుపుని వినండి. ఇప్పుడు చిన్న, పెద్ద ప్రతి ఒక్కరు విశ్వపరివర్తకులుగా, విశ్వం యొక్క దు:ఖాన్ని పరివర్తన చేసి సుఖ ప్రపంచాన్ని తీసుకువచ్చే భాధ్యత గలవారిగా భావించండి. బాప్‌దాదా ఇలా రావటం మరియు వెళ్ళటం కూడా ఎంత వరకు? అందువలన అన్నీ అకస్మాత్తుగా జరుగుతాయి. ఇప్పుడు

Created by Universal Document Converter

వారస క్వాలిటీని తయారుచేయాలి, వారసత్వాన్ని ఇప్పించాలి, దయాహృదయులుగా అయ్యే పాత్రను అభినయించండి. ఎప్పుడు అవుతుందో అనుకోకూడదు. అకస్మాత్తుగా అయిపోతుంది. అందువలన వ్యర్థాన్ని సమాప్తి చేసుకోవలసిందే. అవ్వాలి అని కాదు, చేయవలసిందే. బాప్‌దాదా ఫలితం చూశారు, అందరి కర్మలగతిని పరిశీలించారు, పురుషార్థం యొక్క వేగాన్ని కూడా పరిశీలించారు. ఖజానాల జమాఖాతాను పరిశీలించారు. అయితే ఫలితంలో ఏమి చూశారు? జమ చేసుకునే పురుషార్థాన్ని చాలా బాగా చేస్తున్నారు కానీ జమ చేసుకున్న దానిలో శాతం రకరకాలుగా ఉంది. ఎంత జమ చేసుకున్నాం అని అనుకుంటున్నారో అంతకంటే శాతం తక్కువ అవుతుంది, జమ అవుతుంది కానీ శాతం తక్కువ. సదాకాలికంగా జమ అవ్వటం లేదు. ఎంత చేసుకుంటున్నారో అంత సదాకాలికంగా జమ అవ్వటంలో తేడా ఉంది. అందువలన బాప్‌దాదా ఒకొక్క విషయంపై ధృడ సంకల్పం చేయిస్తున్నారు. క్రోధం గురించి చేయించారు కానీ మనస్సులో కూడా ఎవరి గురించి అలజడి ఉండకూడదు. ఎందుకు, ఏమిటి అనకూడదు. నోటితో అదుపు చేసుకున్నారు, కొందరు బాగా అదుపు చేసుకున్నారు కానీ మనస్సులో కొంచెం కొంచెం వస్తుంది. అది కూడా తొలగించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అయినా కానీ ధ్యాస పెట్టుకున్నందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. క్రోధం వలన నాకే నష్టం అని అర్థం చేసుకుంటు న్నారు. మంచిది.

పరమాత్మ ప్రేమికులైన పిల్లలు సదా బాబా యొక్క ప్రేమలో ఎగురుతూ ఉండే తీవ్ర పురుషార్థీలు మరియు సేవలో నిర్విఘ్న సత్యమైన సేవాధారులు అవిధంగా నలువైపుల ఉన్న పిల్లలను బాప్‌దాదా చూస్తున్నారు. వారితో పాటు దూరంగా ఉన్నవారిని కూడా చూస్తున్నారు మరియు ఇక్కడ శాంతివనంలో కూడా ప్రతి చోట తెరపై చూస్తున్నారు, వింటున్నారు ఆ పిల్లలందరికీ బాప్‌దాదా సదాకాలికంగా సంతోషంగా ఉండండి మరియు సంతోషాన్ని పంచండి అనే వరదానం ఇస్తున్నారు. ముఖం సంతోషంగా ఉండాలి, ఎవరు మీ ముఖం చూసినా కానీ ఆ ముఖం చూసి వారు సంతోషమవ్వాలి. వారు ఎలా ఉన్నా కానీ మీ సంతోషవంతమైన ముఖం చూసి వారు కూడా సంతోషం అయిపోవాలి. నలువైపుల ఉన్న పిల్లలకు మరియు ఎదురుగా కూర్చున్న పిల్లలందరికీ ఇది వరదానం. ముఖం ఎప్పుడూ వాడిపోకూడదు, మీరే వాడిపోతే విశ్వం పరిస్థితి ఎలా ఉంటుంది! మీరు సదా సంతోషవంతమైన ముఖంతో మరియు నడవడికతో ఉండాలి మరియు ఉంచాలి. ఈవిధమైన తీవ్ర పురుషార్థీ పిల్లలందరికీ బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు మధురాతి మధుర పిల్లలకు నమస్తే.

Created by Universal Document Converter

## పూర్వీకులం మరియు పూజ్యులం అనే స్వమానంలో ఉండి మనస్సు ద్వారా సర్వులను పాలన చేయండి, వృక్షమంతటికీ శక్తినివ్వండి ....31-3-10

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పూర్వీకులు మరియు పూజ్య ఆత్మలను చూస్తున్నారు. స్వయాన్ని పూర్వీక ఆత్మలుగా భావిస్తున్నారా? పూజ్య ఆత్మల నివాసం ఎక్కడ? మీ వృక్షాన్ని ఎదురుగా తెచ్చుకోండి, దానిలో చూడండి, మీ స్థానం ఎక్కడ? పూర్వీకులు అయిన మీ స్థానం వేర్లులో ఉంటుంది అని మీకు తెలుసు. వృక్షం యొక్క వేర్లులోను ఉన్నారు, కాండంలోను ఉన్నారు. వేర్లు ద్వారానే వృక్షమంతటికీ పాలన లభిస్తుంది అంటే మీరు వృక్షం యొక్క కొమ్మలు లేదా ఆకులు అన్నింటినీ పాలన చేసేవారు, శక్తినిచ్చే పూర్వీకులు. పూర్వీకులతో పాటు పూజ్యులు కూడా. కాండం ద్వారా చివరి ఆకుకి కూడా శక్తి లభిస్తుంది. ఈవిధంగా వృక్షమంతటికీ శక్తినిచ్చేవారిగా స్వయాన్ని అనుభవం చేసుకుం టున్నారా? పూర్వీకులమైన మేము సర్వాత్మలనే కొమ్మలకు లేదా ఆకులకు శక్తినిస్తున్నాం అనే నషా ఉంటుందా? ఎలాగైతే బ్రహ్మాబాబాని తాతలకు తాత అని అంటారో ఆయన పిల్లలైన మీరు కూడా మాస్టర్ తాతలకు తాతలు. వృక్షంలో ఉన్న ఆత్మలందరికీ పూర్వీక ఆత్మలైన మీ వైపు ఆకర్షణ ఉంటుంది. పూర్వీకులైన మీరు శక్తుల ద్వారా వారిని మీరు పాలన చేస్తున్నారు. పూర్వీక ఆత్మలైన మిమ్మల్ని బాబా పాలన చేస్తున్నారు. బాబా ఏవిధంగా పాలన చేశారు? శక్తుల ద్వారా చేశారు. అదేవిధంగా మీరు కూడా పూర్వీకులు కనుక శక్తుల ద్వారా వారిని పాలన చేసేవారు. ఈరోజుల్లో ఆత్మలందరు దు:ఖిగా ఉండటం చూస్తున్నారు. తమ తమ దేవీదేవతలను వారు పిలుస్తూ ఉన్నారు, రండి! మమ్మల్ని రక్షించండి, మాకు శాంతినివ్వండి, శక్తినివ్వండి, ఓ క్షమా సాగరులూ! పూర్వీకులూ! మాకు పాలన ఇవ్వండి అని అంటున్నారు. పూర్వీక ఆత్మలైన మీ చెవులకు ఈ మాటలు వినబడటం లేదా? మేము పూర్వీకులం అని అనుభవం చేసుకుంటున్నారా? వృక్షమంతా చూడండి, ఇతర ధర్మాత్మలు కూడా వృక్షం యొక్క కొమ్మల్లో ఉంటారు. అందువలన వారు కూడా మిమ్మల్ని అదే దృష్టితో చూస్తారు, వారికి కూడా పూర్వీకులు మీరే. ఏ ధర్మాత్మలను అయినా మీరు కలుసుకుంటున్నప్పుడు వీరు కూడా మా వృక్షం యొక్క కొమ్మలు అని అనుకుంటారు, అలాగే వారు కూడా వీరు మా వారు అని అనుకుంటారు. ఆ ఆత్మలకు కూడా తమవారిగా అనుభవం అవుతుంది మరియు అవ్వాలి కూడా. ఇంత నషా ఉందా? లోలోపల నుండి దయ వస్తుందా? దయ చూపించండి అని వారు అరుస్తున్నారు. కనుక ఇప్పుడు సమయానుసారం పూర్వీక ఆత్మలైన మీరందరు మనస్సు ద్వారా వారికి శక్తుల యొక్క పాలన చేయాలి. అది వారికి అవసరం. ఎంతగా మీరు పూర్వీకులం అనే నషాలో ఉంటారో అంతగానే మీ ద్వారా వారికి పాలన అవుతుంది. లౌకికంలో కూడా ఎవరికైనా కానీ పెద్దవారి ద్వారానే పాలన జరుగుతుంది. శరీరానికి తినడానికి అయినా, త్రాగడానికి అయినా, సంపాదనకి ఆధారమైన చదువు అయినా అన్నీ వారే సమకూరుస్తారు. బాబా ఏవిధంగా అయితే పిల్లలైన మీ అందరికీ భిన్న భిన్న శక్తులతో పాలన చేశారో అదేవిధంగా ఇప్పుడు మీరు వృక్షం యొక్క కొమ్మలు, రెమ్మలు, ఆకులు అన్నింటినీ పాలన చేయటం మీ పని. పూర్వీక ఆత్మలైన మీకు ఇటువంటి ఉల్లాసం వస్తుందా? మీరు పూజ్యులు కూడా, ఈ నషా ఉందా? మొత్తం డ్రామాలో చూడండి! మీకు జరిగిన విధిపూర్వక పూజ ఏ మహాత్మకి కానీ, ధర్మపితకు కానీ జరగదు. నియమపూర్వకంగా పాటతి

Created by Universal Document Converter

ఇవ్వటం, నైవేద్యం పెట్టడం... ఇటువంటి పూజ మీకు తప్ప ఎవ్వరికీ జరగదు. అంతేకాదు, నియమపూర్వకంగా కీర్తన కూడా జరుగుతుంది. ఎవరికీ అటువంటి మహిమ జరగదు. కనుక మీరు పూర్వీకులతో పాటు పూజ్యులు కూడా. డ్రామాలో మీవంటి పూజ మరియు మహిమ ఎవరికీలేదు.

ఇటువంటి పూజ్య మరియు పూర్వీక ఆత్మలైన మిమ్మల్ని చూసి బాప్‌దాదా ఎంతో సంతోషిస్తున్నారు. ఓహో నా యొక్క వృక్షమంతటికీ పూర్వీకులు మరియు పూజ్యులు ఓహో అని మాటిమాటికీ మనస్సుతో పాడుకుంటూ ఉంటారు. బాప్‌దాదా పిల్లలైన మీ అందరి యొక్క స్వమానం యొక్క బాబా సమానంగా సంపన్నంగా, సంపూర్ణంగా అయ్యే రూపాన్ని చూడాలనుకుంటున్నారు. దాని కొరకు ఒక విషయాన్ని పిల్లలు ధ్యాసలో పెట్టుకోవాలి. బాప్‌దాదా చూశారు, పిల్లలందరు పురుషార్థం చాలా బాగా చేస్తున్నారు కూడా, కానీ ప్రతి ఒక్కరు తమ పురుషార్థంలో సదా అనే మాటను కలుపుకోవాలి. దీనిపై ధ్యాస పెట్టాలి. ఏవిధంగా అయితే బాప్‌దాదా పిల్లలైన మీఅందరినీ శ్రేష్ఠ స్వమానధారులు అనే రూపంలో చూస్తున్నారో అదేవిధంగా మిమ్మల్ని మీరు కూడా అటువంటి స్వమానధారిగా భావిస్తున్నారా అని బాప్‌దాదా పిల్లలను ప్రశ్నిస్తున్నారు. జవాబు ఏమి చెప్తారు అని బాప్‌దాదా చూశారు. ఉంటున్నారు మరియు లక్ష్యం కూడా అదే, చేయి కూడా ఎత్తుతున్నారు కానీ అప్పుడప్పుడు అని నెమ్మదిగా అంటున్నారు. ఇప్పుడు బాప్‌దాదా అప్పుడప్పుడు అనే మాటను సమాప్తి చేయాలనుకుంటున్నారు. ఎందుకంటే సమయం సమాప్తి అయ్యేటందుకు సమీపంగా వస్తుంది. కానీ తీసుకువచ్చేవారు ఎవరు? ఇంకా 20 సం॥లు ఉందా, 16 సం॥లు ఉందా, 10సం॥లు ఉందా? ఎంత ఉందో బాబా నీవు సమయం చెప్పు అని పిల్లలు బాబాని అడుగుతున్నారు. సమయాన్ని సమీపంగా తీసుకువచ్చేవారు ఎవరు? బాబా ఒక్కరే తీసుకువస్తారా అని బాబా తిరిగి పిల్లలను అడుగుతున్నారు. బాబా స్థాపన చేశారు, యజ్ఞాన్ని రచించారు కానీ బ్రాహ్మణులు లేకుండా రచించారా? తండ్రి పిల్లలతో పాటు ఉన్నారు కనుక బాబా పిల్లలను అడుగుతున్నారు - సమయాన్ని సమీపంగా తీసుకువచ్చే పిల్లలూ! మీరే తారీఖు నిర్ణయించండి. తారీఖు ఎవరు నిర్ణయించాలి? బాబాయా లేక మీరు మరియు బాబా ఇద్దరూనా?

ఈ సం॥రంలో ఈరోజు చివరి మిలనం. మేము కూడా ఇప్పుడు మా రాజ్యంలోకి వెళ్ళాలి అని పిల్లలు అనుకోవటం బాప్‌దాదా చూశారు. ఇప్పుడు ఇంటికి వెళ్ళాలి, మనస్సులో ఇదే పాట పాడుకుంటున్నారు. ఇప్పుడు ఇంటికి వెళ్ళాలి, తిరుగు ప్రయాణం చేయాలి, దీని కొరకు బాప్‌దాదా ముందే చెప్పారు, రోజంతటిలో మిమ్మల్ని మీరు ఏదొక సేవలో బిజీ చేసుకోండి. బాప్‌దాదా చూశారు, సేవపై ఆసక్తి, ఉత్సాహ ఉల్లాసాలు పిల్లలలో ఇప్పుడు కూడా ఉన్నాయి. మంచి సేవాసమాచారం కూడా బాప్‌దాదా వింటున్నారు. కానీ తీవ్ర వేగంగా ముందుకి వెళ్ళేటందుకు బాప్‌దాదా పిల్లలందరికీ ఈ విశేష ధ్యాస ఇప్పిస్తున్నారు - కేవలం ఒక వాచాసేవయే కాదు, సేవ చేస్తున్నప్పుడు ఒకే సమయంలో మూడు సేవలు కలిపి చేయండి. మనస్సు ద్వారా శక్తినివ్వండి, వాచా ద్వారా జ్ఞానాన్ని ఇవ్వండి, కర్మణా అంటే మీ సంబంధ సంప్రదింపుల ద్వారా, నడవడిక ద్వారా కూడా సేవపై ప్రభావం పడే సేవ చేయండి. ఒకే సమయంలో మూడు సేవలు కలిపి చేయండి. ఎందుకంటే ఇప్పుడు ఆత్మలు సేవలో మార్పు కోరుకుంటున్నారు. కొంచెం మారాలి, అయితే ఒకే సమయంలో మూడు సేవలు చేయగలరా? చేయగలరా? వాచా సేవ చేస్తున్న

Created by Universal Document Converter

సమయంలో మనస్సు ద్వారా మరియు కర్మణా అంటే సంబంధ సంప్రదింపుల ద్వారా కూడా సేవ జరుగుతుందా అని పరిశీలించు కోండి. మూడూ వెనువెంట జరుగుతున్నాయా? ఒకే సమయంలో మేము మూడు సేవలు చేస్తున్నాం అనేవారు చేతులెత్తండి. చేస్తున్నారా, మూడు సేవలు. మొదటి వరుసలోని వారు తక్కువమంది చేతులెత్తుతున్నారు, ఎందుకు? ఎందుకు? మొదటి వరుస వారు ఆలోచిస్తూ ఉన్నారా? మధువనం చేస్తున్నారా? చేస్తుంటే కనుక చేతులెత్తండి. ఒకే సమయంలో మూడు సేవలు చేయాలి, ఇప్పుడు దీనిపై దయచేసి ధ్యాస పెట్టండి. అప్పుడప్పుడు కాదు. ఏమి జరుగుతుంది? సేవ అయితే చేస్తున్నారు కానీ సేవతో పాటు స్వయంలో మరియు మీతో ఉన్న వారిలో సంతుష్టత ఉండాలి. ఎందుకంటే సేవకి ఫలం - సంతుష్టత లేదా సంతోషం. ఇంతకు ముందు కూడా చెప్పాను - సేవ చేశారు కానీ మీరు, మీతో ఉన్నవారు మరియు వాయుమండలం అన్నీ సంతుష్టత యొక్క వైబ్రేషన్‌లో ఉంటేనే సంతోషం ఉంటుంది. సేవలో సఫలత కొరకు విశేషంగా మూడు విషయాలు చెప్పాను, గుర్తు ఉండే ఉంటాయి. 1. నిమిత్త భావం 2. నిర్మాన భావన 3. నిర్మల వాణి. భావం, భావన మరియు స్వభావం ఈ మూడు వెనువెంట సేవలో ఉండాలి. అప్పుడే స్వయం కూడా సంతుష్టంగా మరియు మీతో ఉన్నవారు కూడా సంతుష్టంగా ఉంటారు మరియు ఎవరికైతే సేవ చేశారో వారు కూడా ముందుకి వెళ్తూ ఉంటారు. నిమిత్త భావం ఉన్నవారు బాబావైపు సంబంధం జోడిస్తారు. నిమిత్త భావం లేకపోతే బాబాకి సమీపంగా రారు, కనుక ఎప్పుడు సేవ చేస్తున్నా కానీ భావం, భావన మరియు స్వభావం సరిగ్గా ఉన్నాయా అని పరిశీలించుకోండి. బాప్‌దాదా చెప్పే ముఖ్య విషయం ఏమిటంటే ప్రతి ఒక్కరు సేవ కోసం ఎవరు ఎక్కడికి వెళ్తున్నా కానీ మీతో ఉన్నవారు సంతుష్టంగా ఉన్నారా అని పరిశీలిం చుకోండి. ఎందుకంటే సంతుష్టత యొక్క ఫలం మరియు సంతోషం ప్రాప్తించటమే సేవలో సఫలత. దీంతోపాటు ఒక విషయం గురించి బాప్‌దాదా సూచన ఇస్తున్నారు–నడుస్తూ, తిరుగుతూ, సంఘటనలో ఉంటున్నా, ఎవరొకరితో సేవలో ఉంటున్నా ఒకరినొకరు ఆత్మ రూపంలో చూడండి, ఆత్మ రూపంలో చూస్తున్నారు, అభ్యాసం కూడా చేస్తున్నారు కానీ ఆత్మను చూస్తున్నప్పుడు ఆత్మ యొక్క వాస్తవిక సంస్కారాలతో చూస్తున్నారా? ఆత్మ యొక్క వాస్తవిక సంస్కారానుసారంగా సంబంధంలోకి వస్తున్నారా లేక వర్తమాన సంస్కారాలు కూడా ఎదురుగా వస్తున్నాయా? బాబా చెప్తున్నారు - ఈరోజు నుండి ఎవరినైనా కానీ ఆత్మగా చూడండి, ఆత్మరూపంలో చూడండి మరియు ఆత్మ యొక్క వాస్తవిక సంస్కారం ఏదైతే ఉందో ఆ రూపంలో చూడండి. అప్పుడు పరస్పరంలో అప్పుడప్పుడు వచ్చే విషయాలు రావు. ఇప్పుడు ఆత్మిక రూపంలో చూస్తున్నారు కానీ దాంతోపాటు వర్తమాన సంస్కారాలు కూడా వచ్చేస్తున్నాయి, సంపూర్ణ స్థితిలో దూరం వచ్చేస్తుంది. కనుక వాస్తవిక సంస్కారం గల ఆత్మగా చూడండి. అప్పుడు సంఘటనలో వచ్చే విఘ్నాలు సమాప్తి అయిపోతాయి. ఈ బ్రాహ్మణ పరివారం శ్రేష్ఠపరివారం, ఈ పరివారానికి చాలా మహిమ ఉంది. ఈ ఈశ్వరీయ పరివారం ప్రతీసారి లభించదు. కల్పంలో ఒక్కసారే లభిస్తుంది, ఇంత పెద్ద పరివారం కల్పమంతటిలో మరెప్పుడూ లభించదు. పరివారం యొక్క విశేషత తెలుసుకోవటం మరియు పరివారంలో నడవటం, ఇది ఒక గొప్ప సబ్జెక్టు. ఇంతకు ముందు కూడా చెప్పాను, ఈ జ్ఞానానికి పునాది నిశ్చయం మరియు నిశ్చయంలో నాలుగు విషయాలు ఉన్నాయి. బాప్‌దాదా కలిసే ఉన్నారు, దాంతోపాటు జ్ఞానంపై, డ్రామాపై, పరివారంపై అన్నింటిలో నిశ్చయం ఉండాలి.

Created by Universal Document Converter

నిశ్చయబుద్ధి ఉంటే సహజ పురుషార్థిగా అవుతారు. బాప్‌దాదాపై ఎలాగైతే నిశ్చయం ఉందో పరివారంపై కూడా నిశ్చయం ఉండటం అవసరం. దేనినైనా ప్యాక్ చేస్తున్నప్పుడు మీరు ఏమి చేస్తారు? నలువైపుల టైట్ చేస్తారు కదా, ఒకవైపు టైట్ చేయకపోతే కదులుతూ ఉంటుంది. అదేవిధంగా బాబా, జ్ఞానం, జ్ఞానంలో కూడా విశేషంగా డ్రామా మరియు పరివారం నాలుగు విషయాలలో గట్టిగా లేకపోతే విఘ్నాలు వస్తాయి. విఘ్నాలు దాటడానికి ధ్యాస పెట్టవలసి వస్తుంది. అందువలన పరివారాన్ని గుర్తించటం, పరివారంతో ప్రేమగా ఉండటం, ఒకరినొకరు అర్థం చేసుకోవటం చాలా అవసరం.

మీరు పూర్వీకులు మరియు పూజ్యులు కనుక ఈ విషయాలను స్వయంలో మరియు మీతోటి వారిలో తీసుకురావాలి. ఏమైనా కానీ నెంబరు వారీగా ఉంటారు కదా, అయినా కానీ బ్రాహ్మణ పరివారం యొక్క విశేష కర్తవ్యం - ఆశీర్వాదాలు ఇవ్వటం మరియు ఆశీర్వాదాలు తీసుకోవటం. కొంతమంది పిల్లలు అంటున్నారు, ఇతరులు కోపంగా ఉంటే ఆశీర్వాదాలు ఎలా తీసుకుంటారు, వారు కోపంలోనే ఉంటారు ఆశీర్వాదాలు తీసుకోరు అని అంటున్నారు. బాప్‌దాదా చెప్తున్నారు - సంస్కారానికి వశమై వారు శాపం ఇస్తున్నారు మీరు ఆశీర్వాదాలు ఇవ్వాలనుకుంటున్నారు. కానీ వారు శాపం ఇస్తున్నారు. శాపం ఇచ్చారు కానీ తీసుకునేవారు ఎవరు? తీసుకునేవారు మీరా లేక వారా? వారు ఇచ్చేవారు మరియు మీరు తీసుకునేవారు. వారు ఇచ్చిన శాపాన్ని మీరు ఎందుకు తీసుకున్నారు? ఆత్మ యొక్క వాస్తవిక సంస్కారంతో చూస్తే మీకు దయ వస్తుంది. మీరు కూడా రక్షణగా ఉండండి. శాపాన్ని తీసుకోకండి. తీసుకునేవారు మీరే కనుక ఇవ్వకండి మరియు తీసుకోకండి.

బాప్‌దాదా మరలా వచ్చేటంత వరకు మీకు హోమ్‌వర్క్ ఇస్తున్నారు. ఎప్పుడైనా ఎవరినైనా ఆత్మరూపంలో చూడండి, వర్తమాన సంస్కార రూపంలో చూడకండి, ఆత్మ అన్నారు కనుక ఆత్మ యొక్క నిజ సంస్కారం ఏదైతే ఉందో ఆ రూపంలో సంబంధంలోకి రండి మరియు అదే దృష్టితో చూడండి. ఇలా వృత్తి, దృష్టి మారితే పురుషార్థంలో తీవ్రతను తగ్గించే విఘ్నాలు ఏవైతే వస్తున్నాయో ఆ విషయాలు అన్నీ సమాప్తి అయిపోతాయి. బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు, బ్రాహ్మణ పరివారంలో మీ ఒకొక్కరి కర్తవ్యం ఏమిటంటే ఎవరి యొక్క ఏ విషయాలు చూస్తున్నా కానీ సదా శుభ భావన, శుభ కామన ఇవ్వాలి మరియు శుభ భావన, శుభ కామన తీస్కోవాలి. ఆ సంస్కారంతో చూడండి మరియు నడవండి. మరో విషయం చెప్తున్నాను, ఇంతకు ముందు కూడా చెప్పాను, సంఘటనలో అక్కడక్కడ అప్పుడప్పుడు పరదర్శనం, పరచింతన మరియు పరమతం వైపు ఆకర్షితం అయిపోతున్నారు. ఇప్పుడు ఆ మూడు 'పర' లను కట్ చేయండి. ఒక పర ఉంచండి. అది ఏమిటంటే పర ఉపకారం. పరులకు ఉపకారం చేయాలి. బ్రాహ్మణుల స్వభావం పరోపకారి. పరదర్శనం చేయకండి, ఈ పర లను కట్ చేయండి, ఈ మూడు చాలా నష్టపరుస్తాయి. కనుక బ్రాహ్మణాత్మనైన నా స్వభావమే పరోపకారి అనే స్వమానాన్ని సదా స్మృతిలో ఉంచుకోండి. తర్వాత సీజన్‌లో ప్రతి ఒక్కరిలో ఈ పరివర్తన చూడాలని బాప్‌దాదా అనుకుంటున్నారు. జరుగుతుందా? చేతులెత్తండి. చేయి ఎత్తండి, అయితే సరే, కనుక ఇప్పుడు ఏమి చేయాలి? మంచిది. బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఒకరికొకరు ధ్యాస ఇప్పించు కుంటున్నారు. ఏమి చేయాలి? రోజూ రాత్రి నిద్రపోయే ముందు బాప్‌దాదాకి గుడ్‌నైట్ చెప్పి మరియు రోజంతటి

Created by Universal Document Converter

లెక్కాచారాన్ని బాబాకి ఇవ్వండి. మంచి చేసినా, చెడు చేసినా, ఏది చేసినా లెక్కాచారం అంతా బాబాకి ఇచ్చేసి బుద్ధిని ఖాళీ చేసుకుని బాబాకి గుడ్‌నైట్ చెప్పాలి. బాబాతో పాటు బాబా స్మృతిలో మీరు నిద్రపోవాలి అప్పుడు నిద్ర బాగా వస్తుంది. మొదట మిమ్మల్ని మీరు ఖాళీ చేసుకోవాలి, బుద్ధిలో ఏ విషయం ఉంచుకోకూడదు. లెక్కాచారాన్ని అంతా సత్యమైన మనస్సుతో తండ్రి రూపంలో బాబాకి ఇచ్చేస్తే ధర్మరాజుపురికి వెళ్ళవలసిన అవసరం ఉండదు. సత్యమైన మనస్సుకి యజమాని రాజీ అయిపోతారు. హోమ్‌వర్క్ లభించింది కదా! మీరు పూర్వీక మరియు పూజ్య స్వరూపం యొక్క సేవ నడుస్తూ, తిరుగుతూ చేయగలుగుతున్నారా? బాబా చూశారు, జానకి బిడ్డ (జానకీ దాదీ) ఆరోగ్యం బాలేకపోయినా కానీ కరాచీ సేవలో విశేషంగా మనస్సు ద్వారా శక్తినిచ్చారు. నిమిత్తం ఎవరైనా కానీ ఈమె ప్రత్యక్షంగా చేశారు. అక్కడి ఆత్మలకు శక్తి లభించింది. ఉల్లాసంతో మున్ముందుకి వెళ్ళారు. ఈవిధంగా బాప్‌దాదా ప్రత్యక్ష ఉదాహరణ చూశారు, ఇలా మీరు కూడా చేయవచ్చు. దు:ఖీలకు సంతోష అలను పంపించవచ్చు. మా దేవీ లేదా దేవత ఎప్పుడు వచ్చి దయ చూపిస్తారు అని మీ భక్తులు పిలుస్తూ ఉన్నారు, అరుస్తూ ఉన్నారు. మీకు వినిపించటం లేదు కానీ బాబాకి బాగా వినిపిస్తుంది. మీ భక్తులు ఎవరో మీకు తెలియదు కానీ భక్తులకి తమ ఇష్ట దైవం ఎవరో తెలుసు కదా! వారు పిలుస్తూ ఉన్నారు. ప్రతి బ్రాహ్మణాత్మకి భక్తులు ఉన్నారు. బలహీనులు అయినా, తెలివైనవారు అయినా. మీకు కూడా భక్తులు ఉన్నారు. ఎందుకంటే వేర్లులో కూర్చున్నారు కదా! కనుక మీది శక్తినిచ్చే సేవ అందువలన ఇప్పుడు మనసా సేవను పెంచండి. ఎంత బిజీగా ఉంటారో అంత నిర్విఘ్నంగా ఉంటారు. చేయగలరా? చేయగలరు కదా? మనసా సేవ చేయటం తెలుసు కదా! తెలుసా? తెలిస్తే చేతులెత్తండి, మంచిది, దించేయండి. అందరికీ తెలుసు, మధ్యమధ్యలో చేస్తున్నాం అనేవారు చేతులెత్తండి, చేస్తున్నారు మంచిది. నియమపూర్వకంగా చేస్తున్నారా లేక అప్పుడప్పుడు చేస్తున్నారా? అప్పుడప్పుడు చేస్తుంటే ఇక నుండి క్రమం తప్పకుండా చేయండి. కొంచెం చేస్తుంటే మరింత పెంచండి. ఎందుకంటే ఇప్పటి సేవాఫలమే కల్పమంతటికీ ఆధారం. పూజారి అయినా, రాజ్యాధికారి అయినా రెండింటికీ ఆధారం ఇప్పటి సేవ, ఇప్పటి స్థితి, ఇప్పటి మాట, ఇప్పటి సంబంధ సంప్రదింపులు. బాప్‌దాదా మరలాసారి మొదటగా వచ్చినప్పుడు రిజల్ట్ అడుగుతారు. బాబా రావటం మరియు వెళ్ళటం కూడా ఎంత వరకు అని అన్నారు కదా మీరు అనుకుంటున్నారు కానీ దాని అర్థం ఏమిటంటే మీరు ఎవరెడీగా ఉండండి అని. అందువలన మొదటిసారి అందరి ఫలితం తీసుకుంటాను. ఇప్పుడు ఎంత శాతం ఉందో దానికంటే పెరగాలి. బాప్‌దాదా మొదటి నుండి చెప్తున్నారు, చేయాలనుకుంటే ఇప్పుడే చేయండి, ఎప్పుడో కాదు. బాప్‌దాదాకి ఎప్పుడో అనే పాటలు చాలా వినిపిస్తున్నారు. చాలా మంచిగా చేసి వినిపిస్తున్నారు. కానీ బాప్‌దాదాకి ఎప్పుడో అనే పాట ఇష్టమనిపించదు, ఇప్పుడిప్పుడే అనే పాట ఇష్టమనిపిస్తుంది. తక్షణదానం మహాపుణ్యం. వచ్చే సంవత్సరానికి ఏమి చేయాలో అర్థమైందా! మంచిది.

**నలువైపుల ఉన్న పిల్లలకు బాప్‌దాదా యొక్క కోటానుకోట్ల కోటానుకోట్ల రెట్లు ప్రేమ మరియు మనస్సు యొక్క పాలనను స్వీకరించండి. అందరికీ, యజమానులైన పిల్లలకు బాబా లక్షలాది లక్షల శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎగరండి మరియు ఎగరవేయండి.**

Created by Universal Document Converter

## సమయం యొక్క వేగాన్ని అనుసరించి ఇప్పుడు విశేషంగా స్వభావ సంస్కారాలను పరివర్తన చేసుకోవటంలో తీవ్రతను తీసుకురండి, మనస్సు ద్వారా ఆత్మలకు భిన్న భిన్న కిరణాలు ఇవ్వండి ....24-10-10

ఈరోజు నలువైపుల ఉన్నటువంటి పరమాత్మ సింహాసనాధికారులు, భ్రుకుటి సింహాసనాధికారులు, విశ్వ సింహాసనాధికారులైన పిల్లలను చూసి హర్షిస్తున్నారు. పరమాత్మ హృదయ సింహాసనం కేవలం బ్రాహ్మణాత్మలైన మీ కోసమే. భ్రుకుటి సింహాసనం అయితే అందరికీ ఉంటుంది కానీ పరమాత్మ సింహాసనం కేవలం బ్రాహ్మణాత్మల భాగ్యంలోనే ఉంది. పరమాత్మ సింహాసనమే విశ్వ సింహాసనాన్ని ఇప్పిస్తుంది. కనుక మూడు సింహాసనాలకు అధికారి ఆత్మలు బ్రాహ్మణులైన మీరే. ఈ పరమాత్మ సింహాసనం ఎంత శ్రేష్టమైనది, మరే యుగంలోను పరమాత్మ సింహాసనం ప్రాప్తించదు. పరమాత్మ సింహాసనా నికి మహిమ ఉంటుంది మరియు పరమాత్మ సింహాసనాధికారులను భక్తిమార్గంలో మాలలో మణులుగా మహిమ చేస్తున్నారు లేదా పూజిస్తున్నారు. కోట్లలో కొద్దిమందిగా మహిమ చేయబడుతున్నారు. మాలలోని ఒకొక్క మణిని ఎంతో గొప్ప భావనతో, ఉన్నత దృష్టితో చూస్తారో! మరయితే మీ అందరికీ గర్వంగా ఉంది కదా! మేము తప్ప మరెవ్వరు ఈ సింహాసనాన్ని అనుభవం చేసుకోలేరు అని. పరమాత్మ సింహాసనం బ్రాహ్మణాత్మలైన మీ యొక్క జన్మసిద్ధ అధికారం. ఈ సింహాసనం మీ కంఠహారం. భగవంతుని హృదయ సింహాసనాధికారులు ఇంత నషా ఉందా! ఈ నషా మరియు సంతోషం సదా స్మృతిలో ఉంటుందా? మేము ఎవరు? అనే నిశ్చయం మరియు నషా ఉంటుందా?

బాప్‌దాదా అయితే మూడు సింహాసనాలకు అధికారులైన పిల్లలను చూసి ఓహో నా శ్రేష్ట అధికారి పిల్లలూ ఓహో!! అని సంతోషిస్తున్నారు. పిల్లలు అంటారు ఓహో బాబా! ఓహో!! అని మరియు బాబా అంటారు ఓహో పిల్లలూ! ఓహో!! స్వయంగా బాబా కూడా ఇటువంటి పిల్లల యొక్క మహిమ పాడతారు.మరయితే మేమెవరు? అనే నషా ఉందా? ఎంత నిశ్చయం ఉంటుందో అంత నషా ఉంటుంది. మరియు ఆ నిశ్చయం యొక్క నషా మీ ముఖం మరియు నడవడిక ద్వారా కనిపిస్తుంది. ఎవరికైతే నిశ్చయం ఉంటుందో వారికి నషా తప్పకుండా ఉంటుంది. బాప్‌దాదా కూడా ఇప్పుడు పిల్లల యొక్క ముఖం మరియు నడవడిక ద్వారా ఆత్మలకు అనుభవం చేయించాలని అనుకుంటున్నారు. వాచా ద్వారా అయితే అనుభవం చేసుకుంటున్నారు ఇప్పుడు అనుభవం చేయించే కార్యం మొదలైంది. మొదట్లో వినేవారు, ఆలోచించేవారు ఇప్పుడు బ్రాహ్మణాత్మలైన మీ స్థితి యొక్క ప్రభావాన్ని అనుభవం చేసుకోవటం ప్రారంభించారు. కనుక మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి-రోజంతటిలో ఎంత సమయం పరమాత్మ హృదయ సింహాసనంపై ఉంటున్నాను? ఎందుకంటే ఈ హృదయ సింహాసనం విశ్వరాజ్యాన్ని ప్రాప్తింపచేయడానికి ఆధారం. ఎందుకంటే ఎంత సమయం మీరు హృదయ సింహాసనాధికారులుగా ఉంటారో అంత ఎక్కువ సమయం భవిష్యత్తులో రాజ్యాధికారిగా అవుతారు. కనుక పరిశీలించుకోవాలి, ఎప్పటి నుండి బ్రాహ్మణునిగా అయ్యానో అప్పటి నుండి ఎంత సమయం హృదయ సింహాసనాధికారిగా అయ్యాను? దీని ఆధారంగా సింహాసనంపై నెంబరు వారీగా కూర్చుంటారు. కానీ సదా రాజ్యకుటుంబంలో రాజవంశంలో అధికారిగా అవుతారు. ఎప్పుడైనా పరిశీలించుకున్నారా? హృదయ సింహాసనం

Created by Universal Document Converter

నుండి దిగిపోవటం లేదు కదా? మీ లెక్క చూసుకోవాలి ఎందుకంటే దీని ఆధారంగానే మీ రాజధానిలోకి వస్తారు. సింహాసనాన్ని వదిలేసి మట్టిలో పాదం పెట్టటం లేదు కదా! పరిశీలించుకోండి. మట్టిలో పాదం పెట్టడం 63 జన్మల సంస్కారం. 1. దేహభ్రాంతి 2.దేహాభిమానం. దేహాభిమానం అనేది జిగురు మట్టి, దేహభ్రాంతి కూడా మట్టే. ఎవరైనా చనిపోయినప్పుడు కాలుస్తున్నప్పుడు మట్టి మట్టిలో కలిసిపోయింది అని ప్రజలు కూడా అంటూంటారు కదా! కనుక మట్టిలోకి పాదం వెళ్ళటం లేదు కదా పరిశీలించుకోండి. దేహభ్రాంతిలోకి రావటం అంటే మట్టిలో పాదం పెట్టడం.

బాప్‌దాదా శ్రేష్టాత్మలైన మీకు మూడు సింహాసనాలను ఇచ్చారు, ఎందుకంటే గారాభమైన వారు కదా! ప్రియమైనవారు, గారాభమైనవారు. గారాభమైన పిల్లలను ఒడిలోనో లేదా ఊయలలోనో ఉంచుతారు. మట్టిలో పాదం పెట్టనివ్వరు. బాప్‌దాదా కూడా మూడుసింహాసనాలకు అధికారులైన వారికి ఎన్ని రకాల ఊయలలు ఇచ్చారు? ఒకొక్కసారి శాంతి అనే ఊయలలో ఊగండి, ఒకొక్కసారి సుఖం అనే ఊయలలో ఊగండి, ఒకొక్కసారి ప్రేమ అనే ఊయలలో ఊగండి. సింహాసనం మరియు ఊయల వీటిలోనే పాదం పెట్టాలి. కొంతమంది పిల్లల అడుగుతున్నారు - భవిష్యత్తులో ఎక్కడ వస్తాము, ఏవిధంగా అవుతాం అని. బాబా చెప్తున్నారు - ఎంత సమయం నుండి వచ్చారో ఆ సమయం నుండి పరిశీలించుకోండి ఎంత సమయం నా పాదం సింహాసనాలపై లేదా ఊయలలో ఉంది అని మరియు అంత సమయమే రాజవంశంలో ఉంటారు. ఉన్నత ప్రజల్లోకి కూడా రారు, రాజవంశంలోనే వస్తారు. కనుక ఈ లెక్క ఎవరిది వారు చూసుకోవాలి. ఇతరులది చూడకూడదు, మీ లెక్క మీరు చూసుకోవాలి. ప్రతి ఒక్కరు ఏమి కోరుకుంటారు? ఉన్నత వంశంలో, రాజవంశంలోనే ఉండాలని. సమాప్తి అనేది అకస్మాత్తుగా జరుగుతుంది కనుక సమాప్తి అయ్యేంత వరకు కూడా పరిశీలించుకుంటూ ఉండండి. ఇప్పుడు కూడా ఎంత ఎక్కువ సమయం బాబా ఒడిలో, ఊయలలో ఉంటారో అంత సమయం ఉన్నత కుటుంబంలోకి, రాజవంశంలోకి వచ్చే భాగ్యాన్ని ప్రాప్తింప చేసుకుంటారు.

బాప్‌దాదా అయితే ప్రతి ఒక్క బిడ్డకి మొత్తం సమయం అనగా 21 జన్మలు కూడా అంటే సూర్యవంశంలోనైనా, చంద్రవంశీ యుగంలోనైనా ఉన్నత కుటుంబంలో ఉండే అధికారాన్ని ఇస్తున్నారు. కానీ ఈ అధికారం తీసుకోవటం అనేది పిల్లల అధికారం. మీకు బ్రహ్మాబాబా అంటే ప్రేమ, బ్రహ్మాబాబాకి కూడా మీరంటే ప్రేమ. బ్రహ్మాబాబా పిల్లలైన మిమ్మల్ని తనతో పాటు రాజవంశంలో చూడాలనుకుంటున్నారు. మీరు ఏమని భావిస్తున్నారు? బ్రహ్మాబాబాకి సమీపంగా రాజవంశంలో ఉండేవారేనా లేక కొద్దిసమయమే ఉండి మరలా దూరంగా వెళ్ళిపోవాలనుకోవటం లేదు కదా? చెప్పాను కదా - దానికి ఆధారం సంగమయుగం. బాప్‌దాదాకి పిల్లలపై ఎంతో ప్రేమ; ఇప్పుడు మీరు అంటున్నారు కదా కలిసే ఉంటాం, కలిసే వెళ్తాం అని. ఇప్పుడు బ్రహ్మాబాబా మరియు బ్రాహ్మణులు కలిసే ఉన్నారు, అవ్యక్తరూపంలో అయినా కానీ కలిసే ఉన్నారు.

ఇప్పుడు బాప్‌దాదా చూశారు, ఇప్పటి వరకు కూడా మాయ పిల్లల్ని వదలటం లేదు, దానికి కూడా ప్రేమ. **1. ప్రస్తుత సమయంలో విశేషంగా రెండు రూపాలలో మాయ అవకాశం తీసుకుంటుంది. రెండు రూపాలలో వస్తుంది - 1. వ్యర్థ సంకల్పాలు 2. అక్కడక్కడ, అప్పుడప్పుడు ఒక అల వస్తుంది అది ఏమిటంటే నేను ఏదైతే చేసానో లేదా ఆలోచించానో అదే సత్యమైనది,**

Created by Universal Document Converter

నేనేమీ తక్కువ కాదు, నేనే సత్యం... ఈ అల వ్యాపించి ఉంది. కనెక్షన్‌లో ఉండేవారు, నిమిత్తమైనవారు మీ ఆలోచనకు విలువ ఇస్తున్నారు కానీ ఇతరుల ఆలోచనల పరిశీలన కూడా కావాలి కదా! వ్యర్ధ సంకల్పాలు సమయాన్ని వ్యర్ధం చేస్తాయి. అందువలన బాప్‌దాదా రోజూ మురళీని మననం చేయమని, సేవ చేయమని హోమ్‌వర్క్ ఇస్తుంటారు. మననం చేయండి, మననం చేస్తూ చేస్తూ లీనం అయిపోండి, రోజూ లభించే ఈ హోమ్‌వర్క్ మనస్సుని బిజీగా ఉంచే సాధనం. వినటం మరియు మననం చేయటం, లీనం అయిపోండి అని రోజూ అందుకే హోమ్‌వర్క్ ఇస్తారు. పిల్లలకు ఎంత ఎక్కువ హోమ్‌వర్క్ ఇస్తున్నారు, వారి బుద్ధి దానిలోనే బిజీగా ఉంటుంది. అదేవిధంగా **2. రోజూ మురళీలో నాలుగు సబ్జక్టుల హోమ్‌వర్క్ ఉంటుంది. మనస్సు కోసం, వాచా కోసం, కర్మణా కోసం ధ్యాస మరియు దివ్యత యొక్క సూచనయే హోమ్‌వర్క్. ఈ హోమ్‌వర్క్‌లో బిజీగా ఉంటే వ్యర్ధ సంకల్పాలు వచ్చే అవకాశమే ఉండదు. ఈ విధిని అనుసరిస్తూ ఉంటే వ్యర్ధ సంకల్పాలు స్వతహాగానే మీ నుండి వీడ్కోలు తీసుకుని వెళ్ళిపోతాయి.** ఎందుకంటే బాప్‌దాదా చూశారు, స్మృతియాత్రపై అందరికీ నెంబరువారీగా ధ్యాస ఉంది, వాచా సేవపై కూడా ధ్యాస ఉంది. కానీ ఇప్పుడు మీ సంస్కారాలను లేదా ఇతరుల సంస్కారాలను పరివర్తన చేయాలి. ఈ స్వభావ సంస్కారాలనే మీరు రాయల్‌గా సహజ స్వభావం అని అంటుంటారు. నా భావం ఇది కాదు కానీ ఇది నా స్వభావం అంటారు. కనుక బాప్‌దాదా ప్రస్తుతం ఇదే సూచన ఇస్తున్నారు - ఏ ధారణలో అయితే లోపం ఉందో వాటిపై ఇప్పుడు విశేష ధ్యాస పెట్టండి.

బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు - ఇప్పుడు ముఖ్యంగా ధారణపై ధ్యాస పెట్టండి. పరిశీలించుకోండి - ఏ విషయం జరిగినా సెకనులో బిందువు పెట్టగలుగుతున్నారా? లేక బిందువు పెట్టాలనుకుంటుంటే ప్రశ్నార్ధకం అయిపోతుందా? బిందువు కూడా సగమే వచ్చి మిగిలినది వేరే గుర్తు అయిపోతుందా? **3. ముందు ముందు ఇటువంటి పరిస్థితులు వస్తాయి, సెకనులో మీరు బిందువు పెట్టవలసి ఉంటుంది. ఆ సమయంలో ప్రశ్నార్ధకం, ఆశ్చర్యార్ధకం పెట్టి తిరిగి సరిచేసే సమయం లభించదు. సెకనులో బిందువు పెట్టవలసిన అవసరం ఉంటుంది. ఈ అభ్యాసం చాలా సమయం ముందు నుండి ఉండాలి అప్పుడే సమయానికి విజయీ కాగలరు. అలజడి సమయంలో స్వభావ సంస్కారాల పరీక్ష వస్తుంది దాని కొరకు ఇప్పటి నుండి ఇలాంటి సమయాలలో అభ్యాసం చేయండి. చాలాకాలం యొక్క అభ్యాసం మున్ముందు మీకు చాలా సహాయం చేస్తుంది.**

అమృతవేళ బాప్‌దాదా చుట్టు తిరిగేటప్పుడు ప్రతి ఒక్కరి పురుషార్ధాన్ని పరిశీలిస్తారు. నాలుగు సబ్జక్టుల్లో పురుషార్ధం తీవ్రంగా ఉందా లేక సాధారణంగా ఉందా? అని చూశారు. అయితే ఏమి చూశారు? సమయం యొక్క వేగం అనుసరించి ఇప్పుడు పురుషార్ధంలో సదా తీవ్ర పురుషార్ధం యొక్క అవసరం ఉంది. కనుక బాప్‌దాదా సూచిస్తున్నారు సమయం తీవ్రవేగంతో సమీపతకి దగ్గరగా వస్తుంది కనుక ఆ లెక్కతో చూస్తే ఇప్పుడు విశేష స్వభావ సంస్కారాల పరివర్తనలో తీవ్రవేగం ఉండాలి. ఇప్పుడు బాప్‌దాదా పిల్లలందరినీ సమానంగా తయారు చేయాలనుకుంటున్నారు. మీ లక్ష్యం కూడా బాబా సమానంగా అవ్వాలనే కదా! దీని కొరకు అన్నింటికంటే సహజ సాధనం - బ్రహ్మాబాబాని అనుసరించండి. ఏ కర్మ చేస్తున్నా మొదట ఇది బ్రహ్మాబాబా యొక్క కర్మయేనా, మాటయేనా లేదా సంకల్పమేనా అని చూసుకోండి. మొదట

Created by Universal Document Converter

ఆలోచించండి తర్వాత చేయండి అని అంటారు కదా! మాట్లాడే ముందు సరి చూసుకుని మాట్లాడండి. అయితే బాప్‌దాదా ఇప్పుడు ఏమి కోరుకుంటున్నారో విన్నారు కదా! మీరు కూడా కోరుకుంటున్నారు, ఆత్మిక సంభాషణ చేసేటప్పుడు బాప్‌దాదా చాలా మధురాతి మధుర విషయాలు వింటున్నారు. ఉల్లాసంతో కూడిన విషయాలు కూడా చాలా బాగా చెప్తున్నారు. ఇది చేసి చూపిస్తాం, ఇది చేసి తీరుతాం, ఇలా అయ్యి తీరుతాం ఇలా సంకల్పాలు చాలా ఉల్లాసంగా ఉంటున్నాయి కానీ కర్మ వరకు రావటంలో కొన్ని జరుగుతున్నాయి, కొన్ని మారిపోతున్నాయి. సేవ కోసం రకరకాల ప్లాన్స్ వేస్తున్నారు అవన్నీ బాప్‌దాదా ఇష్టపడుతున్నారు. అక్కడక్కడ కార్యక్రమాలు మంచిగా చేస్తున్నారు కానీ ఇప్పుడు వాచా ద్వారా, భిన్న భిన్న పద్ధతుల ద్వారా సేవ చేస్తున్నారు, సఫలత కూడా లభిస్తుంది, బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు కానీ **4. ఇప్పుడు మనసాసేవ ద్వారా అనేకాత్మలకు సుఖం యొక్క కిరణాలు, శాంతి యొక్క కిరణాలు, సంతోష కిరణాలు, ప్రేమ కిరణాలను ప్రసరింపచేయాలి. దానితో పాటు ఈ సేవ కూడా చేయండి. స్వయం యొక్క సంస్కారాలు పరివర్తన చేసుకోవటంలో మరియు ఇతరుల యొక్క సంస్కారాలు పరివర్తన చేయటంలో కొంతమందికి ఎక్కువ సమయం గడిచిపోతుంది కనుక మనసాసేవ ద్వారా భిన్న భిన్న కిరణాలు ఆత్మలకు ఇవ్వాలి దీనిపై ధ్యాస పెట్టాలి. ముందు ముందు ఇది చాలా అవసరమౌతుంది. కనుక దీనిపై ధ్యాస పెడుతూ ఉండండి. ఈ సేవ నేను చేస్తున్నాను అనే పిల్లలు చేతులెత్తండి. మంచిది. చేస్తున్నారు, చేస్తున్నందుకు శుభాకాంక్షలు, ఎవరైతే చేయటం లేదో వారు చేయాలి ఎందుకంటే ముందుకి వెళ్ళే కొలదీ పరిస్థితులు ఎలా వస్తాయంటే వినేవారు మరియు చెప్పేవారు ఇద్దరు కలుసుకోవటం కష్టమైపోతుంది అందువలన రెండు సేవలు ఇప్పటి నుండి ఎంత వీలైతే అంత చేసే అలవాటు చేసుకోండి. మనస్సు బిజీగా ఉంటే మన్మనాభవ అవ్వటం సహజమైపోతుంది. మనస్సు బిజీగా ఉండటం ద్వారా స్వభావ సంస్కారాలు సహజంగా పరివర్తన అవ్వటంలో సహాయం లభిస్తుంది.** ఈరోజు విశేషంగా డబల్ విదేశీయులు కలుసుకునేరోజు. బాప్‌దాదాకి సంతోషంగా ఉంది, ఓహో డబల్ విదేశీయులు ఓహో. విశ్వం యొక్క మూలమూలల్లో బాబా యొక్క కల్పపూర్వపు పిల్లలు దాగి ఉన్నారు కనుక విశ్వసేవ కొరకు డబల్ విదేశీయులు నిమిత్తమయ్యారు కనుక బాప్‌దాదాకి సంతోషంగా ఉంది. బాప్‌దాదా విన్నారు, అక్కడ ప్రతి ఒక్కరు తమ తమ స్థానాలలో, గ్రామాలలో, పట్టణాలలో మిగిలిఉన్న ఆత్మలకు సందేశాన్ని అందించే ప్లాన్ తయారుచేస్తూ ఉంటారు. దానికి శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. లేకపోతే సమాప్తి కానున్నది, పరిస్థితులు మారిపోతాయి అప్పుడు మీ అందరికీ అంటే భారతవాసీయులకి, విదేశీయులకి చాలా చాలా నిందలు వస్తాయి. మా తండ్రి వచ్చారు కానీ మీరు మాకు చెప్పలేదు అని నిందిస్తారు. అందువలన ఇప్పుడు సందేశం ఇస్తూ ఉన్నారు కానీ ఇంకా ఎక్కువగా ఏ మూల మిగిలి పోకుండా ఉండేటందుకు ప్రయత్నించండి. బాప్‌దాదా డబల్ విదేశీయులు, భారతవాసీయులు ఇద్దరిని అంటే నలువైపుల ఉన్న పిల్లలందరు పురుషార్థం చేస్తున్నారు అది చూసి చాలా చాలా సంతోషిస్తున్నారు. ఎందుకు? ఎందుకు సంతోషిస్తున్నారు? ఇప్పుడు దేశ విదేశాలలో ఈ ప్లాన్ తయారుచేస్తున్నారు, బాప్‌దాదాకి ఇష్టంగా ఉంది, ఏదొక సాధనం ద్వారా సందేశాన్ని అందించాలి. వాస్తవానికి విజ్ఞానం అనేది సమయానికి మీకు చాలా సహాయకారి. రోజురోజుకి కొత్త కొత్త సాధనాలు వస్తున్నాయి నిర్విఘ్నంగా అయ్యి వాటిని ఉపయోగించుకుంటూ ఉండండి. సేవను పెంచడానికి ఎక్కడ మీటింగ్ చేస్తున్నా, దానిని

Created by Universal Document Converter

విని, చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు ఎందుకంటే సాధనాలను సేవలో ఉపయోగించుకునే టందుకు పిల్లల బుద్ధి ఆల్‌రౌండ్‌గా వెళ్తుంది. అందువలన ఏ ప్లాన్ మీరు తయారుచేస్తున్నా దానిని బాప్‌దాదా వింటారు, బాప్‌దాదా చుట్టు తిరుగుతూ ఉంటారు కదా! మీరు ఎక్కడ మీటింగ్ పెట్టుకున్నా, ఢిల్లీలో పెట్టుకున్నా, భారతదేశంలో పెట్టుకున్నా, ఏ పట్టణంలో పెట్టుకున్నా లేక విదేశాలలో ఎక్కడ పెట్టుకున్నా కానీ బాప్‌దాదా అన్నీ వింటూ ఉంటారు. బాప్‌దాదా దగ్గర కూడా సాధనాలు ఉన్నాయి. అందువలన ఒకొక్క దేశం నుండి ఎవరెవరు వచ్చారో వారందరికీ బాప్‌దాదా ఏమి ఇస్తున్నారు? ప్రతి ఒక్కరికీ చాలా చాలా ప్రేమనిస్తున్నారు. కేవలం ఇప్పుడు మీరు చేసే వాటిలో కొంచెం తీవ్రతను తీసుకురండి. ప్లాన్‌లో కొత్త విషయాలు తీసుకురండి. యజ్ఞ ఆరంభానికి కొన్ని సంవత్సరాల ముందే ఆవిష్కరణలు మొదలయ్యాయి. కనుక విజ్ఞానం కూడా మీ సేవకు సహాయకారి. బాగా లాభం పొందండి, మీ కోసమే వాటిని కనిపెట్టారు. రోజురోజుకీ ఎన్ని కొత్త కొత్త విషయాలు వస్తున్నాయో చూడండి. అంటే డ్రామా మీకు సహయోగం ఇస్తుంది, సాధనాలు మీకు సహయోగాన్నిస్తున్నాయి. మంచిది. **5. అందరు సదా సంతోషం కదా! సదా సంతోషమేనా? సదా సంతోషంగా ఉంటున్నాం అనేవారు చేతులెత్తండి. సదా సంతోషం. ఏ విషయం జరిగినా కానీ సంతోషం? విషయాలు వస్తుంటాయి, అయినా కానీ సంతోషంగా ఉంటున్నారా? ఉంటున్నారా? చేతులు పెద్దగా ఎత్తండి. వాటికి స్వాగతం చెప్తున్నారు కదా! భయపడటం లేదు, స్వాగతం చెప్తున్నారు. అవి మిమ్మల్ని అనుభవీగా తయారుచేస్తాయి. ఈ విఘ్నాలు అనుభవం అనే అథారిటీని పెంచుతాయి. మాయ వచ్చేసింది, మాయ వచ్చేసింది అని అనకండి. ఇది పరీక్ష, మాయ మాయ అంటూ మాయని ముందుకి తీసుకువెళ్తున్నారు. అది పరీక్ష. మాయ ఏమిటో మీకు తెలిసిపోయింది కదా, మాయ అంటే ఏమిటో ఎన్నో సంవత్సరాల నుండి తెలుసుకున్నారు. అందువలన మాయకి భయపడకండి, పరీక్షగా భావించి సంతోషంగా పరీక్ష వ్రాయండి, అనుభవం అనే క్లాసులో ముందుకి వెళ్ళండి. ముందు క్లాసుకి వెళ్ళటం ఇది, ఏమి చేయను, ఎలా చేయను అని అయోమయం అవ్వకండి. ఎందుకు, ఏమిటి అని బ్రాహ్మణుల ఆలోచించే పని లేదు. మీరు త్రికాలదర్శులు అందువలన ఎందుకు, ఏమిటి, ఎలా అనేవి రాకూడదు. పరీక్ష వచ్చింది అనుభవం అనే క్లాసులో ముందుకి వెళ్ళారు. సంతోషంగా ఉండండి. ఇప్పుడు అనుభవీగా అయిపోయారు మరియు అవుతూ ఉంటారు. మంచిది.**

విదేశాల టీచర్స్ చేతులెత్తండి. అందరూ, నిమిత్తమైన వారందరు, టీచర్స్ అంటే బాబా సమానం అని బాప్‌దాదా అంటారు. ఎందుకంటే బాబా ఎలాగైతే రోజూ మురళీ చెప్తూ ఉంటారో అదేవిధంగా మీరు కూడా మురళీ చెప్పే సింహాసనాధికారులు కదా! అంటే మీరు బాబాకి తోడు. తోడు స్వరూపంలో బాప్‌దాదా టీచర్స్ అయిన మీ అందరికీ భారతదేశ టీచర్స్ అయినా, విదేశీ టీచర్స్ అయినా కానీ అందరికీ విశేషంగా ఏమి ఇస్తున్నారు? శభాష్ పిల్లలూ! శభాష్!! మంచిది. ఇప్పుడు ఎవరైతే ఇక్కడ హాల్‌లో కూర్చున్నారో, ఎక్కడి వారైనా కానీ రెండవసారి మధువనానికి వచ్చినప్పుడు, బాబాని కలుసుకున్నప్పుడు బాప్‌దాదా ఏమి చూడాలనుకుంటున్నారు? చెప్పనా? పురుషార్థంలో ఇది ఉండకూడదు అని ఏదో ఒక స్వభావం గురించి మీరు అనుకుంటూ ఉంటారు కదా, ఇది ఉండకూడదు అని అందరు అనుకుంటారు కానీ దానిని పరివర్తన చేసుకుని రావాలి. చేసుకుంటారా? ఇలా మిమ్మల్ని మీరు చూసుకోవాలి ఎందుకంటే ఇతరులు ఎప్పుడు చూడాలి.

Created by Universal Document Converter

ఇది చేయడానికి తయారుగా ఎవరు ఉన్నారు? రెండు చేతులు ఎత్తండి. బిందువు పెట్టేశారు కదా. తర్వాత బాప్‌దాదా వారికి చిన్నదో, పెద్దదో ఏదొక బహుమతి ఇస్తారు. పరివర్తన మహోత్సవాన్ని జరుపుతారు. ఇష్టమే కదా! మీ మీ క్లాసుల్లో వారికి కూడా చెప్పండి, ఎంత పరివర్తన చేసుకున్నా మంచిదే. సమయాన్ని సమీపంగా తీసుకువస్తారు. మంచిది.

నలువైపుల ఉన్న ధైర్యవంతులైన పిల్లలకు తండ్రి సహాయం చేస్తారు, మధురాతి మధురమైన పిల్లలకు బాప్‌దాదా ప్రియస్మృతులు ఇస్తున్నారు. ఈ సంవత్సరం మీ గురించి అయినా లేక సేవాకేంద్రం గురించి అయినా లేదా విశ్వాత్మల గురించి అయినా ఏదొక ప్లాన్ తయారుచేయాలి దాని ద్వారా సేవాబలం మరియు ఫలం సర్వాత్మలకు ప్రాప్తించాలి. నలువైపుల ఉన్న పిల్లలందరికీ బాప్‌దాదా యొక్క విశేష మనస్పూర్వక ప్రియస్మృతులు స్వీకరించండి, ఓంశాంతి.

ప్రశ్నలు

1.వర్తమాన సమయంలో మాయ విశేషంగా ఏ రెండు రూపాలలో వస్తుంది?
2. వ్యర్థ సంకల్పాలకు వీడ్కోలు పలకటం ఎలా?
3. ముమ్ముందు ఎలాంటి పరిస్థితులు రానున్నవి? ఆ సమయంలో ఏ అభ్యాసం అవసరం?
4. ప్రస్తుత సమయంలో ఏ సేవ చాలా అవసరం?
5. విఘ్నాలు ఎందుకు వస్తాయి?

## స్వపరివర్తన వేగాన్ని తీవ్రం చేసుకుని స్వభావ సంస్కారాల సమాప్తి సమారోహాన్ని జరుపుకోండి, ప్రతి సంకల్పం, మాట మరియు కర్మలో బ్రహ్మాబాబాని అనుసరించండి ....15-11-10

ఈరోజు బాప్‌దాదా అందరి మస్తకంలో మెరుస్తున్నటువంటి మూడు భాగ్యరేఖలను చూస్తున్నారు. 1. తండ్రి ద్వారా పాలన యొక్క భాగ్యం, 2. శిక్షకుని రూపంలో శిక్షణ యొక్క భాగ్యం, 3. సద్గురువు ద్వారా వరదానాల యొక్క భాగ్యం. ఈ మూడు భాగ్యాలు మెరుస్తూ చూశారు. ప్రతి ఒక్కరి మస్తకం ఈ మూడు భాగ్యాలతో మెరుస్తూ ఉంది. ఇటువంటి భాగ్యం మరెవరి మస్తకంలోను మెరుస్తూ కనిపించటం లేదు. కానీ మీ అందరి మస్తకం భాగ్యంతో మెరుస్తూ ఉంది. మీరందరు కూడా మీ భాగ్యాన్ని మీరు చూసుకుంటున్నారు కదా! బాప్‌దాదా చూశారు, భాగ్యం అయితే అందరికీ లభించింది కానీ భాగ్యం యొక్క మెరుపు అందరిదీ ఒకేవిధంగా లేదు. కొందరి మెరుపు చాలా ప్రకాశంగా ఉంది, కొందరి మెరుపు కొంచెం తక్కువగా కనిపిస్తుంది. బాప్‌దాదా అయితే అందరికీ ఒకేసారి, ఒకేవిధంగా భాగ్యాన్ని ఇచ్చారు. చదువు ఒకటే చదివిస్తున్నారు, పాలన కూడా ఒకేవిధంగా ఇచ్చారు మరియు వరదానాలు కూడా ఒకేవిధంగా ఇచ్చారు. ఆదిరత్నాలు మరియు తర్వాత వచ్చిన వారికి అందరికీ ఒకే మురళీ ద్వారా పాలన లభిస్తుంది, చదువు లభిస్తుంది. వరదానం కూడా ఒకటే అందరికీ లభిస్తుంది. ఆదిరత్నాలకు వేరే మురళీ ఏమీ ఉండదు, ఒకటే ఉంటుంది. కానీ భాగ్యం నెంబరువారీగా మెరుస్తూ కనిపిస్తుంది. తండ్రి యొక్క ప్రేమపూర్వక పాలన అందరికీ ఒకేవిధంగా లభిస్తూ ఉంది. ప్రతి ఒక్కరి సేటి

Created by Universal Document Converter

నుండి నా బాబా అని వస్తుంది. ముందు వచ్చినా, వెనుక వచ్చినా కానీ ప్రతి ఒక్కరు అధికారంతో నా బాబా అని అంటారు. బాబా నుండి ప్రేమ లభించిందా అని ఎవరిని అడిగినా అందరికంటే ఎక్కువగా నాకు బాబా నుండి ప్రేమ లభిస్తుంది అని పొంగిపోతూ చెప్తారు. మనస్సుతో నా బాబా అనేవారు పొంగిపోతూ ఏమి చెప్తారు? నా ప్రేమ అందరికంటే ఎక్కువ. బాబా ప్రేమ మొదట నాపైనే ఉంటుంది అంటారు ఎందుకంటే ప్రేమయే బాబా ఇచ్చే పాలన. నా బాబా అనటం ద్వారా మీరు బాబావారిగా అయిపోయారు మరియు బాబా మీవారిగా అయిపోయారు.

ఈరోజు మీరందరు ఇక్కడకి వచ్చారంటే ప్రేమ అనే విమానంలో వచ్చారు. ప్రేమ ఆకర్షించి అందరినీ ఇక్కడికి తీసుకువచ్చింది. అందరు ప్రేమతో, విశ్రాంతిగా చేరుకున్నారు. ఈ పరమాత్మ ప్రేమ ఇప్పుడు ఈ సంగమయుగంలోనే ప్రాప్తిస్తుంది. కనుక బాప్‌దాదా కూడా ఇటువంటి పాత్రులైన ఆత్మలను చూసి ఏమంటున్నారు? ఓహో పిల్లలూ! ఓహో!! కోట్లలో కొద్దిమంది అయిన మీరు పాత్రులయ్యారు మరియు ప్రతి కల్పం మీరే పాత్రులవుతారు. నడుస్తూ, తిరుగుతూ ఈ నషా ఉంటుంది కదా! మీ మనస్సు కూడా ఓహో నా భాగ్యం అని పాడుతుంది. ఈ పాట పాడుకుంటూ ఉన్నారు కదా! ఈ పిల్లలందరు అధికారులు అని బాబాకి కూడా సంతోషంగా ఉంటుంది. ఎవరూ కూడా మిమ్మల్ని మీరు పరమాత్మ ప్రేమలో తక్కువగా భావించటం లేదు కదా. ప్రేమలో అందరు పాస్ అయిపోయారు. బాప్‌దాదా అడుగు తున్నారు, అందరికంటే ఎక్కువ ప్రేమ ఎవరికి ఉంది? ఎవరు చెప్తారు? మా ప్రేమ తక్కువైనది కాదు అని అందరికీ తెలుసు, బాబా కూడా అంటున్నారు ప్రేమ అనే సబ్జక్టులో అందరు పాస్ అయిపోయారు, కనుకనే నా బాబా అని అంటున్నారు. ఎంత ప్రేమ ఉందో ప్రతి ఒక్కరికీ తెలుసు. బాప్‌దాదా చూశారు, ప్రేమ అనే సబ్జక్టులో అందరు పాస్ అయిపోయారు కానీ ఇప్పుడు సమయాన్ని అనుసరించి స్వపరివర్తన  అవసరం. కేవలం స్వ పరివర్తన,  చెప్పాను కదా, ఈ సమయంలో స్వపరివర్తనలో విశేష సంస్కారాల పరివర్తన, స్వభావాల పరివర్తన  అవసరం.

ఇప్పుడు కొత్త సంవత్సరం ప్రారంభమైంది కనుక స్వ పరివర్తన యొక్క వేగం తీవ్రంగా ఉండాలి. చేస్తున్నారు కూడా, ధ్యాస కూడా ఉంది కానీ ఇప్పుడు వేగం తీవ్రమవ్వాలి. బాప్‌దాదాకి గుర్తు ఉంది, ఇంతకు ముందు కూడా బాప్‌దాదాకి ప్రతిజ్ఞ చేశారు కొత్త సంవత్సరంలో స్వ పరివర్తన, సంస్కారాల పరివర్తన చేసుకోవలసిందే కానీ బాప్‌దాదా చూశారు, సంస్కారాల పరివర్తనలో ఎంత తీవ్రపురుషార్థం ఉండాలో అంత తీవ్రవేగం ఉండాలి. మీరందరు ఏమని భావిస్తున్నారు, సమయానుసారం ఎంత తీవ్రవేగం ఉండాలో దాని అనుసారంగా అందరిదీ తీవ్రపురుషార్థం ఉందా లేక ఇంకా ఉండాలా? ఎందుకంటే సమయానుసారం సమయంలో పరివర్తన తీవ్రంగా వస్తూ ఉంది కనుక మీ పరివర్తన కూడా తీవ్రంగా ఉండాలి. సంకల్పం చేయగానే అయిపోవాలి. కాగితంపై బిందువు పెట్టినంత సహజంగా అయదార్థ సంకల్పాలు సమాప్తి అయిపోవాలి. బిందువు పెట్టడానికి ఎంత సమయం పడుతుంది! అయదార్థం అంటే తప్పు సంకల్పాలు ఇంత తీవ్రంగా పరివర్తన అయిపోవాలి. ఇటువంటి వేగాన్ని బాప్‌దాదా కోరుకుంటున్నారు మీరు చేయగలరా? ఉందా ధైర్యం? ఇప్పటి నుండి ఇంత వేగంగా బిందువు పెట్టగలం అన్నవారు చేతులెత్తండి, ధైర్యవంతులైన పిల్లలకు బాబా సహాయం చేస్తారు. పిల్లల యొక్క ధృడ సంకల్పానికి బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. బాప్‌దాదా ఇంతకు ముందు

Created by Universal Document Converter

కూడా చెప్పారు దృడ సంకల్పం యొక్క సంకల్పాలు ఎలా ఉంటాయంటే చేయాల్సిందే అని అంటారు. అయితే ఈనాటి సభలో అందరు ధృడ సంకల్పం చేశారు కదా! మీరు చూశారు, దాదీలు చూశారు, చాలామంది చేతులెత్తారు. చూశారా! అయితే రేపటి నుండి స్వభావ సంస్కారాల సమాప్తి మహోత్సవాన్ని జరుపుకోవాలి. జరుపుకుంటారా? చేతులెత్తినవారు మరలా చేతులెత్తండి, మహోత్సవం జరుపుకుంటారా? ఈ మహోత్సవాన్ని చాలా ఘనంగా జరుపుకోవాలి. ఎలాగైతే ధైర్యంగా లక్ష్యం పెట్టుకున్నారో అలాగే ధైర్యంతో లక్షణాలు ధారణ చేస్తే ఇదేమీ పెద్దవిషయం కాదు. మీ లక్ష్యం బాబా సమానంగా అవ్వటం కనుక ఇప్పుడు లక్ష్యం మరియు లక్షణాలను ఒకటి చేయండి. బ్రహ్మాబాబాను అనుసరించండి. ఏ సంకల్పం, మాట, కర్మ చేసినా బ్రహ్మాబాబాతో కలిపి చూసుకోండి. అనుసరించండి. ప్రపంచంలో కాపీ చేయటం అనేది నిషేదం కానీ బాప్‌దాదా చెప్తున్నారు బ్రహ్మాబాబాని కాపీ చేయండి. నిరాకారి బాబాకి అయితే దేహం లేదు కనుక దేహభ్రాంతి ఏముంటుంది! కానీ బ్రహ్మాబాబా దేహధారియే కదా! సమర్పణ అయిన వారు చేతులెత్తండి, సమర్పణ అయిన వారు చేతులెత్తండి. సమర్పణ అయినప్పుడు ఏ సంకల్పం చేశారు? తనువు, మనస్సు, దనం అన్నీ నీవే అని సంకల్పం చేశారు కదా! చేశారా? చేశారు! చేతులెత్తండి. తనువు నాది కాదు, ధనం నాది కాదు అని అర్పణ చేశారు కదా అయితే బ్రహ్మాబాబా ఏవిధంగా అయితే సేవార్థం శరీరాన్ని ఇచ్చారు, ఈ శరీరం నాది కాదు, సేవార్థం ఉంది అని బ్రహ్మాబాబాకి తెలుసు. అయితే **1. మీరు తనువు, మనస్సు, ధనాలు మూడింటినీ అర్పణ చేశారు అంటే మీ శరీరం బాబా సేవార్థం నిమిత్తంగా ఉంది. ఎలాగైతే బ్రహ్మాబాబా శరీరం సేవార్థం ఉందో అలాగే మీ శరీరం కూడా మీది కాదు, సేవార్థం ఉంది. మరయితే దేహభ్రాంతి లేదా దేహాభిమానం యొక్క సంస్కారాలు ఉండవచ్చా? ఈ తనువు విశ్వ సేవార్థం ఉంది, నాది కాదు, బాబా మీకు సేవార్థం ఇచ్చారు అని స్మృతిలో ఉంచుకోండి.** దేహభ్రాంతి లేదా దేహాభిమానం చాలా నష్టం చేస్తుంది. దేహాభిమానం కంటే దేహభ్రాంతి కొంచెం తేలికైనది. కానీ రెండూ ఇచ్చేశారు కదా! (సమర్పణ) ఫారమ్ నింపేటప్పుడు ఏమి వ్రాస్తారు? టీచర్స్ ఫారమ్ నింపిస్తారు కదా అందులో ఏముంటుంది? ఇప్పుడిక నా ఈ జీవితం సేవార్థం అని ఉంటుంది కదా! బ్రాహ్మణులుగా అయిన ప్రతి ఒక్కరు బాప్‌దాదా చేసిన ప్రతిజ్ఞ ఏమిటంటే తనువు, మనస్సు, ధనాలు బాబావి, నావి కాదు. దేహభ్రాంతి లేదా దేహాభిమానంలో ఉంటేనే సంస్కారాలు వస్తాయి. సంస్కారాల సమాప్తి గురించి ఈరోజు కూడా ప్రతిజ్ఞ చేశారు, ఎందుకంటే బాబాని ప్రత్యక్షం చేయటంలో ఇవే విఘ్నం వేస్తున్నాయి. అందరికీ ఈ ఉల్లాసం ఉంది, బాప్‌దాదా వింటూ ఉంటారు, బాబాని ప్రత్యక్షం చేయండి అని చెప్తూ ఉంటారు కూడా. **2. ఇప్పటి వరకు బ్రహ్మాకుమారీ, కుమారులు ప్రత్యక్షమయ్యారు, భగవంతుడు తండ్రి వచ్చేశారు అని బాబా ప్రత్యక్షత గుప్తంగా ఉంది. పురుషార్థం చేస్తున్నారు కానీ మన తండ్రి వచ్చేశారు, భగవానువాచ ఇది, బ్రహ్మాకుమారీల ఉవాచ కాదు అనే ఈ ధ్వని ప్రత్యక్షంగా వ్యాపించాలి. ఇప్పుడు ఈ ప్రత్యక్షత జరగవలసిందే. స్వభావ సంస్కారాలు పరివర్తన అవ్వాలి. మీ ఒకొక్కరి ముఖం మరియు నడవడిక ద్వారా ప్రత్యక్షత జరుగుతుంది. బాబాని ప్రత్యక్షం చేయాలి, చేస్తున్నారు కానీ భగవంతుడు వచ్చేశారు, తండ్రి వచ్చేశారు అని అందరి చెవులలో ఈ ధ్వని మారుమ్రోగాలి.** చేయి బాగా ఎత్తారు. బాప్‌దాదాకి సంతోషం అందరి మనస్సులో సంలగ్నత ఉంది మరియు జరగవలసిందే. ఎలాగైతే రేపటి నుండి స్వభావ సంస్కారాలను పరివర్తన చేసుకుంటారో అలాగే

Created by Universal Document Converter

దీని కొరకు సాధనం ఏమిటంటే ప్రతి బ్రాహ్మణాత్మ తన చార్ట్‌లో శుభ భావన, శుభ కామనపై విశేష ధ్యాస పెట్టవలసి ఉంటుంది. ఎంత సమయం శుభ భావన, శుభ కామన పెట్టుకోగలరు అని ప్రపంచంలోని వారికి పనిచెప్పారు కదా! వారికి చెప్పారు అంటే మీరు పెట్టుకోగలరు కదా! **3. ఏ సమయంలోనైనా ఎవరి స్వభావ సంస్కారాలను అయినా ఎదుర్కోవలసి వస్తుందంటే ఆ సమయంలో ఆ ఆత్మ పట్ల మీకు శుభ భావన, శుభ కామన లేనప్పుడే ఎదుర్కోవలసి వస్తుంది. మీరు కూడా అమృతవేళ సంకల్పం చేయండి - నేను ప్రతి ఆత్మ పట్ల శుభ భావన, శుభ కామన పెట్టుకోవాలి అని. అప్పుడు మీరు ఏదైతే పరివర్తన అవ్వాలని సంకల్పం చేశారో అది పూర్తవు తుంది. విషయాలు వస్తాయి, విషయాల పని రావటం, ఎందుకంటే మాయ కదా! కానీ మీ పని దానిపై విజయం పొందటం.** రేపు పరస్పరం గ్రూపులు తయారుచేసుకుని నిమిత్తమైన వారు ఆత్మిక సంభాషణ చేసుకుని చేసిన సంకల్పాన్ని ప్రత్యక్ష కర్మలోకి ఏవిధంగా తీసుకురావాలో మాట్లాడుకోండి. సమాప్తి అంటే బిందువు పెట్టేయాలి. చేయి ఎత్తారు కదా, ముందు ఉన్నవారు చేతులెత్తారు కనుక మీరు నిమిత్తంగా అవ్వవలసి ఉంటుంది. **4. మొట్టమొదట్లో బ్రహ్మాబాబా దగ్గరకి ఎన్ని రకాల సంస్కారాల వాళ్ళు వచ్చారు, ఆదిలో బ్రహ్మాబాబా సంస్కారాల ఆటలు ఎన్ని చూశారో! కానీ బాబా సహయోగం ద్వారా ముందుకి వెళ్ళారు మరియు ఇతరులను తీసుకువెళ్ళారు. దానికి ఫలితంగా ఈరోజు ఎంతమంది అయ్యారో చూడండి. కదిలించే విషయాలు వచ్చినా కానీ అచంచలంగా ఉన్నారు దాని పరిణామంగా ఎన్ని సేవాకేంద్రాలు తెరవబడ్డాయి, ఎన్ని కార్యక్రమాలు జరుగుతున్నాయి!**

ఈనాడు ఎన్ని కార్యక్రమాలు జరుగుతున్నాయి? జరిగాయి కదా? ఈ ఫలితం అంతా బ్రహ్మాబాబా ధైర్యానిది. మొదట బ్రహ్మాబాబా ఒక్కరే ఉన్నారు, మీరు తర్వాత వచ్చారు కానీ మొదట బ్రహ్మాబాబా ఒక్కరే ధైర్యం పెట్టుకున్నారు మీకు అయితే చాలామంది సహయోగులు ఉన్నారు. కనుక బ్రహ్మాబాబాని అనుసరించండి. అందరు మిమ్మల్ని మీరు బ్రహ్మాబాబాకి పిల్లలుగా, కలిసి ఉండే పిల్లలుగా భావిస్తున్నారు కదా, కలిసి ఉన్నారు, కలిసి వెళ్తారు మరియు బ్రహ్మాబాబాతో పాటు రాజ్యంలోకి వస్తారు. ఇప్పుడు సమయం ఉంది, ఎలాగైతే బ్రహ్మాబాబా ధైర్యం పెట్టుకున్నారు. ఫలితం చూస్తున్నారు అలాగే మీరు సంఘటనలో ధైర్యం అనే అడుగు ముందుకి వేయండి అప్పుడు జరగనిది ఏముంటుంది! కల్పకల్పం జరిగింది, జరగవలసిందే.

అయితే ఇప్పుడు బాబా ఏమి కోరుకుంటున్నారో విన్నారా? మీరందరు కేవలం ఒక విషయం చేయండి అదేమిటంటే సాధారణ పురుషార్థాన్ని తీవ్ర పురుషార్థంలోకి పరివర్తన చేయండి. బాప్‌దాదా చూశారు, అక్కడక్కడ సోమరితనంగా ఉంటున్నారు. అదే అయిపోతుంది, విజయం మా జన్మసిద్ధఅధికారం... ఇలా జ్ఞానం లెక్కతో చూస్తే నిజమే కానీ సోమరితనంతో కూడా ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారు. ఏ పని ఆగదు, అయిపోతుంది, అదే జరిగిపోతుంది ఇలా అంటున్నారు. 1. ఇవే మాటలు పురుషార్థానికి సంబంధించి 2. సోమరితనం యొక్క మాటలు కూడా ఇవే. ఏ పని ఆగిపోదు, అన్నీ అవుతాయి... ఇది సోమరితనం, ఈ సంస్కారాన్ని కూడా పరిశీలించు కోవాలి. సోమరితనానికి గుర్తు ఏమిటంటే వారి జీవితంలో చిన్న చిన్న విషయాలకే అలసట కనిపిస్తుంది. ముఖంలో సంతోషం యొక్క మెరుపు కనిపించదు, సేవ ద్వారా పుణ్యం తయారవుతుందంటే ముఖంలో సంతోషం ఉండాలి కదా. కానీ పదేకి ఒకమైన అలసటకు

Created by Universal Document Converter

కారణం ఏదొక రకమైన సోమరితనం. చేయాలనుకుంటే సంతోషంతో చేయండి. మీ ముఖం సేవ చేయాలి, నడవడిక సేవ చేయాలి. ఈరోజు ఎక్కువమంది సమాప్తి చేసుకుంటాం అని చేతులెత్తటం చూసి బాప్‌దాదా మాటిమాటికీ శుభాకాంక్షలు ఇస్తున్నారు.

మంచిది, ఈ గ్రూపులో మొదటిసారి వచ్చినవారు చేతులెత్తండి. చూడండి ఎంతమంది ఉన్నారు! చాలామంది ఉన్నారు. చేతులూపండి, మొదటిసారిగా మీ తండ్రిని కలుసుకోవడానికి వచ్చారు కనుక మీ అందరికీ శుభాకాంక్షలు. విశేషంగా సమయాన్ని అనుసరించి ఇప్పుడు తీవ్రపురుషార్ధం చేయాలి. మరియు బాప్‌దాదా చెప్పేది ఏమిటంటే ఎవరైతే ఢీలా ఢీలాగా కాకుండా తీవ్రపురుషార్ధం చేస్తారో వారు ఆఖరున వచ్చినా కానీ వేగంగా వెళ్ళి మొదటి నెంబరు అయిపోవచ్చు. ఇలాంటి అద్భుతం చేయాలి. అవకాశం ఉంది. మేము వచ్చిందే ఆఖరున అని అనుకోకండి. అలాంటిదేమీ లేదు, వేగంగా వెళ్ళగలరు. కానీ ప్రతి సమయం తీవ్ర పురుషార్ధం చేయాలి. మారవలసిందే. చేస్తాం, ఆలోచిస్తాం అనకూడదు. మీ ఇల్లు బావుందా, దాత ఇల్లు బావుందనిపిస్తుందా? మీ సోదరీ సోదరులందరు మీకు స్వాగతం చెప్తున్నారు.

**నలువైపుల ఉన్న బ్రాహ్మణ పిల్లలందరికీ బాప్‌దాదా యొక్క స్నేహ సంపన్న ప్రియస్మృతులను స్వీకరించండి. బాప్‌దాదాకి తెలుసు, దూరంగా కూర్చుని కూడా కొంతమంది పిల్లలు చూస్తున్నారు, కలయిక జరుపు కుంటున్నారు, నలువైపుల ఉన్న అలాంటి పిల్లలకు బాప్‌దాదా చెప్పేది ఏమిటంటే ఎలాగైతే ఇప్పుడు అందరు చాలామంది సంస్కారాల సమాప్తి గురించి చేతులెత్తారు కదా, ఇప్పుడు మీరందరు కూడా ఒకే సంకల్ప రూపీ చేతులెత్తుతున్నారు, మేమందరం కలిసి సమాప్తి సమయాన్ని సమీపంగా తీసుకువచ్చేటందుకు ఈ సంకల్పం చేస్తున్నాం మరియు నలువైపుల సమయాన్ని సంపూర్ణం చేసేటందుకు మన తండ్రి వచ్చేశారు అని బ్రహ్మాబాబా, శివబాబా ఇద్దరినీ ప్రత్యక్షం చేస్తాం. అందరి నోటి నుండి బాబాని ప్రత్యక్షమవ్వాలి. ఇప్పుడు ఈ సంవత్సరంలో ఇదే ధృఢ సంకల్పం పెట్టుకోండి బాబాని ప్రత్యక్షం చేసి తీరుతాం. సగం పని చేశారు, తండ్రి పిల్లలను విశ్వం ముందు ప్రత్యక్షం చేశారు, ఇప్పుడిక పిల్లల పని ఏమిటంటే భగవంతుడు వచ్చేశారు అనే ధ్వని విశ్వంలోని ప్రతి ఒక్కరికీ చేరాలి. బాప్‌దాదా అందరినీ చూస్తూ ప్రతీ ఒక్కరికీ మనస్ఫూర్వక స్నేహాన్ని, ప్రేమను, ఉత్సాహ ఉల్లాసాల సహితంగా ప్రియస్మృతులు ఇస్తున్నారు.**

ప్రశ్నలు

**1.** దేహాభిమానం ఏవిధంగా సమాప్తి అవుతుంది?

**2.** సేవలో ఇప్పుడు ఏ ప్రత్యక్షత అవసరం?

**3.** ఇతరుల సంస్కారాలు మనల్ని ఎదుర్కోకూడదు అంటే ఏమి చేయాలి?

**4.** బ్రహ్మాబాబా యొక్క ధైర్యం ఎంత గొప్పది?

Created by Universal Document Converter

## ప్రతీ గంట మనస్సుతో వ్యాయామం చేసి మనస్సుని శక్తిశాలిగా తయారుచేసుకోండి, బాబాయే మీ ప్రపంచం అయినప్పుడు సంస్కారాలు కూడా బాబా సమానంగా తయారుచేసుకోండి ....30-11-10

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరినీ ఒకే దేశవాసిలు, అదే మీ అందరి వాస్తవ దేశం, ఆ ఒక్క దేశం ఎంత ప్రియమైనది! బాప్‌దాదా కూడా పిల్లలందరినీ కలుసుకునేటందుకు ఆ దేశం నుండే వచ్చారు. పిల్లలకు తండ్రిని కలుసు కుంటున్నందుకు సంతోషం మరియు తండ్రికి పిల్లలను కలుసుకుంటున్నందుకు సంతోషం. ఈరోజు బాప్‌దాదా పిల్లలందరి స్వరూపాలలో విశేషంగా అయిదు రూపాలను చూస్తున్నారు అందువలనే పంచముఖి బ్రహ్మ గురించి మహిమ చేస్తారు. అయితే మీ పంచ రూపాలు ఏమిటో తెలుసు కదా! **1. జ్యోతిబిందు రూపం; ఈ రూపం మీ ముందుకి వచ్చిందా! ఎంత మెరుస్తూ ఉన్న ప్రియమైన రూపం అది. 2. దేవతారూపం; ఈ రూపం కూడా ఎంత ప్రియమైనది మరియు అతీతమైనది! 3.మధ్యలో పూజ్యనీయ రూపం 4.సంగమ యుగ వాసులు బ్రాహ్మణరూపం; ఇది కూడా ఎంత గొప్పది! 5. ఫరిస్తా రూపం. ఈ అయిదు స్వరూపాలు ఎంత ప్రియమైనవి!** బాప్‌దాదా ఈరోజు పిల్లలకు మనస్సు యొక్క వ్యాయామాన్ని నేర్పిస్తున్నారు ఎందుకంటే మనస్సు అప్పుడప్పుడు పిల్లలను తనవైపుకి లాక్కుంటుంది. కనుక ఈరోజు బాప్‌దాదా మనస్సుని ఏకీరసంగా తయారుచేసుకునేటందుకు వ్యాయామాన్ని నేర్పిస్తున్నారు. రోజంతటిలో ఈ పంచ రూపాల యొక్క వ్యాయామం చేయండి మరియు ఏ రూపం గురించి ఆలోచిస్తే ఆ రూపాన్ని మనస్సులో అనుభవం చేస్కోండి. జ్యోతిబిందువు అనగానే ఆ మెరిసే రూపం ఎదురుగా వచ్చేయాలి. అలాగే అయిదు స్వరూపాలను ఎదురుగా తీసుకురండి మరియు ఆ రూపాలను అనుభవం చేసుకోండి. ప్రతి గంటకి అయిదు సెకండులు ఈ వ్యాయామం చేయండి. సెకండులు కాకపోతే అయిదు నిమిషాలు అయినా చేయండి. ప్రతి రూపాన్ని ఎదురుగా తెచ్చుకోండి, అనుభవం చేసుకోండి. మనస్సుని ఈ ఆత్మిక వ్యాయామంలో నిమగ్నం చేయండి అప్పుడు మనస్సు సదా సరిగ్గా ఉంటుంది. ఎలాగైతే శారీరక వ్యాయామం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచు తుందో అలాగే ఈ వ్యాయామం మనస్సుని శక్తిశాలిగా ఉంచుతుంది. ఒక్క సెకండు అయినా కానీ మనస్సులో ఆ రూపాన్ని తెచ్చుకోండి. దీనిని సహజంగానే అర్థం చేసుకుంటున్నారు కదా లేక కష్టంగా అనిపిస్తుందా? కష్టంగా అనిపించదు ఎందుకంటే ఈ వ్యాయామం మీరు అనేకసార్లు చేసి ఉన్నారు. ప్రతి కల్పం చేశారు. మీ రూపాన్ని మీరు ఎదురుగా తెచ్చుకోవటంలో శ్రమ ఏమీ ఉండదు. ఒకొక్క రూపం ఎదురుగా వస్తూనే ఆ రూపానికి ఉన్న విశేషతలు అనుభవమౌతాయి. అప్పుడప్పుడు కొంతమంది పిల్లలు అంటున్నారు - మేము ఈ రూపంలో అనుభవం చేసుకోవాలనుకుంటున్నాం కానీ మనస్సు మరోవైపుకి వెళ్ళిపోతుంది. ఎంత సమయం ఎక్కడ మనస్సుని లగ్నం చేయాలనుకుంటున్నామో అంత సమయం లగ్నం అవ్వడానికి బదులు వ్యర్థం లేదా అయదార్థ సంకల్పాలు వస్తున్నాయి. అప్పుడప్పుడు మనస్సులో సోమరితనం కూడా వచ్చేస్తుంది అంటున్నారు. కనుక బాప్‌దాదా ప్రతీ గంట 5 సెకండులు లేదా 5 నిమిషాలు ఈ వ్యాయామాన్ని అనుభవం చేయించాలను కుంటున్నారు. 5 నిమిషాలు మనస్సుని ఇటువైపు నడిపించండి. నడవటం ఇష్టంగా అనిపిస్తుంది కదా! ఆ తర్వాత మీ పనిలో నిమగ్నమైపోండి

Created by Universal Document Converter

ఎందుకంటే పనులు చేయవలసిందే. పనులు లేకుండా నడవమని కాదు. యజ్ఞ సేవ, విశ్వ సేవ అందరు చేస్తున్నారు మరియు చేయవలసిందే కూడా. 5 నిమిషాలు వ్యాయామం చేసిన తర్వాత మీ పని ఏదైతే ఉందో దానిలో నిమగ్నమైపోండి. 5 సెకండులు లేదా 5 నిమిషాలు అయినా కానీ సమయం దొరకదు అనేవారు ఎవరైనా ఉన్నారా? ఎవరైనా ఉంటే చేతులెత్తండి. 5 నిమిషాలు కూడా తీరిక లేనివారు ఎవరైనా ఉన్నారా? ఎవరూ లేరు. ఉన్నారా ఎవరైనా? అయితే అందరు సమయం తీయగలరు కదా! అయితే మాటిమాటికీ ఈ వ్యాయామం చేయండి అప్పుడు కార్యం చేస్తున్నా కానీ ఈ నషా ఉంటుంది ఎందుకంటే బాబా ఇచ్చిన మంత్రం కూడా మన్మనాభవ! ఇదే మంత్రాన్ని మనస్సు యొక్క అనుభవం ద్వారా మాయాజీత్‌గా అవ్వటానికి మీ మనస్సు ఒక యంత్రం అయిపోతుంది ఎందుకంటే బాప్‌దాదా ఎప్పుడో చెప్పేశారు మీకు ఎంతగా సమయం ముందుకి వెళ్తూ ఉంటుందో దానిని అనుసరించి ఒక్క సెకండులో బిందువు పెట్టవలసి వస్తుంది. ఈ వ్యాయామం చేయటం ద్వారా మన్మనాభవగా అవ్వడానికి సహాయం లభిస్తుంది. ఎందుకంటే బాప్‌దాదా చూశారు, ఎవరికి ఉపన్యాసం చెప్తున్నా కానీ లేదా ఎవరికైనా సందేశం ఇస్తున్నా కానీ ఏమి చెప్తున్నారు? మేము విశ్వాన్ని పరివర్తన చేసేవాళ్ళం అంటున్నారు కదా. అయితే విశ్వాన్ని పరివర్తన చేయాలంటే మొదట మీ మనస్సుని ఎంత శక్తిశాలిగా తయారు చేసుకోవాలంటే ఏ సమయంలో ఏ సంకల్పం చేయాలనుకుంటే ఆ సంకల్పమే మనస్సు చేయగలిగి ఉండాలి. సెకండులో ఆజ్ఞాపించండి, శరీరంలోని ఇతర కర్మేంద్రియాలను పైకి క్రిందకి ఎలాగైతే ఆజ్ఞాపించగలుగుతున్నారో అలాగే మనస్సు వ్యర్ధ అయదార్థ సంకల్పాల నుండి రక్షణగా ఉండాలి. మీరు మనస్సుకి యజమాని. నా మనస్సు అని అంటున్నారు కదా. కనుక మీ మనస్సు ఇంత అదుపులో ఉండడానికి ఈ మనస్సు యొక్క వ్యాయామం చెప్పటం జరిగింది.

బాప్‌దాదా చూశారు, మేము మనస్సుని జయించి జగత్తుని జయించే వారిగా అవ్వాలని ప్రతి ఒక బిడ్డ కోరుకుంటున్నారు. అందువలన రాబోయే సమయం కంటే ముందుగా ఎక్కడ కావాలంటే అక్కడ సహజంగా మనస్సు స్థిరం అయ్యే అభ్యాసం చేయండి. కనుక ఈరోజు బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు, ప్రతి ఒక్క బిడ్డ ఎంత శక్తిశాలిగా ఉండాలంటే సంకల్పం చేయగానే మనస్సు, బుద్ధి, సంస్కారాలు అదుపులో ఉండాలి. ఎవరికైతే ఈ అభ్యాసం ఉంటుందో వారు జగజ్జీత్‌గా తప్పకుండా అవుతారు. బాప్‌దాదాతో, పరివారంతో ప్రేమ అందరికీ ఉంది. పిల్లలకి బాబాపై ఎంత ప్రేమ ఉందో అంతకంటే ఎక్కువ బాబాకి పిల్లలపై ఉంది. పిల్లలు మంచి తెలివిగా నా బాబా, నా బాబా అంటూ బాబాని తమవారిగా చేసేసుకున్నారు. ప్రతి ఒక్కరు నిశ్చయంతో అంటారు–నా బాబా, ప్రియమైన బాబా మరియు బాబా కూడా మాటిమాటికి నా పిల్లలూ అని అంటూంటారు. అర్ధకల్పం మాయని మీదానిగా చేసుకున్నారు కనుక మాయకి కూడా మీరంటే ప్రేమ ఉంటుంది అందువలన అది మాటిమాటికీ రావడానికి ప్రయత్నిస్తూ ఉంటుంది కానీ ఎవరైతే మనస్సుతో నా బాబా అంటారో వారికి బాబా యొక్క సహయోగం లభిస్తుంది. ఒక్కసారి మనస్సుతో నా బాబా అని అన్నారంటే వేయిసార్లు శక్తిశాలి సహాయం అందించడానికి బాబా బంధించబడి ఉన్నారు. అనుభవం ఉంది కదా! సమయానికి ఈ అనుభవాన్ని ప్రత్యక్షంలోకి తీసుకురండి. బాప్‌దాదా పిల్లల యొక్క ఒక విషయం చూసి మనస్సులో నవ్వుకుంటూ ఉంటారు. అది ఏ విషయమో తెలుసా? అందరు అంటున్నారు బాబాయే నా ప్రపంచం అని,

Created by Universal Document Converter

అంటున్నారు కదా బాబాయే నా ప్రపంచం అని. అంటున్నాం అనేవారు చేతులెత్తండి. మంచిది. బాబాయే మీ ప్రపంచం, మరే ప్రపంచం మీకు లేదు కానీ మరొకటి ఉంది అది ఏమిటి? సంస్కారం. బాబా తప్ప మరే ప్రపంచం లేదు కానీ సంస్కారం ఎలా ఉత్పన్నమౌతుంది? ప్రస్తుత సమయాన్ని బట్టి బాప్‌దాదా సంస్కారం అనే మాటను తొలగించాలి అని అంటున్నారు. తొలగించు కోగలరా? తొలగించగలరా? ఇక నుండి సంస్కారం విఘ్నరూపంగా అవ్వదు అని ధృడ సంకల్పం చేయగలరా. ఈరోజు కూడా ధృడ పురుషార్ధం ద్వారా వాటిని సమాప్తి చేసుకునే తీరుతాం అనుకోవచ్చు. ఉందా ధైర్యం? ధైర్యం ఉందా? ఇంతకు ముందు కూడా చేతులెత్తారు కానీ పరిశీలించుకోండి ఏ సంకల్పం అయితే చేశామో అది జరుగుతుందా? **2. లక్ష్యం ఇవ్వటం బాబా పని, బాబా చెప్పింది చేసి తీరాల్సిందే అని చేయటం పిల్లల పని.** దీనికి కూడా ఒక తారీఖు నిర్ణయించుకోండి. అందరు కలిసి చేసుకోలేకపోతే మొదట ఒకొక్కరే చేసుకోండి. చేయగలరు. చేయగలిగితే చేయిఎత్తండి. అయితే చేశారా? చేయగలిగినప్పుడు చేశారా? డబల్ విదేశీయులు తారీఖు నిర్ణయించుకున్నారా? మంచిది, ఎదురుగా ఉన్నవారు నిర్ణయించుకున్నారా? నిర్ణయించుకున్న తారీఖుని బాప్‌దాదాకి వ్రాసి ఇవ్వండి. బాప్‌దాదా కూడా పిల్లలు పరీక్షలో పాస్ అయ్యేటందుకు సాహసాన్ని ఇస్తారు కదా! ఆ తర్వాత ఓహో పిల్లలూ ఓహో అని పాడుకుంటారు. మహోత్సవం జరుపుతారు ఏదైతే సంకల్పం చేశారో దానిని ప్రత్యక్షంలోకి తీసుకువచ్చారు అని మహోత్సవం జరుపుతారు. ఎందుకంటే తేడా వస్తూ ఉంటుంది కదా! తారీఖు నిర్ణయించుకుంటే దానిలో ముందుకి వెళ్ళడానికి సమీపంగా వస్తారు కదా! తేడా అనేది మొదలవుతుంది. కనుక ఎవరైతే తారీఖు అనుసారంగా సంపన్నం అవుతారో వారికి బాప్‌దాదా మహోత్సవం జరుపుతారు. మీరు ఏది చేస్తారో అది చూసేవారు కూడా పరిశీలిస్తూ ఉంటారు ఎందుకంటే సంప్రదింపుల్లోకి వస్తారు కదా! సంస్కారాలు ఎవరొకరి దగ్గర బయటపడిపోతాయి కదా! ఎందుకంటే బాప్‌దాదా చూశారు, ప్రతి ఒక్కరికీ నేను మాస్టర్ సర్వశక్తివాన్ అనే శుద్ధ నషా ఉంది. మాస్టర్ కదా మీరు? సర్వశక్తివంతులు అయినప్పుడు సంకల్పాన్ని పూర్తి చేయటం కూడా శక్తియే కదా! మంచిది. ఈరోజు మొదటిసారిగా వచ్చిన వారు లేచి నిల్చోండి. చూడండి, ఎంతమంది వచ్చారో! బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. మధువనం వచ్చినందుకు శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. బాగా ఆలశ్యం అనే బోర్డు పెట్టకముందే వచ్చారు అందువలన మీ అందరి గురించి పరివారం అందరి యొక్క మరియు బాప్‌దాదా యొక్క శుభ ఆశ ఏమిటంటే సదా డబల్ పురుషార్ధం చేసి చివర్లో వచ్చినా కానీ వేగంగా వెళ్ళగలరు. ఉందా ధైర్యం! ఈరోజు వచ్చిన వారిలో ధైర్యం ఉందా? చివర్లో వచ్చినా కానీ వేగంగా వెళ్ళి మొదటికి రండి. మొదటి నెంబరులోకి రావాలి. మొదటి తరగతిలో మొదట రావాలి, రాగలరా. వేగంగా వెళ్ళి మొదటగా వస్తాం అనేవారు చేతులెత్తండి. మీపై మీకు నమ్మకం ఉందా? మంచిది. వెనుక ఉన్నవారు చేయగలిగితే చేతులు బాగా పైకి ఎత్తండి. మంచిది. కొద్దిమందే ఉన్నారు. పరివారం అందరు మరియు బాప్‌దాదా మీకు సహయోగాన్నిచ్చి ముందుకి తీసుకువెళ్ళాలను కుంటున్నారు అందువలన ఏ సెంటర్ తరపున వచ్చినా కానీ ఆ సెంటర్లో మీ ఈ ప్రతిజ్ఞను మాటిమాటికి గుర్తు చేసుకోండి. చేయగలరు అసంభవం ఏమీ కాదు, సంభవమే కానీ డబల్ ధ్యాస పెట్టాలి. చివర్లో వచ్చినా కానీ వేగంగా వెళ్ళి చూపిస్తే సెంటర్లో తీవ్రపురుషార్ధం యొక్క రోజుని జరుపుతారు. కార్యక్రమం ఏర్పాటు చేస్తారు. త్వరత్వరగా బాబా సమానంగా అయ్యే

Created by Universal Document Converter

చూపిస్తాం అని అందరి మనస్సులో ఉల్లాసం ఉంది. బాప్‌దాదా కూడా అమృతవేళ పిల్లలతో మాట్లాడుతున్నప్పుడు చాలా సంతోషిస్తున్నారు. ఓహో పిల్లలూ ఓహో అనుకుంటారు. బాప్‌దాదా తన సంతానంలో అందరికీ పాతవారైనా, కొత్తవారైనా కానీ చాలా చాలా మనస్ఫూర్వక శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఒక అడుగు మీది, వేయి అడుగులు బాబా సహాయం ఎందుకంటే ఇప్పుడు సమయం యొక్క పరివర్తన తీవ్రవేగంతో జరుగుతుంది. మంచిది.

ప్రశ్నలు

1. మన యొక్క పంచరూపాలు ఏవి?
2. బాబా పని ఏమిటి? మన పని ఏమిటి?

## నాది అనే దానిని నీది అనే దానిలోకి పరివర్తన చేసుకుని నిశ్చింతా చక్రవర్తి అవ్వండి, సెకండులో వ్యర్ధానికి బిందువు పెట్టే అభ్యాసిగా అయ్యి ప్రతి సంకల్పం మరియు సమయాన్ని సఫలం చేసుకోండి ....15-12-10

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క నిశ్చింతాచక్రవర్తులైన పిల్లలను చూస్తున్నారు. ఇటువంటి నిశ్చింతా చక్రవర్తుల యొక్క సభ ఇప్పుడే కనిపిస్తుంది ఎందుకంటే ఇప్పుడే బాబా మీ చింతలన్నింటినీ తీసుకుని నిశ్చింతాచక్రవర్తిగా తయారుచేస్తున్నారు అందువలన ఈ సభ ఈ సమయంలోనే మీకు కనిపిస్తుంది. ఇప్పుడు మీరు ఉదయం లేస్తూనే నిశ్చింతా చక్రవర్తి స్థితిలో స్థితులవుతున్నారు, తింటూ, త్రాగుతూ, కర్మ చేస్తూ ఏ చింత లేదు మీకు. నిద్రిస్తున్నా కానీ నిశ్చింత. లేస్తూ మరియు నిద్రిస్తూ ఇలా చక్రవర్తిగా మరియు నిశ్చింతగా అనుభవం చేసుకుంటున్నారా? ఎందుకంటే మీరందరు బాప్‌దాదాకి చింతని ఇచ్చేసి నషాను తీసుకున్నారు అందువలన నిశ్చింతాచక్రవర్తులు అయిపోయారు. నడుస్తూ నడుస్తూ ఏదైనా చింత వస్తే చింత ఏవిధంగా తయారుచేస్తుంది? నషా ఉంటే మీరు ప్రకాశంతో మెరుస్తూ ఉంటారు. ఒకవేళ చింత వస్తే చింత అనే గంప వస్తుంది. అయితే చెప్పండి ప్రకాశం యొక్క మెరుపు బావుంటుందా లేక చింత అనే గంప బావుంటుందా? నిశ్చింతా చక్రవర్తిగా ఉండటం మీకు కూడా ఇష్టమే కదా! మరియు అలాంటి స్థితిలో ఎగురుతూ ఉండేవారి మెరుస్తున్న ప్రకాశాన్ని చూసి ఇతరులకు కూడా ఎంతగానో ప్రియమనిపిస్తుంది. అందువలన బాప్‌దాదా సదా పిల్లలను నిశ్చింతా చక్రవర్తి స్థితిలో, ఆ స్మృతి స్వరూపంలో స్థితులు చేయాలనుకుంటారు. అందువలన భక్తిలో మీ చిత్రంలో కూడా మిమ్మల్ని ద్వి (డబల్) కిరీటధారులుగా చూపిస్తారు. 1. ప్రకాశ కిరీటం 2. వికారాలను జయించిన దానికి గుర్తుగా చక్రవర్తిత్వపు కిరీటం. రెండు కిరీటాలను చూపిస్తారు. అందువలన **1. సదా బాప్‌దాదా తన పిల్లలకు ఇదే శిక్షణ ఇస్తూ ఉంటారు - సదా మజాలో ఉండటం చాలా సహజం. ఎలా సహజం? హద్దులోని నావి అనేవి బాబాకి ఇచ్చేయండి. నాది అనే దానిని నీదిగా చేశారంటే నిశ్చింతాచక్రవర్తిగా అయిపోయారంటే. ఒకే మాట తేడా; నాది - నీది. ఆ ఒక్క మాటను మార్చేస్తే నిశ్చింతా చక్రవర్తి అయిపోతారు. సహజం కదా! నిశ్చింతా చక్రవర్తిగా అయ్యారు కదా? లేక ఇప్పటికీ చింత ఉందా? ఒకవేళ ఎప్పుడైనా ఉల్లాసానికి బదులు చింత వస్తుంటే నీది అని అనడానికి**

Created by Universal Document Converter

బదులు నాదిగా భావిస్తున్నారు కనుకనే చింత వచ్చింది. అయితే అందరి లక్ష్యం ఏమిటి, ప్రత్యక్షంగా చింత ఇచ్చేశారా లేక మధ్యమధ్యలో నషా వదిలేసి చింతలోకి వచ్చేస్తున్నారా? చింత వస్తుందా లేక నిశ్చింతా చక్రవర్తులుగానే ఉంటున్నారా? సదా నిశ్చింతాచక్రవర్తులుగా ఎవరైతే ఉంటు న్నారో వారు చేతులెత్తండి. నిశ్చింతా చక్రవర్తులు, పక్కాయేనా, లేక అప్పుడప్పుడా? నిశ్చింతాచక్రవర్తులైన వారు చేయి బాగా ఎత్తండి. అప్పుడప్పుడు ఉండేవారు కూడా ఉన్నారు. సేవ గురించి చింత అనేది వేరేవిషయం. ఆ చింత అనేకులను నిశ్చింతాచక్రవర్తులుగా తయారుచేసే సాధనం. అలాకాకుండా ఒకవేళ మీ సంస్కారం ఆధారంగా చింత వస్తుంటే దానిని ఆ సమయంలోనే నాది అనే దానికి బదులు నీది అనే దానిలోకి మార్చేయండి. బాబాకి చింతను ఇచ్చేసి నషాను తీసుకోండి. ఎందుకంటే బాబా వచ్చిందే పిల్లల చింతను తీసుకుని నషాను ఇచ్చేటందుకు. పరిశీలించుకోండి - నాలో అప్పుడప్పుడు చాలా కాలం యొక్క సంస్కారాలను బయటపడటం లేదు కదా? ఎందుకంటే బాప్‌దాదా కొద్ది సమయం ముందు నుండి పిల్లలకు చెప్తున్నది ఏమిటంటే వర్తమాన సమయ ప్రమాణంగా ఎప్పుడైనా ఏదైనా జరగవచ్చు మరియు ఎప్పుడైనా జరగవచ్చు అందువలన ప్రతి ఒక్కరు మీ గురించి మీరు ధ్యాస కలిగి ఉండాలి; ఒక్క సెకండులో బిందువు పెట్టగలుగుతున్నారా లేదా? ఏవైనా వ్యర్థ సంకల్పాలు వస్తుంటే వాటికి బిందువు పెట్టి ఒక్క సెకండులో వ్యర్థాన్ని సమాప్తి చేయగలుగుతున్నారా? ఇంత అభ్యాసం ఉందా? లేక ఆ సమయంలో, ఆ పరిస్థితులను బట్టి పురుషార్థం చేసి వ్యర్థాన్ని తొలగించుకోవలసిన అవసరం వస్తుందా? బిందువు పెడితే ప్రశ్నార్థకం పడుతుందా! ఎందుకు, ఏమిటి, ఎలా.... ఆ సమయంలో ఇలా ఆలోచిస్తూ ఉంటుంటే రాబోయే సమయంలో మీకు లక్ష్యం ఏదైతే ఉందో బాబాతో పాటు వెళ్తాను అని దానిని అందుకోలేరు. బాబా బిందువు, సెకండు కూడా బిందువు, మరియు బిందువు పెట్టడం కూడా బిందువు. ఇంత అభ్యాసం ఉందా? దీని కొరకు ఇప్పటి నుండి ఈ అభ్యాసం చేసే అభ్యాసిగా అయితే బాబా సమానంగా అయ్యి, శ్రీమతం అనే చేతికి చేయి ఇచ్చి మీ ఇంటికి చేరుకుంటారు. అందువలన బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు ఈ విషయంపై ధ్యాస పెట్టడంపై అండర్‌లైన్ చేసుకోండి. రెండు విషయాలు ఏమిటి? 1. సంకల్ప ఖజానా 2. సమయం యొక్క ఖజానా. ఖజానాలు అయితే చాలా లభించాయి, జ్ఞాన ఖజానా, శక్తుల ఖజానా, యోగం ద్వారా సంపన్నంగా తయారయ్యే ముఖ్య యుక్తులు అన్నీ పొందారు. ఎందుకంటే **2. ఈ సంగమయుగ సమయం కల్పమంతటిలో అమూల్యమైన విశేష సమయం, ఈ సమయంలోనే ఎంత ప్రాప్తి పొందాలంటే అంత పొందగలరు. ఎందుకంటే ఈ ఒక్క జన్మ గొప్ప జన్మ. ఈ ఒక్క జన్మ అనేక జన్మల ప్రాలబ్ధాన్ని తయారు చేసేది. అందువలన సంగమయుగం యొక్క సమయాన్ని ఒక్క సెకండు కూడా పోగొట్టుకోకూడదు. ఒక్క సెకండుకి అనేక జన్మలతో సంబంధం ఉంది. జమ చేసుకునేది ఒక సంవత్సరం ప్రాప్తి అనేక సంవత్సరాలకి లభిస్తుంది. కనుక ఈ సమయంలో సెకండులు, నిమిషాలే కాదు ఒక గంట కూడా గొప్పది. ఒక్క సెకండు కూడా గొప్పదే.** ఈ సంగమయుగి జన్మకు విశేష ఆధారం సంకల్పం. చూడండి, మీరు యోగం జోడించేటప్పుడు మన్మనాభవ అని అంటారు ఇది పునాదికి ఆధారం. మనస్సు యొక్క పనే సంకల్పాలు చేయటం, సంకల్పం ద్వారానే స్మృతియాత్ర యొక్క అనుభవం చేసుకుంటున్నారు. ఒకరికొకరు విశేష భిన్న భిన్న సంకల్పాలను ఇచ్చుకుంటూ అభ్యాసం చేయిస్తారు కదా! కనుక పరిశీలించుకోండి నడుస్తూ, తిరుగుతూ, కర్మ చేస్తూ,

Created by Universal Document Converter

సంబంధంలోకి వస్తూ సమయాన్ని అమూల్యంగా ఉపయోగించారా? ఎందుకంటే సమయం అమూల్యమైనది, సంకల్పం సర్వశక్తివంతులుగా తయారుచేస్తుంది.

కనుకనే బాప్‌దాదా మాటిమాటికి చెప్తుంటారు, బాప్‌దాదాకి ప్రియమైన, మనస్సులో కొలువై ఉన్న పిల్లలారా ఇప్పుడు వ్యర్థాన్ని సమాప్తి చేయండి. సఫలం చేసుకోండి. సఫలం చేసుకోవటమే సఫలత. ఒక్క సెకనే కదా పోయింది అని అనుకోకండి ప్రతి సెకండు, ప్రతి సంకల్పం సఫలం అయ్యాయా, ఇంత ధ్యాస మీపై మీరు పెట్టుకోవలసిందే. బిందువు పెట్టే విషయం గురించి ఇంతగా పరిశీలించుకోండి. సోమరిగా కాకూడదు. బాప్‌దాదా చెప్పారు కానీ మేము అర్థం చేసుకోలేదు, సమయం గురించి ఆలోచించలేదు, ఇంత తీవ్రంగా వెళ్తూ ఉంది, అయిపోతుంది అని అనుకోలేదు అనకండి. ఇప్పుడు ప్రతి ఒక్కరి నుండి ఈ సోమరితనాన్ని తీసేసుకోవాలి అని బాప్‌దాదా అనుకుంటున్నారు. నేను అర్థం చేసుకోలేదు, వినలేదు అనే మాటలు వినాలనుకోవటం లేదు. ఇప్పుడు కొత్త సంవత్సరం కూడా రానున్నది, ఈ కొత్త సంవత్సరం మొదలయ్యే ముందు ఈ బ్రాహ్మణ ప్రపంచంలో ఉన్న సోమరితనం మరియు నిర్లక్ష్యానికి వీడ్కోలు ఇచ్చేయండి. నిర్లక్ష్యం కూడా రకరకాలుగా ఉంటుంది, ఈ సంవత్సరంలో మిగిలిఉన్న సమయంలో అభ్యాసం మొదలుపెట్టండి మరియు కొత్త సంవత్సరం మొదలైనప్పుడు ధైర్యం పెట్టుకుని బాప్‌దాదాతో సంకల్పం చేయండి, వీటికి వీడ్కోలు ఇచ్చేయండి. సంవత్సరంతో పాటు వీటికి కూడా వీడ్కోలు ఇచ్చేయాలి. ఇవ్వగలరు, ఇవ్వగలరా? ఇవ్వగలం అనేవారు చేతులెత్తండి. (అందరు చేతులెత్తారు) ఓహో పిల్లలూ ఓహో!! చేతులు ఎత్తటంలో మాత్రం బాప్‌దాదాని చాలా సంతోషం చేసేస్తున్నారు. బాప్‌దాదా చూశారు, చాలామంది పిల్లలకు చేయిఎత్తినందుకు ఫలితం చూపించాలని గుర్తు ఉంటుంది, కొంతమంది గుర్తు ఉంచుకోవటంలో కూడా సోమరిగా అయిపోతున్నారు. బాప్‌దాదాతో చాలామంచిగా ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. అయిపోతుంది, బాబా మీరు చూస్తూ ఉండండి ఇప్పుడు ఇక అయిపోతుంది... అని అంటున్నారు. బాప్‌దాదా కూడా ఇటువంటి సోమరి పిల్లల యొక్క మాటలు విని నవ్వుకుంటారు, మరి ఇంకేమి చేస్తారు! మంచిది, చేయాలి, చేయాలి, చేయాలి అని చాలా ఆలోచిస్తున్నారు కానీ చేస్తున్నామా లేదా అనే పరిశీలనలో మరలా సోమరిగా అయిపోతున్నారు.

బాప్‌దాదా విన్నారు, నలువైపుల పిల్లలు తమ తమ దేశాలలో, స్థానాలలో చూస్తున్నారు, వారు కూడా మంచిగా కనిపిస్తున్నారు మరియు వినిపిస్తుంది కూడా. అయితే బాప్‌దాదా ఎదురుగా వచ్చినటువంటి పిల్లలకు మరియు చూసే పిల్లలకు చెప్పేది ఏమిటంటే ఇప్పుడు పురుషార్థాన్ని, సంకల్పాన్ని మరియు సంగమయుగం యొక్క సమయాన్ని అండర్‌లైన్ చేస్కోండి. పిల్లలందరు ప్రేమలో అయితే ఎక్కువమంది పాస్ అయిపోయారు. ప్రేమ ఆధారంగా స్వయాన్ని మంచిగా ఉన్నతి చేసుకుంటూ ఉన్నారు. ప్రేమ కారణంగా బాబా ప్రేమకు బదులు ఇవ్వాలనే కారణంగా ముందుకి వెళ్తూ ఉన్నారు. కానీ బాప్‌దాదా ఏమనుకుంటున్నారంటే ఎలాగైతే ప్రేమలో అనుభవీ అయ్యి ముందుకి వెళ్తూ ఉన్నారో అలాగే స్మృతి సబ్జెక్టులో అనేక జన్మల వికర్మలను వినాశనం చేసుకోవటంలో మరింత ధ్యాస పెట్టండి. ఎందుకు? వికర్మలు వినాశనం అయితే బాబా వెంట వెళ్ళగలరు లేకపోతే వెనుక వస్తారు. బాబా ఏమని భావిస్తున్నారంటే ప్రేమకి బదులివ్వటం అంటే మనకి ఎవరితో ప్రేమ ఉంటుందో వారు ఏది చెప్తే అది చేసి తీరాలి. పిల్లలకు బాబా అంటే ప్రేమ

Created by Universal Document Converter

ఉన్నప్పుడు బాబాతో పాటు కలిసే ఉండాలి అని బాబా అనుకుంటున్నారు. రాజధానిలో కూడా బ్రహ్మాబాబాతో పాటు రాజధానిలోకి రావాలి. రాజధానిలోకి రావటం అంటే ఉన్నతకుటుంబంలోకి రావటం. సింహాసనంపై అయితే కూర్చోరు కానీ ఉన్నత కుటుంబంలోని వారిగా అవుతారు. దీని పరిశీలన ఎలా చేసుకోవాలో బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు. **4. ఎప్పటి నుండి మీరు వచ్చారో, జ్ఞానంలో మీకు ఎంత వయస్సు ఉందో అంత సమయం మీరు బాప్‌దాదా యొక్క హృదయ సింహాసనాధికారులు అవుతారో వారే ఉన్నత కుటుంబంలోకి వస్తారు. ఎవరైతే ఎంత ఎక్కువ సమయం హృదయసింహాసనంపై ఉన్నారో, మట్టిలో పాదం పెట్టలేదో దాని అనుసారంగా వారు ఉన్నత కుటుంబంలో సమీప సంబంధాల్లో ఉంటారు. ఉన్నతకుటుంబంలోని వారిగా ఉంటారు.** ప్రేమ ఉంది అయితే ప్రేమ ఉన్నవారు కలిసే ఉండటంలో వెనుక ఉండరు. ఎవరైతే హృదయసింహాసనాధికారులుగా ఉంటారో వారు ద్వాపర కలియుగాల్లో కూడా సంబంధంలో ఉంటారు. దగ్గరగా ఉంటారు. అందువలన ప్రేమను నిలుపుకునేవారుగా, సదా హృదయ సింహాసనాధికారులుగా ఉండండి మరియు జన్మజన్మల హక్కుని తీస్కోండి. అందువలన బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డను ప్రేమిస్తారు. ప్రేమ అనే సబ్జక్టులో ఎక్కువమంది పాస్ అయిపోయారు అని బాప్‌దాదా సర్టిఫికెట్ ఇచ్చారు. ఇప్పుడు అన్ని సబ్జక్టుల్లో పాస్ అవ్వాలి. పాస్ అవ్వాలి మరియు సమీపంగా ఉండాలి. మంచిది.

మొదటిసారిగా వచ్చిన పిల్లలు నిల్చోండి. మొదటిసారిగా వచ్చారు. క్లాసులో సగం మంది కొత్తవారు. వచ్చారు, వచ్చినవాళ్ళని బాప్‌దాదా స్వాగతిస్తున్నారు. అయినా కానీ శుభాకాంక్షలు. మొదటిసారిగా వచ్చినందుకు శుభాకాంక్షలు. ఆలస్యంగా వచ్చారు అయినా కానీ బాగా ఆలస్యం కంటే ముందు వచ్చారు. ఇప్పుడు కొద్ది సమయంలో తీవ్ర పురుషార్థిగా అయ్యి మీ భవిష్యత్తుని ఎంతగా పెంచుకోవాలంటే అంతగా తీవ్ర పురుషార్థం ద్వారా పెంచుకోగలరు. దీనిపై ధ్యాస పెట్టండి. ఎందుకంటే ఇప్పుడు కూడా పురుషార్థం చేసుకునే అవకాశం ఉంది. ఎంత ముందుకి వెళ్ళాలనుకుంటే అంత ముందుకి వెళ్ళగలరు. బాప్‌దాదా మరియు దైవీపరివారం మీకు ముందుకి వెళ్ళే తరంగాలను ఇస్తూ ఉంటారు కనుక ముందుకి వెళ్ళండి. ధైర్యం పెట్టుకోండి. ధైర్యం మీది, సహాయం బాప్‌దాదా మరియు పరివారానిది కనుక ముందుకి వెళ్ళండి. సరేనా! అవును అని చెప్పండి, ముందుకి వెళ్ళండి. మంచిది.

**బాప్‌దాదా యొక్క హృదయసింహాసనాధికారి పిల్లలకు, విశ్వకళ్యాణ కర్తవ్యంలో సదా ముందుకి వెళ్ళే పిల్లలకు బాప్‌దాదా దృష్టినిస్తూ మనస్ఫూర్వక ప్రేమ మరియు శుభాకాంక్షలు ఇస్తున్నారు. శుభాకాంక్షలు. ప్రతి ఒక్కరు దూరంగా కూర్చుని కూడా సన్ముఖంగా ఉన్నట్లు అనుభవం చేసుకుంటున్నారు మరియు బాప్‌దాదా పిల్లలందరికీ తన హృదయంలో నింపుకుంటూ పిల్లలందరికీ నమస్తే చెప్తున్నారు. నమస్తే.**

ప్రశ్నలు

**1. సదా ఆనందంగా ఉండడానికి ఉపాయం ఏమిటి?**

**2. సంగమయుగ సమయం ఎంత గొప్పది?**

**3. ఏ సబ్జక్టుపై మరింత ధ్యాస ఇప్పుడు అవసరం? ఎందుకు?**

**4. సత్యయుగంలో ఉన్నత కుటుంబంలోకి ఎవరు వస్తారు?**

Created by Universal Document Converter

**పాత సంవత్సరానికి వీడ్కోలు ఇవ్వటంతో పాటు పాత సంస్కారాలకు కూడా వీడ్కోలు ఇచ్చి నిర్విఘ్నంగా ఉండే ధృడ సంకల్పం తీసుకోండి మరియు దయాహృదయులై, మాస్టర్ దాత అయ్యి మనసాసేవ ద్వారా దుఃఖి, అశాంతి ఆత్మలకు సహాయాన్ని ఇవ్వండి ....31-12-10**

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలకు కొత్త సంవత్సరం మరియు కొత్త ప్రపంచం యొక్క శుభాకాంక్షలు ఇచ్చేటందుకు సూక్ష్మవతనం నుండి స్థూలవతనానికి వచ్చారు. పిల్లలందరు కూడా స్నేహం మరియు ప్రేమతో మధువనం అనే మీ ఇంటికి వచ్చారు. ప్రపంచంలోని వారు కేవలం కొత్త సంవత్సరాన్ని మాత్రమే జరుపుకుంటారు, అది ఒక్క రోజే ఉంటుంది, కానీ మీరు సంగమయుగంలో ప్రతి రోజు కొత్త ప్రపంచం గురించి పండుగ చేసుకుంటున్నారు. మీ ఎదురుగా, మీ నయనాలలో కొత్త ప్రపంచం సదా ఇమిడి ఉంటుంది. గుర్తు చేసుకోండి మరియు అక్కడి చేరిపోండి. కళ్ళలో నిండి ఉంది కదా! అనుభవం అవుతుందా; ఇప్పుడిప్పుడే సంగమయుగంలో ఉన్నాం, ఈరోజు సంగమయుగంలో ఉన్నాం రేపు మీ రాజ్యానికి వెళ్ళిపోయారంతే. ఈవిధంగా నయనాలలో స్పష్టంగా కనిపిస్తుందా! ప్రపంచంలోని వారయితే ఒకరికొకరు ఒకరోజు యొక్క శుభాకాంక్షలు ఇచ్చుకుంటారు కానీ మీకు బాప్‌దాదా స్వర్ణిమ ప్రపంచాన్ని బహుమతిగా ఇచ్చారు, అది చాలారోజులు ఉంటుంది. అక్కడికి ఒక్క సెకండులో చేరుకోగలిగినంతగా నయనాలలో ఇముడ్చుకున్నారా? అందరి ఎదురుగా మీ స్వర్ణిమ ప్రపంచం నయనాలలో ఇమిడి ఉంది. ఒక్క సెకండులో చేరుకోగలరు కదా! ఈరోజు సంగమయుగంలో ఉన్నారు రేపు రాజ్యాధికారులై రాజ్యం చేస్తారు.

ఈనాటి సమయానుసారంగా పూర్వీకులు అయిన మీ భక్తులు దు:ఖి మరియు అశాంతి అయిన కారణంగా మిమ్మల్ని ఎంతగానో పిలుస్తున్నారు. వారు ఎలా దు:ఖం, అశాంతితో పిలుస్తున్నారో వారి మాట వినిపిస్తుందా? మాకు శాంతి ఇవ్వండి, సుఖం ఇవ్వండి, సంతోషం ఇవ్వండి అంటున్నారు వారి మాట వినిపిస్తుందా? ఇవ్వండి, ఇవ్వండి.... అంటున్నారు. కనుక మీరు దయాహృదయులు, కళ్యాణకారి, దాత పిల్లల రూపంలో మనసాసేవ ద్వారా ఆ ఆత్మలకు ఇచ్చే కార్యం చేయాలి. ఈ దు:ఖి, అశాంతి ఆత్మలపై బాప్‌దాదాకి అయితే చాలా దయ వస్తుంది. మీకు కూడా దయ వస్తుంది కదా! (దగ్గు వచ్చింది) ఈరోజు బ్రహ్మాబాబాకి దగ్గు వచ్చింది. మీకు కూడా ఆత్మలపై దయ వస్తుంది కదా. ఇప్పుడు ఈ సంవత్సరంలో,ఈరోజు కొత్త సంవత్సరం రాబోతుంది, పాత సంవత్సరం వెళ్ళిపోతుంది. వెళ్ళిపోయే సంవత్సరంలో మీరు ఏమి ప్లాన్ తయారుచేశారు? సంవత్సరం అయితే వెళ్ళిపోతుంది కానీ మీరందరు సంవత్సరంతో పాటు వేటికి వీడ్కోలు ఇచ్చారు? ఎలాగైతే సంవత్సరం వీడ్కోలు తీసుకుంటుందో అలాగే మీరు మీ జీవితంలో వేటికి వీడ్కోలు ఇస్తారు? మరియు కొత్తవి ఏవి నింపుకుంటారు? సదాకాలికంగా వీడ్కోలు ఇచ్చేస్తారా లేక కొద్ది సమయానికేనా? ఎందుకంటే బాప్‌దాదా సూచన ఇచ్చారు ఇప్పటి వరకు ఏవైతే పాత సంస్కారాలు మిగిలిఉన్నాయో ఆ సంస్కారాలను మనస్సు ద్వారా చూసి, తెలుసుకుని వాటిని సమాప్తి చేయాలి. బాప్‌దాదాకి ఈ పాత సంస్కారాలే పురుషార్థంలో విఘ్నరూపంగా కనిపించాయి. పిల్లలు ఒకవైపు అంటున్నారు, బాబా మీ ప్రపంచం అని

Created by Universal Document Converter

మరలా పాత సంస్కారాలు ఎక్కడి నుండి వచ్చాయి? ప్రపంచమే బాబా అయితే పురుషార్థంలో విఘ్నం వేసే పాత సంస్కారాలు సమాప్తి అయిపోవాలి కదా! బాప్‌దాదా చూశారు, అందరు అమృతవేళ ఆత్మిక సంభాషణ చేస్తున్నప్పుడు అందరు తమ లెక్కాచారాన్ని బాబాకి ఇస్తున్నారు, ఇప్పటి వరకు కూడా పాత సంస్కారాలే పురుషార్థాన్ని డీలా చేస్తున్నాయి. కనుక ఈరోజు సంవత్సరానికి వీడ్కోలు ఇస్తూ ఈ సంస్కారాలకు కూడా వీడ్కోలు ఇవ్వగలరా? ఇవ్వగలరా? చేతులెత్తండి. చేయి ఎత్తటం అయితే చాలా సహజం కానీ మనస్సు యొక్క చేతిని ఎత్తాలి. ఎత్తుతున్నారు. పాత సంస్కారాలకు సదా కాలికంగా వీడ్కోలు ఇచ్చేయాలి, చేయి ఎత్తుతున్నారు. మరలా ఎత్తండి. మంచిది. ఎక్కువమంది పిల్లలు చేయి ఎత్తి బాప్‌దాదాని సంతోషం చేశారు. ధైర్యం గల పిల్లలు అని బాప్‌దాదాకి సంతోషంగా ఉంది. ఎక్కడ ధైర్యం ఉంటుందో అక్కడ బాప్‌దాదా యొక్క సహయోగం సదా ఉంటుంది. ఇప్పుడు చేతులెత్తారు అంటే చిన్న పెద్ద బాబా యొక్క స్థానాలన్నీ సదాకాలికంగా నిర్విఘ్నంగా అయిపోయినట్లే. ఎందుకంటే బాప్‌దాదా దగ్గరకి వచ్చిన ఫలితానికి కారణం పాత సంస్కారాలే. కనుక ఈరోజు సంకల్పంతో సంస్కారాలను సమాప్తి చేసుకున్నారు అంటే నిర్విఘ్న భవ అనే వరదానాన్ని తీసుకున్నారు. తీసుకున్నారా? వరదానం తీసుకున్నారా? ధైర్యానికి ఫలం అయితే లభిస్తుంది కదా! మరియు బాప్‌దాదా యొక్క వరదానం లభించింది ఒక్క అడుగు పిల్లల ధైర్యానిది మరియు అనేక అడుగులు బాబా యొక్క సహాయానిది. కనుక ఈరోజు నుండి మేము పాత సంస్కారాలు ఇచ్చేశాం అనే సంకల్పాన్ని గుర్తు ఉంచుకోండి. ఒకవేళ తిరిగి మీ దగ్గరకి వచ్చాయనుకోండి, అప్పుడు ఏమి చేస్తారు? ఏమి చేస్తారు? ఇచ్చేసిన వస్తువు తిరిగి మీ దగ్గర ఉంచుకోరు ఎందుకంటే ఇచ్చేశారు అంటే ఇక మీది కాదు. మీది కానిది మీ దగ్గర ఎలా ఉంచుకోగలరు? బాబాకి ఇచ్చేశారు కనుక బాబాకే ఇచ్చేయాలి కదా! పక్కాయే కదా, ఇచ్చేశారు కదా! పక్కా? ఇప్పుడు రెండు చేతులూ ఎత్తండి. పక్కా, వెనుక ఉన్నవారు కూడా ఎత్తుతున్నారు.

బాప్‌దాదాకి సంతోషంగా ఉంది, కలియుగంలో ఉంటూ కూడా బాబా ద్వారా ప్రాప్తించిన వాటిని ఇప్పుడు ఈ సంగమయుగంలోనే అనుభవం చేసుకుంటారు. ప్రపంచానికి ఇది కలియుగం మీకు సంగమయుగం అంటే సర్వ ప్రాప్తుల యుగం. పరమాత్మ ప్రాప్తులు, సర్వశక్తులు, సర్వగుణాలు, జ్ఞాన ఖజానా ఏదైతే ప్రాప్తించాయో వాటిని ప్రత్యక్షంగా అనుభవం చేసుకుంటారు. ఈరోజు ఎవరైతే చేతులెత్తారో వారందరికీ అంటే ఇక్కడ ఎదురుగా కూర్చున్నా లేక దూరంగా కూర్చుని దేశ విదేశాలలో వింటున్నారు ఆ పిల్లలందరికీ కూడా బాప్‌దాదా మనస్సుతో చాలా.... ఏమి ఇస్తున్నారు? శుభాకాంక్షలు అయితే ఇస్తున్నారు కానీ శుభాకాంక్షలతో పాటు అందరి మస్తకంపై తన చేయి ఉంచుతున్నారు. ఓహో పిల్లలూ ఓహో అంటూ బాప్‌దాదా మనస్సులో లోలోపల నాట్యం చేస్తున్నారు. ఇప్పుడు మీరు కూడా మనస్సులో నాట్యం చేస్తున్నారు కదా. అవును అని చెప్పండి.

ఇప్పుడు టీచర్స్‌ని చూడాలి. టీచర్స్ ఎవరో చేతులెత్తండి. విదేశీ టీచర్స్ కూడా ఉన్నారు కదా! ప్రతి ఒక్కరి యొక్క ఈ ధృడ సంకల్పం విని బాప్‌దాదాకి సంతోషంగా ఉంది. బాబా ఏది కోరుకుంటున్నారో ఆవిధంగా బాబా సమానంగా పిల్లలు కూడా సంపన్నంగా, సంపూర్ణంగా అవ్వాలనే లక్ష్యం పెట్టుకున్నారు, దానిలో నిర్విఘ్నంగా ఉండాలనే ధృడ సంకల్పం సమయాన్ని సమీపంగా తీసుకువస్తుంది. పిల్లలందరు ఏదైతే సంకల్పం చేశారో దానిని సంపన్నం చేస్తారు

Created by Universal Document Converter

అని బాప్‌దాదాకి సంతోషంగా ఉంది. **1. ప్రపంచంలోని వారు దు:ఖి, అశాంతిగా ఉన్నారు. వారికి మనసాసేవ చేసి వారికి కూడా ఎంతోకొంత సహాయం ఇస్తూ ఉండండి ఎందుకంటే పిల్లలు పిలవటం, అరవటం బాప్‌దాదా సహించలేకపోతున్నారు. వారు కూడా మీ పరివారమే కదా! దు:ఖం, అశాంతి బాగా పెరిగిపోతున్నాయి కనుక ఇప్పుడు దయా హృదయులు అవ్వండి. దాంతో పాటు నడుస్తూ, తిరుగుతూ మరియు అమృతవేళ ఆత్మలకు మనసాసేవ తప్పక చేస్తాం అని సంకల్పం చేయండి. ఈ సంకల్పం చేయగలరా? సదాకాలికంగా సంస్కారాలను సమాప్తి చేసుకుంటాం అని సంకల్పం ఎలాగైతే తీసుకున్నారో అలాగే ఈ సంకల్పం తీసుకోండి.** సదాకాలికంగా తీసుకున్నారు కదా లేక కొద్ది సమయానికి కాదు కదా. ఎలాగైతే సంస్కారాలను సమాప్తి చేసుకుని బాబా సమానంగా అవుతారో అలాగే దాత యొక్క పిల్లలై మాస్టర్ దాత స్వరూపంతో మనసా సేవ కూడా చేయాలి. దీనికోసం తయారేనా? మనసాసేవ చేయడానికి తయారేనా? మనసాసేవ కూడా చేస్తాం అనేవారు చేతులెత్తండి. రోజంతటిలో ఎంత సమయం లభించినా కానీ మనసాసేవ తప్పక చేయాలి ఎందుకంటే పిల్లలైన మీరే సుఖమయ ప్రపంచాన్ని తీసుకురావాలి. బాబా ఈ సేవ కోసమే పిల్లలైన మిమ్మల్ని తన కుడిభుజంగా చేసుకున్నారు. **2. ఏదైనా కానీ చేతితోనే ఇస్తారు కదా అలాగే మీరు బాబాకి కుడిభుజం. బాప్‌దాదా కుడిభుజం లేదా చేయి అయిన మీ ద్వారానే అందరికీ ఈ సేవ చేయించి వారికి ఎంతోకొంత ఇవ్వాలనుకుంటున్నారు. ఇవ్వండి, ఇవ్వండి అంటూ వారు అరుస్తున్నారు. మీరు దు:ఖీలకు సుఖాన్నివ్వండి, అలజడిలో ఉన్నవారికి శక్తినిచ్చే పుణ్యకార్యం చేయండి.** ఇప్పుడు పిల్లలైన మీరు మిమ్మల్ని మీరు తెలుసుకున్నారు, బాబాని తెలుసుకున్నారు వారసత్వానికి అధికారి అయ్యారు. అలాగే ఇతరులను కూడా తయారుచేయండి. ఎందుకంటే ఇప్పుడు అందరు ముక్తిని కోరుకుంటున్నారు. అందరినీ ముక్తిలోకి పంపేసి మీరు బాబా యొక్క వరదానంతో రాజ్యాధికారి అవుతారు. అందువలనే బాప్‌దాదా అందరికీ నిర్విఘ్న భవ, సేవాధారి భవ అనే సంకల్పాన్ని ఇస్తున్నారు. ఎవరైతే బాబావారిగా అయ్యారో అటువంటి పిల్లలకు సంగమయుగి బ్రాహ్మణ జీవితం యొక్క మజా అనుభవం అవుతూ ఉంది మరియు అవుతూ ఉంటుంది. కొత్తగా వచ్చిన వారైనా లేక పాతవారైనా కానీ బాబా వారసత్వానికి అధికారులుగా భావిస్తున్నారు కదా. అతీంద్రియ సుఖంలో ఊగుతూ ఉన్నారు. సంస్కారాలపై విజయీ అవుతాం అనే సంకల్పాన్ని కూడా ఇంత క్రితం తీసుకున్నారు అటువంటి ఆత్మలు కోట్లలో కొద్దిమందిగా అయ్యారా లేక కొద్దిమందిలో కొద్దిమందిగా అయ్యారా? జానకీ బిడ్డ చెప్పింది కదా - విశేషంగా 108, 16000 మాలలోని వారిని కలపండి అని. మరయితే మేము16వేల మాలలోని వాళ్ళం లేదా 108 మాలలోకి వచ్చేవాళ్ళం అని ఎవరైతే మీలో అనుకుంటున్నారో వారు చేతులెత్తండి.

కొత్త కొత్త వారు కూడా ఎత్తుతున్నారు. శుభాకాంక్షలు. నిశ్చయబుద్ధి అయిన వారు విజయీ అవుతారు. నిశ్చయబుద్ధిగా ఉండేవారు ముందుకి వెళ్ళగలరు మరియు వెళ్తారు అని బాప్‌దాదాకి కూడా తెలుసు. మంచిది, ఇప్పుడు ఇక్కడ ఎదురుగా కూర్చున్నారు కదా. మొదటిసారిగా వచ్చినవారు చేయి ఎత్తండి. అందరి తరపున బాప్‌దాదా మీకు శుభాకాంక్షలు ఇస్తున్నారు. నిశ్చయం పెట్టుకున్నారు దానిని ప్రతిరోజు అమృతవేళ రివైజ్ చేసుకోవాలి. మంచిది. పిల్లలను చూసి బాప్‌దాదాకి సంతోషంగా ఉంది, బాగా ఆలస్యం అనే సమయం కంటే ముందే వచ్చారు, మీ వారసత్వానికి అధికారిగా అయ్యారు. అందువలన ఇక్కడికి వచ్చిన పరివారం అందరి తరపున

Created by Universal Document Converter

మరియు తమ తమ సేవాకేంద్రాల్లో ఉన్న పిల్లలందరి తరపున బాప్‌దాదా మీ అందరికీ శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఇప్పుడు మీరు ఒక అద్భుతం చేయాలి, ధైర్యం ఉందా, చెప్పనా? ధైర్యం ఉందా? మీరు ముందు నుండే నిర్విఘ్నంగా ఉండాలి. నిశ్చయం మరియు నషాలో మొదటినెంబరులోకి వెళ్ళాలి. పాతవారు పాతవారే కానీ కొత్తవారు కొద్దిసమయంలో అద్భుతం చూపిస్తారు. మంచిది.

ఇప్పుడు బాప్‌దాదా కొత్తవారైనా, పాతవారైనా కానీ అందరికీ ఒక సెకండు యొక్క పని ఇస్తున్నారు. అందరు ఇప్పుడిప్పుడే ఒక్క సెకండులో మిమ్మల్ని మీరు అన్ని సంకల్పాల నుండి దూరం చేసుకుని బిందురూప స్థితిలో స్థితులు చేసుకోగలరా? చేస్తారా? ఒక్క సెకండులో నేను బిందువుని, మరే ఇతర సంకల్పాలు రాకూడదు, బిందువు. ఎవరైతే సెకండులో బిందువు స్థితిలో స్థితులయ్యారో వారు చేతులెత్తండి. సెకండులో స్థితులయ్యారా మంచిది. ఇప్పుడు ఈ అభ్యాసం 15 రోజుల పాటు, రోజంతటిలో ప్రతి గంటకి ఒకసారి చేయండి. ఒక సెకండులో బిందువు పెట్టాలి. ఈ అభ్యాసం ప్రతి ఒక్కరు చేయాలి. అక్కడ ఏ వాతావరణంలో ఉన్నా, మీ పనులు చేసుకుంటూ కూడా ఒక్క సెకండులో బిందువు పెట్టటంలో సఫలత లభించిందా అని పరిశీలించుకోండి. ఎందుకంటే ఇక్కడ వాయుమండలం బావుంటుంది కానీ మీ మీ స్థానాలలో ఉంటూ సెకండులో బిందు స్వరూపంలో స్థితులు కాగలుగుతున్నారా? ఈ అభ్యాసం చేయాలి ఎందుకంటే బాప్‌దాదా చెప్పారు, ఎంతగా ముందుకి వెళ్తూ ఉంటారో అంతగా ఒక్క సెకండులో బిందు స్థితిలో స్థితులయ్యే అవసరం పడుతుంది. అందువలన మీకు మీరే పరిశీలించుకోవాలి మరియు మీ మీ స్థానాలలో ఫలితం వ్రాసి టీచర్‌కి ఇవ్వండి. ఆ తరువాత మీరు ఇక్కడ ఉన్నా లేకున్నా కానీ టీచర్ ద్వారా ఫలితం బాప్‌దాదా దగ్గరకు వస్తుంది అప్పుడు చూస్తారు. దీని ద్వారా తెలుస్తుంది మీరు 108 లేదా 16వేల మాలలోకి వెళ్ళే అధికారులేనా అని. రోజంతటి దినచర్యలో ఒక్క సెకండు అభ్యాసంలో ఎంత సఫలం అయ్యారో దాని ద్వారా తెలుస్తుంది మీరు ఎంత యోగ్యులో! ఎవరు స్వయాన్ని ప్రత్యక్ష ధారణలో 108 లేదా 16వేల మాలలోకి వస్తాం అని భావిస్తున్నారో వారిచే ఇప్పుడు చేతులు ఎత్తిస్తాను. మీరు కేవలం ఫలితం వ్రాసి పంపండి దాని ద్వారా అర్థమైపోతుంది. ఎందుకంటే దాదీలు పేర్లు చెప్పారనుకోండి, కొందరు అనుకుంటారు మేము కూడా రాగలం అని అందువలన ఈ ఫలితం ద్వారా తెలిసిపోతుంది.

బాప్‌దాదా అడుగుతున్నారు, సదా సెకండులో ఏ రూపాన్ని అనుభవం చేసుకోవాలను కుంటున్నారో ఆ రూపాన్ని అనుభవం చేసుకోగలరా? సెకండులో? 5 స్వరూపాలు చెప్పాను కదా, అవి కూడా ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆ స్వరూపంగా కాగలుగుతున్నారా? ఈ అభ్యాసం చేస్తే మీకు మీకే తెలుస్తుంది నేను ఏది కావాలనుకుంటే ఆ స్థితిలో సెకండులో స్థితులు కాగలుగుతున్నానా లేక సమయం పడుతుందా! అని. చేతులెత్తటంలో ఎక్కువ మంది ఎత్తుతున్నారు, బాప్‌దాదాకి సంతోషం. ఇప్పుడు ఈ చేయి ఎత్తారు కానీ అభ్యాసం చేస్తూ చేస్తూ ఎలా అయిపోతారంటే ద్వాపర కలియుగాల్లో దేహాభిమానంలోకి వచ్చే అభ్యాసం ఎంత సహజం అయిపోతుందో అదేవిధంగా ఏ స్వరూపంలో స్థితులవ్వాలంటే ఆ స్వరూపంలో అంత సహజంగా స్థితులైపోతారు. ఎందుకంటే సమయం ఎలాంటిది రాబోతుందంటే ఆ సమయంలో మీకు ఈ అభ్యాసం అవసరమవుతుంది. కనుక ప్రతి ఒక్కరు మీ మీ పనులలో ఉంటూ కూడా ఈ అభ్యాసం చేస్తూ ఉండండి మరియు ఫలితాన్ని మీ నిమిత్త టీచరుకి ఇస్తూ ఉండండి. ఈ సంవత్సరం చివర్లో

Created by Universal Document Converter

ఈ అభ్యాసం చేస్తూ ఉండండి. మీకు మీరే చేయండి, మీకు మీరే టీచరు అవ్వండి కానీ ఫలితం చూపించడానికి మీ చార్టు టీచరుకి ఇస్తూ ఉండండి, దీని వలన ధ్యాస ఉంటుంది. చేయిని ఎలా ఉంచాలంటే అలా ఉంచగలుగుతున్నారు కదా అదేవిధంగా మనస్సుని ఏ స్థితిలో స్థితులు చేయాలంటే ఆ స్థితిలో స్థితులు చేయండి. దీనికి స్మృతిచిహ్నంగానే మన్మనాభవ! అనే మహామంత్రం ఉంది. మనస్సు యొక్క వ్యాయామంలో ఎంత సఫలత ఉందో మీకు మీరే అనుభవం చేస్కోండి.

బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే ఇప్పుడు ప్రతి ఒక్కరు సంగమయుగి సుఖాన్ని, సంగమయుగి ప్రాప్తులలో ప్రతి ప్రాప్తిలో అనుభవీ అవ్వాలి. ప్రతి ప్రాప్తిని, ప్రతి శక్తిని, జ్ఞానం యొక్క ప్రతి రహస్యాన్ని, యోగం యొక్క ప్రతి విధిని, ధారణలో ప్రతి ధారణని అనుభవం చేసుకున్నానా? అని ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. మిమ్మల్ని మీరు పూర్తి పరిశీలన చేసుకుంటూ ఉండండి మరియు ముమ్ముందుకి వెళ్తూ ఉండండి. ఈరోజు బాప్‌దాదా ధ్యాస మరియు ప్రాప్తిని పరిశీలించుకోమని చెప్తున్నారు. ఏ ప్రాప్తి తక్కువ అయినా కానీ డ్రామానుసారం అవే పరీక్షల రూపంలో వస్తుంటాయి. అందువలన ప్రతి సబ్జక్టులో సంపన్నంగా మరియు సంపూర్ణత యొక్క పరిశీలన చేస్కోండి మరియు పరివర్తన అవ్వండి.

ఈరోజు బాప్‌దాదా మీ అందరి యొక్క సాధారణ స్వరూపంలో మీ యొక్క భవిష్య రూపం మరియు ప్రాప్తుల యొక్క రూపం చూస్తున్నారు. మంచిది.

అన్ని వైపుల ఉన్న గారాభ పిల్లలకు, బాప్‌దాదా యొక్క హృదయ సింహాసనాధికారులకు, బాప్‌దాదా యొక్క ఆజ్ఞాకారులకు, తీవ్రపురుషార్థి పిల్లలకు బాప్‌దాదా యొక్క చాలా చాలా మనస్పూర్వక ప్రేమను స్వీకరించండి మరియు శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. పిల్లలను చూసి ఓహో పిల్లలూ, ఓహో అని బాప్‌దాదాకి కూడా సంతోషంగా ఉంటుంది.

## ప్రశ్నలు

1. సంస్కారాల పరివర్తనతో పాటు మరే సంకల్పం ఇప్పుడు తీస్కోవాలి?
2. బాబాకి మనం కుడిభుజంగా అవ్వటం ఎలా?

Created by Universal Document Converter